


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

ఆదివారం | 21 సెప్టెంబర్ 2025 | హైదరాబాద్

సంపుటి 18 | సంచిక 331

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం భాద్రపదం మాసం అమావాస్య రా.12.14 వరకు, పుబ్బ ఉ.9.56 వరకు, వర్జ్యం సా.5.21 నుంచి 7.12 వరకు రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.28 నుంచి 5.17 వరకు

## ఎల్‌టీటీఈ చీఫ్ ప్రభాకరన్‌పై నటుడు విజయ్ ప్రశంసలు



6 లో

- శ్రీలంక తమిళ సమాజానికి తల్లి లాంటి వారంటూ కితాబు
- తమిళనాట సంచలనంగా మారిన టీవీకే చీఫ్ వ్యాఖ్యలు

చెన్నై, తమిళ స్టార్ హీరో, తమిళగ వెట్రి కజగం (టీవీకే) చీఫ్ విజయ్ శనివారం సంచలన వ్యాఖ్యలు చేశారు. శ్రీలంకలో ఉన్న తమిళ సమస్యల్ని లేవనెత్తారు. లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ ఈలం (ఎల్‌టిటిఇ) దివంగత చీఫ్ వేలుపిళ్లై ప్రభాకరన్‌ను ప్రశంసించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసులో ప్రధాన సూత్రధారి అయిన, ప్రభాకరన్‌పై ప్రశంసించడం సంచలనంగా మారింది.

## భారత్‌కు బలహీనమైన ప్రధాని ఉన్నారు

- హెచ్1 బి వీసా రుసుము పెంపుపై కాంగ్రెస్ విమర్శలు
- ట్రంప్ ఇష్టానుసారం పెంచాడని ఆగ్రహం
- ట్రంప్ చర్యలు చేష్టలుడిగి చూస్తున్న ప్రధాని 1 అంటూ మోడీపై ఆగ్రహం

వివరాలు-6లో



# ఆత్మనిర్భర్ భారత్‌కు అందలం



6 లో

భారత్‌కు ప్రధాన శత్రువు ఇతర దేశాలపై ఆధారపడటమేనని ప్రధాని నరేంద్ర మోడీ అభిప్రాయపడ్డారు. దేశంలోని అన్ని సమస్యలకు ఒకే ఒక ఔషధం ఉందని, అదే ఆత్మనిర్భర్ భారత్ అని తెలిపారు. చిప్ నుంచి షిప్స్ వరకు అన్నీ దేశంలోనే తయారు కావాలని ఆకాంక్షించారు. లైసెన్స్ రాజ్ వంటి ఆంక్షలు విధించడం ద్వారా కాంగ్రెస్ భారతీయుల వారసత్వ ప్రతిభను అణచివేసిందని విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా వస్తువులను రవాణా చేయడానికి భారత్ విదేశీ సంస్థలకు ఏటా రూ. 6 లక్షల కోట్లు చెల్లిస్తోందని వెల్లడించారు. ఇది దాదాపు భారత దేశ రక్షణ బడ్జెట్‌కు సమానమని చెప్పారు.

- చిప్ నుంచి షిప్స్ వరకు అన్నీ దేశంలోనే తయారు కావాలి
- గుజరాత్‌లో పర్యటించిన ప్రధాని మోడీ
- సెన్స్ రాజ్ వంటి ఆంక్షలు కాంగ్రెస్ వారసత్వం
- భారత్ విదేశీ సంస్థలకు ఏటా రూ. 6 లక్షల కోట్లు చెల్లించాల్సి వస్తోంది
- దాదాపు భారత దేశ రక్షణ బడ్జెట్‌కు సమానం
- కాంగ్రెస్‌పై విమర్శల వర్షం కురిపించిన ప్రధాని

# మేము ఇందిరా వారసులం

- కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతి
- సీఎం రేవంత్, నేతృత్వంలో మంత్రి సీతక్క సూచనలతో మహిళలను కోటీశ్వరులను చేస్తాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట్ స్వామి, సీతక్క

స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వారసులుగా మహిళలకు న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. శనివారం యూసుఫ్ గూడా కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియంలో జీహెచ్ఎంసీ పరిధిలోని స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట్ స్వామి, సీతక్క పాల్గొన్నారు.





సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


తెలంగాణ ఆడబిడ్డలందరికీ సీఎం రేవంత్ రెడ్డి

## బతుకమ్మ శుభాకాంక్షలు

- ప్రకృతిని ఆరాధించే గొప్ప వేడుకగా అభివర్ణన
- రాష్ట్ర ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనమన్న ముఖ్యమంత్రి
- తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అని వెల్లడి
- తొమ్మిది రోజుల పాటు వేడుకలు వైభవంగా జరపాలని ఆకాంక్ష

తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం నాడుబతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు.



2 లో

ట్రంప్ తీరు మోడీకి తప్ప

## ఎవరికి అర్థంకాదు

- హెచ్-1బీ వీసా రుసుం పెంచుతూ ట్రంప్ ఉత్తర్వులు
- స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు
- భారతీయ టెక్ కంపెనీలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందన్న మంత్రి
- ట్రంప్ నిర్ణయంపై కేంద్రం ఎందుకు మౌనంగా ఉందో చెప్పాలని నిలదీత
- అమెరికా టెక్ కంపెనీలు ట్రంప్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాయని వ్యాఖ్య

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆలోచన తీరు ఆయన ప్రియ మిత్రుడు ప్రధాని నరేంద్ర మోడీకి తప్ప ఎవరికీ అర్థం కాదని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విమర్శించారు.



2 లో

తెలంగాణాకు పెద్ద

## పండుగ బతుకమ్మ

- మహిళల సామూహిక జీవన విధానానికి ఈ పండగ నిదర్శనం
- కట్లపువ్వు గుమ్మడిపువ్వు, తంగేడు పువ్వుకు నీటిని శుద్ధి చేసే గుణం
- ఆడబిడ్డలంతా బతుకమ్మ దగ్గర కలుసుకొని తమ కష్టసుఖాలను పంచుకుంటారు
- మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క




2 లో

తెలంగాణాకు పెద్ద పండుగ బతుకమ్మ అని, మహిళల సామూహిక జీవన విధానానికి ఈ పండగ నిదర్శనమని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. శనివారం నాంపల్లి ఇంటర్ బోర్డు పక్కన ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినుల బతుకమ్మ వేడుకల్లో ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడిన మంత్రి సీతక్క, మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభా రాణి. అనంతరం సీతక్క మాట్లాడారు.

## అంతా ఇంతే!




మనం స్వదేశీ ఉద్యమం స్టార్ట్ చేద్దాం సార్

# జాప్యం ఎందుకు..?

- గ్రూప్ 1 ఉద్యోగాలపై హై కోర్టు తీర్పును అమలు చేయాలి
- టిజిపిఎస్సీ నిర్వాకం వల్లే గ్రూప్-1 ప్రిలిమ్స్, మెయిన్స్ అభాసుపాలు
- హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు
- సమగ్ర విచారణ చేపట్టి వెంటనే అమలు చేయాలి
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన కోర్‌కమిటి సమావేశంలో
- బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య

టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 సర్వీస్ ఉద్యోగులపై హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయడంలో ఎందుకు జాప్యం వహిస్తున్నారని, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ మేరకు శనివారం బీసీ భవన్‌లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అధ్యతన బీసీ కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ హైకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు



3 లో

కాళేశ్వరం పెద్ద

## కుంభకోణం



2 లో

- కవిత, కేసీఆర్‌పై యాష్కీ సంచలన ఆరోపణలు
- కేంద్రం సీబీఐ విచారణ ఆలస్యం చేస్తోందని యాష్కీ విమర్శ

తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఆరోపణలు, ప్రత్యారోపణలు ఊపందుకున్నాయి. కాంగ్రెస్ సీనియర్ నేత మధు యాష్కీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

ఆడబిడ్డల ఆత్మగౌరవ అడ్డ

## ఓరుగల్లు గడ్డ

- నేటి నుంచే బతుకమ్మ సంబురాలు
- ఆరంభ వేడుకల్లో పాల్గొననున్న మంత్రులు జూపల్లి, కొండా సురేఖ, సీతక్క
- రాష్ట్ర మహిళలకు చిన్న బతుకమ్మ వేడుకల శుభాకాంక్షలు మంత్రి సురేఖ

ఆడబిడ్డల ఆత్మగౌరవ అడ్డ... ఓరుగల్లు గడ్డ మీద నేటి నుంచి బతుకమ్మ సంబురాలు షురూ కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న బతుకమ్మ వేడుకలు వరంగల్ పట్టణంలోని వెయ్యి స్తంభాల గుడిలో ప్రారంభం అవనున్నాయి.



2 లో



"ఆలోచనల అనే పదునుపెట్టే రాయిపై విప్లవ కత్తి పదును పెట్టబడుతుంది."

-లాలా లజపతి రాయ్



"ప్రపంచాన్ని మార్చడానికి విద్య అత్యంత శక్తివంతమైన ఆయుధం."

-కె. కామరాజ్



"ప్రగతి పోరాటం మరియు పట్టుదల నుండి పుడుతుంది."

-జయరాజ్ ఆనందన్



తెలంగాణ ఆడబిడ్డలందరికీ సీఎం రేవంత్ రెడ్డి

## బతుకమ్మ శుభాకాంక్షలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం నాడుబతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని అన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాలని సీఎం ఆకాంక్షించారు. తెలంగాణ సాముహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనం అని అన్నారు. ఎంగిలిపూల నుంచి సద్దుల వరకూ తొమ్మిది రోజులు బతుకమ్మ ఆట పాటలతో అందరూ వైభవంగా ఈ పండుగను జరుపుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని గౌరమ్మను సీఎం ప్రార్థించారు.

**తెలంగాణలో బతుకమ్మ సంబరాలు.. షెడ్యూల్ ఇలా..**

బతుకమ్మ పండగను పెద్దఎత్తున నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఆయా ప్రాంతాల్లో ఈమేరకు ఏర్పాట్లు చేస్తోంది. దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈనెల 21న హైదరాబాద్ శివారులో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం హనుమకొండలోని చారిత్రక వేయి స్తంభాల ఆలయం ప్రాంగణంలో రాష్ట్రస్థాయి వేడుకలకు శ్రీకారం చుట్టనున్నారు. ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. 22న హైదరాబాద్‌లోని శిల్పరామం, మహబూబ్‌నగర్‌లోని పిల్లలమర్రి వద్ద సంబరాలు నిర్వహించనున్నారు. 23న నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం, 24న భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర ముక్తేశ్వర ఆలయం, కరీంనగర్ సిటీ సెంటర్‌లో వేడుకలు ఉంటాయి. 25న భద్రాచలం, అలంపూర్ జోగులాంబ ఆలయాల్లో పండగ చేయనున్నారు. 26న నిజామాబాద్‌లోని అలీసాగర్, మెదక్, ఆదిలాబాద్‌లలో సంబరాలు నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లో సైకిల్ ర్యాలీ ఉంటుంది.

# మేము ఇందిరా వారసులం

- కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతి
- సీఎం రేవంత్, నేతృత్వంలో మంత్రి సీతక్క సూచనలతో మహిళలను కోటీశ్వరులను చేస్తాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట్ స్వామి, సీతక్క




తెలంగాణ బ్యూరోప్రతినిధిః స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వారసులుగా మహిళలకు న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. శనివారం యూసుఫ్ గూడా కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియంలో జీహెచ్ఎంసీ పరిధిలోని స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు పంపిణీ చేసిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట్ స్వామి, సీతక్క పాల్గొన్నా ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బలమూరి వెంకట్,ఎమ్మెల్యే జారే ఆది నారాయణ , కార్పొరేషన్ చైర్మన్లు బండ్రూ శోభారాణి , బెల్లయ్య నాయక్,రాయల్ నాగేశ్వర రావు, వీరయ్య, మల్రెడ్డి రాంరెడ్డి, వెన్నెల గద్దర్ , కార్పొరేటర్లు సిఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్,అజారుద్దీన్ ,నవీన్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ ఇతర ముఖ్య నేతలు ,అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడారు. రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రి గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తో కలిసి ఉప ముఖ్యమంత్రి మహిళల ఆర్థిక వృద్ధి కోసం ఎన్నో పథకాలు ముందుకు తీసుకొచ్చారు. మన ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హైదరాబాద్ వ్యాప్తంగా ఉన్న 32,813 సంఘాలకు 41 కోట్ల 51 లక్షల మేర ఈ రోజు వడ్డీలు చెల్లిస్తున్నాము. అంటే ప్రతి మహిళకు 2853 రూపాయాలు వారి ఖాతాల్లో జమ అవుతాయి. జుబ్లిహిల్స్ నియోజకవర్గంలో 814 సంఘాలకు 84 లక్షల రూపాయాలు వచ్చాయి. మొత్తం 8130 మంది మహిళలకు లబ్ది జరగనుంది. అంటే ఒక్కో మహిళకు వేయి రూపాయాలు జమ అవుతున్నాయి. తీసుకున్న లోన్ల ద్వారా వారు ఆర్థికంగా నిలదొక్కుకున్నారు. గత 4 ఏండ్లలో రాజధాని హైదరాబాద్ లో మహిళా సంఘాలకు వడ్డీలు ఇవ్వలేదు. హైదరాబాద్ లో ఇందిరా మహిళా శక్తి ద్వారా. 35 క్యాంటిన్లు 80 కుట్టు మిషన్ల యునిట్లు. 63 ఫుడ్ ప్రాసెసింగ్ యునిట్లు ఏర్పాటు అయినవి. 760 గ్రూపులకు 55 కోట్ల 72 లక్షల రుణాలు ఇచ్చాము. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మహిళాసంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నాం.. ఎన్నో పథకాలు అందిస్తున్నాం. గత 10 సంవత్సరాలుగా కొత్తగా ఒక్క రేషన్ కార్డు రాలేదు. ఈ ఒక్క నియోజకవర్గంలోనే 41 వేల మంది కొత్త రేషన్ కార్డులు అందివ్వడమే కాకుండా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం 222 కోట్ల మంది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించాం.. 7400 కోట్ల రూపాయల విలువైన ఉచిత ప్రయాణం అందించాం..ఆ డబ్బుకు ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించింది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ అందిస్తున్నాం.. ఎన్నో పథకాలు ద్వారా సంక్షేమం అభివృద్ధి ముందుకు తీసుకుపోతున్నాం అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

సమాజంలో విద్యార్థి దశ కీలకం

సమాజంలో విద్యార్థి దశ కీలకమైంది. మీ ఆటలు పాటలు సాంస్కృతిక కార్యక్రమాలు మా విద్యార్థి దశ గుర్తు చేశాయని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. లంగర్ హౌజ్ లో శ్రీ విజ్ఞాన్ జూనియర్, డిగ్రీ కాలేజీ లో రైసింగ్ స్టార్స్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు.

విద్యార్థులకు శుభాకాంక్షలు

నేను కూడా డిగ్రీ చదువుకున్నప్పుడు ఎన్నికల్లో గెలిచి రాజకీయాల్లో మొదటి అడుగు పడింది.. ఇప్పుడు డిగ్రీ లో ఎన్నికలు లేవు.. అప్పుడు అలా ఉంటే నేను వ్యవసాయం చేసుకునేది..రాజకీయాల్లోకి వచ్చేది కాదు. ఈ దశలో సరైన మార్గాన్ని ఎన్నుకొని సరైన విధంగా వ్యవహరిస్తే మీ జీవిత నౌక ను విజయవంతంగా సాగుతారు. రైసింగ్ స్టార్స్ కార్యక్రమం మీకు అవగాహన కల్పించుకోవడానికి భవిషత్ లక్ష్యాన్ని సాధించుకోవాలి. మీ ఉజ్వల భవిష్యత్తు కి మార్గం అన్వేషణ సాధించుకోవాలి. మీకు మూడు అంశాల్లో నైపుణ్యం ఉండాలి.. స్పష్టంగా మాట్లాడే స్కిల్స్ ఉండాలి.. మంచి డ్రాఫ్టింగ్ స్కిల్స్ ఉండాలి.. సమస్యను అధిగమించడానికి సమయస్ఫూర్తి ఉన్నప్పుడు జీవితంలో ఓటమి ఉండదు..గెలుపు మాత్రమే ఉంటది. ఎడ్యుకేషన్ తో పాటు ఫిజికల్ ఎంటర్టైన్మెంట్ ఉండాలి. మీరు మీ తెలివిని నైపుణ్యాన్ని ఉపయోగించుకొని జీవితాన్ని సార్థకం చేసుకోవాలి. నేను 35 సంవత్సరాల తరువాత ఈ దశకి వచ్చా.. పార్లమెంట్ సభ్యుడిగా తెలంగాణ కోసం కొట్లాడిన. ఇప్పుడు శాసన సభ్యుడిగా మంత్రిగా కొనసాగుతున్న.. బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి శాసన సభ లో బిల్లు పేట్టుకున్నాం. మీ అందరికీ శుభాకాంక్షలు జీవితంలో మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలి అని మంత్రి పొన్నం సూచించారు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సీఎం రేవంత్ భేటీ



- రాష్ట్రంలో న్యాయవ్యవస్థలో మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకం అంశాలపై చర్చ
- కొత్త జిల్లాల్లో కోర్టు భవనాలు, సిబ్బంది నియామకం చేపట్టాలని ప్రభుత్వానికి సూచించిన హైకోర్టు సీజే

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి శేషాద్రి, లా సెక్రటరీ పాపి రెడ్డి, జస్టిస్ పి. సామ్ కోశీ, జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, ఇతర ఉన్నతాధికారులు ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో న్యాయవ్యవస్థకు సంబంధించి మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకం అంశాలపై చర్చ జరిగింది. కొత్త జిల్లాల్లో అవసరమైన చోట కోర్టు భవనాలు, మౌలిక వసతులను కల్పించడంతో పాటు సిబ్బంది నియామకం చేపట్టాలని ప్రభుత్వానికి సూచించిన హైకోర్టు సీజే. ఇందుకు సంబంధించి పలు ప్రతిపాదనలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చిన హైకోర్టు సీజే. ప్రాధాన్యత వారీగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు కొత్త జిల్లాలలో కోర్టులకు మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకం చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపిన ముఖ్యమంత్రి.

## ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరోప్రతినిధి: రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులను చేసే విధంగా తమ ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భట్టి విక్రమార్క పాల్గొన్నారు. గ్రేటర్‌పరిధిలో స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేశారు. అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం తమ ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించారు. "మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. మహిళలను ఇప్పటికే 150 ఆర్టీసీ బస్సులకు యజమానులను చేశాం. మరో 450 బస్సులకు యజమానులను చేయబోతున్నాం. మహిళలు ఇక వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదు" అని భట్టి అన్నారు.

# ట్రంప్ తీరు మోడీకి తప్ప ఎవరికి అర్థంకాదు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆలోచన తీరు ఆయన ప్రియ మిత్రుడు ప్రధాని నరేంద్ర మోదీకి తప్ప ఎవరికీ అర్థం కాదని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విమర్శించారు. శనివారం సాయంత్రం తెలంగాణ సచివాలయంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మీడియా సమావేశంలో మాట్లాడుతూ హెచ్-1బీ వీసాపై ఏటా లక్ష డాలర్ల రుసుం విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై కేంద్రం ఎందుకు మౌనం పాటిస్తోంది...? దీని వెనుకున్న మరమ్మేంటి..? హెచ్-1బీ వీసాలు పొందే దేశాల్లో మనదే మొదటి స్థానం. ఆ ప్రభావం మనపైనే ఎక్కువగా ఉంటుంది. అయినా... ముందస్తుగా అమెరికాతో సంప్రదింపులు జరిపి సమస్యను పరిష్కరించడంలో కేంద్రం విఫలమయ్యింది. కనీసం ప్రస్తుతం ఉన్న అమెరికాలో ఉన్న హెచ్- 1బీ వీసాదారులకు మినహాయింపులను సాధించడంలోనూ కేంద్రం విఫలమయ్యింది. భారత్ కు నష్టం చేకూర్చేలా ట్రంప్ ఇప్పటికే 50 శాతం టారిఫ్ విధించారు. ఇప్పుడేమో హెచ్ 1బీ వీసా ఫీజును పెంచారు. అయినా... ప్రధాని మోదీ ఎందుకు స్పందించడం లేదు..? ప్రధాని, విదేశాంగ మంత్రి ఈ సమస్యను నేరుగా అమెరికాతో చర్చించాలి. ఇప్పటికే ఉన్న హెచ్ -1బీ వీసాదారులకు తాత్కాలిక మినహాయింపు కల్పించడంపై దృష్టి రించాలి. భారతీయ ఐటీ నిపుణులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి.

రెమిటెన్స్ పై ఆధారపడే కుటుంబాలు, సంస్థల పట్ల సానుకూల నిర్ణయం తీసుకోవాలి. ట్రంప్ నిర్ణయం వల్ల అధికంగా ప్రభావం పడే రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి లేఖ రాస్తాం. రాష్ట్రాల హక్కులను హరించడంలో బిజీగా ఉన్న కేంద్రానికి... ఈ విషయంలో మన భారతీయుల గురించి ఆలోచించే తీరిక లేదు. సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపకుండా...




ఇది మన మంచికే అంటూ ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరం. రాజ్యాంగం ప్రకారం భారతదేశం అంటే రాష్ట్రాల సమూహం. కానీ... కేంద్రానికి మాత్రం బీజేపీ అధికారంలో ఉన్న వాటినే రాష్ట్రాలుగా పరిగణిస్తుంది.

## ఆడబిడ్డల ఆత్మగౌరవ అడ్డ... ఓరుగల్లు గడ్డ మీద

- నేటి నుంచే (ఆదివారం) బతుకమ్మ సంబురాలు
- ఆరంభ వేడుకల్లో పాల్గొననున్న మంత్రులు జూపల్లి, కొండా సురేఖ, సీతక్క
- రాష్ట్ర మహిళలకు చిన్న బతుకమ్మ వేడుకల శుభాకాంక్షలు... మంత్రి సురేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆడబిడ్డల ఆత్మగౌరవ అడ్డ... ఓరుగల్లు గడ్డ మీద నేటి(ఆదివారం) నుంచి బతుకమ్మ సంబురాలు షురూ కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న బతుకమ్మ వేడుకలు వరంగల్ పట్టణంలోని వెయ్యి స్తంభాల గుడిలో ప్రారంభం అవనున్నాయి. అయితే, ఆరంభ వేడుకల్లో రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ శనివారం ఒక ప్రకటన విడుదల చేసి... రాష్ట్ర మహిళలకు చిన్న బతుకమ్మ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఈ ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. సకల జనులు, సబ్బండ వర్ణాలు కలిసి ఐక్యత స్ఫూర్తిని చాటేలా రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు రూపొందిందన్నారు. చారిత్రక ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, వారసత్వ కట్టడాలు, పర్యాటక ప్రాంతాల్లో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నహాలు చేసిందని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఇదే విషయమై ఇప్పటికే జిల్లా కలెక్టర్ తో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి, అన్ని ఏర్పాటు చేసినట్టు వివరించారు. ప్రకృతితో మమేకమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ఔన్నత్యాన్ని బతుకమ్మ పండుగ విశ్వవ్యాప్తంగా చాటుతుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.




# తెలంగాణాకు పెద్ద పండుగ బతుకమ్మ

- మహిళల సామూహిక జీవన విధానానికి ఈ పండగ నిదర్శనం
- కట్లపువ్వు గుమ్మడపువ్వు, తంగేడు పువ్వుకు నీటిని శుద్ధి చేసే గుణం
- ఆడబిడ్డలంతా బతుకమ్మ దగ్గర కలుసుకొని తమ కష్టసుఖాలను పంచుకుంటారు
- చిన్ననాటి మధుర జ్ఞాపకాలను చెరువుగట్ల వద్ద గుర్తు చేసుకుంటారు
- బతుకు నిచ్చిన చెరువులకు పూజలు చేసుకోవడమే బతుకమ్మ పండుగ
- పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క

తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణాకు పెద్ద పండుగ బతుకమ్మ అని, మహిళల సామూహిక జీవన విధానానికి ఈ పండగ నిదర్శనమని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. శనివారం నాంపల్లి ఇంటర్ బోర్డు పక్కన ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినుల బతుకమ్మ వేడుకల్లో ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడిన మంత్రి సీతక్క, మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభా రాణి. అనంతరం సీతక్క మాట్లాడారు.మనందరికీ స్ఫూర్తి మాజీ ప్రధాని ఇందిరాగాంధీ. ఆమె పేరుపై నెలకొల్పిన ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులంతా స్ఫూర్తితో ఉన్నత శిఖరాలకు ఎదగాలి. ఈ సంవత్సరం మొదటి బతుకమ్మ ఇందిరా ప్రియదర్శిని కాలేజీలో జరుపుకోవడం సంతోషంగా ఉంది.

తెలంగాణకు పెద్ద పండుగ బతుకమ్మ. రకరకాల పూలతో బతుకమ్మలను తయారుచేసి ఆడబిడ్డలు బతుకమ్మ ఆడుతారు. తెలంగాణ మహిళల సామూహిక జీవన విధానానికి ఈ పండగ నిదర్శనం మన పూర్వీకులు ఎన్నో చెరువులు తవ్వించారు. రామప్ప లక్నవరం లాంటి పెద్ద పెద్ద చెరువులు ఎన్నో కట్టించారు. బోర్లు కాలువలు లేని కాలంలో వ్యవసాయం మొత్తం చెరువుల కిందనే సాగేది. రైతన్నలు పండించే నవధాన్యాలు ఈ సమయంలోనే కోతకు వస్తాయి. చెరువులే తెలంగాణకు జీవనాధారం. అందుకే అటువంటి చెరువుల్లో బతుకమ్మలను వదిలి ఆడబిడ్డలు తమ కృతజ్ఞతలు చాటుకుంటారు. కట్లపువ్వు గుమ్మడపువ్వు, తంగేడు పువ్వుకు నీటిని శుద్ధి చేసే గుణం ఉంటుంది. ఆడబిడ్డలంతా బతుకమ్మ దగ్గర కలుసుకొని తమ కష్టసుఖాలను పంచుకుంటారు.

చిన్ననాటి మధుర జ్ఞాపకాలను చెరువుగట్ల వద్ద గుర్తు చేసుకుంటారు. బతుకు నిచ్చిన చెరువులకు పూజలు చేసుకోవడమే బతుకమ్మ పండుగ. మనం ఇప్పుడు గొంతెత్తి పాడుతూ, మనము చెప్పట్లు చరుస్తూ బతుకమ్మ ఆడితే మనం ఆరోగ్యవంతంగా ఉంటాం.

మనం ఎంత ఎత్తుకు ఎదిగినా బతుకమ్మ చరిత్రను మర్చిపోవద్దు. తాత్కాలిక వైఫల్యాలతో విద్యార్థులు వెనకడుగు వేయవద్దు. తర్వాత తాత్కాలిక ఎట్రాక్షన్ కోసం తప్పుడు మార్గాల్లో వెళ్లొద్దు. త్వరలో 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అమ్మాయిల కోసం బాలికా సంఘాలను ఏర్పాటు చేస్తున్నాం. అమ్మాయిలకు విద్య అనేది ఎంతో ముఖ్యం. నక్సలైట్ ఉద్యమంలో పనిచేసి ఒక నిందితురాలుగా కోర్టులో జడ్జిల ముందు నిలబడే దాన్ని. కానీ ఆ తర్వాత నేనే అడ్వకేట్ నై నా కేసును నేనే వాదించుకున్న. ఆ తర్వాత రాజకీయాల్లో కి వచ్చి మంత్రిగా సేవ చేస్తున్న. విద్యతోనే ఈరోజు నేను ఈ స్థాయిలో నిలబడ్డాను. ఎన్ని కష్టాలు ఎదురైన మీరు కూడా మంచిగా చదువుకొని ఎదగాలి. బతుకమ్మ స్ఫూర్తితో శుభాకాంక్షలు పదిమందికి ఆదర్శంగా అమ్మాయిలు విజయాలు అందుకోవాలి. మీ కాలేజీ కి కావాల్సిన అదనపు తరగతి గదులను నిర్మించే అంశాన్ని పరిశీలిస్తాము. సీఎం దృష్టికి తీసుకెళ్లి క్లాస్ రూములు కట్టించి ఏర్పాట్లు చేస్తాం అని మంత్రి సీతక్క పేర్కొన్నారు. అనంతరం బతుకమ్మలను మంచిగా పేర్చిన పలువురు విద్యార్థినులను అభినందించి బహుమతులు ప్రధానం చేసిన మంత్రి సీతక్క.

## కాళేశ్వరం కుంభకోణం

- కవిత, కేసీఆర్‌పై యాష్కీ సంచలన ఆరోపణలు
- కేంద్రం సీబీఐ విచారణ ఆలస్యం చేస్తోందని యాష్కీ విమర్శ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఆరోపణలు, ప్రత్యారోపణలు ఊపందుకున్నాయి. కాంగ్రెస్ సీనియర్ నేత మధు యాష్కీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ కుటుంబానికి 'ఏటీఎం'గా ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అభివర్ణించారని గుర్తుచేశారు. అయితే, రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించినా ఇప్పటికీ అది ప్రారంభం కాలేదని ఆయన ఆరోపించారు."ప్రతిపక్ష పార్టీలు ఉన్న చోట సీబీఐ, ఈడీలు వచ్చేవి. కానీ ఇక్కడ కేసీఆర్‌పై అసెంబ్లీలో విచారణకు ఆదేశించినా కేంద్రం ఎందుకు ముందుకు రావడం లేదు?" అని మధు యాష్కీ ప్రశ్నించారు. దీంతో బీజేపీ-బీఆర్ఎస్ మైత్రి బయటపడిందని ఆయన వ్యాఖ్యానించారు. తొమ్మిదేళ్ల తర్వాత కవితకు కాళేశ్వరం గుర్తుకు వచ్చిందని, జైలుకు పోయి వచ్చిన ఆమె నీతులు చెప్పడం, అవినీతిపై మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు."పదేళ్లు బడుగులను దోచిన కవిత ఇప్పుడు బీసీల గురించి మాట్లాడ టం ఏంటి?" అని యాష్కీ ప్రశ్నించారు. కవిత వ్యవహారం చూస్తుంటే కేసీఆర్ రచించిన నాటకం నుండి బయటకు వస్తున్నట్టు ఉందని, కేసీఆర్ రచించిన 'కవిత'లో కవిత ఓ భాగమని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓపెన్‌గానే ఉంటారని, తప్పితే వెనకాల ఉండి చేయడం ఆయనకు అలవాటు లేదని చెప్పారు. కవిత వెనకాల సీఎం ఉన్నాడనేది చవకబారు ప్రచారమేనని ధ్వజ మెత్తారు.స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్‌కు అనుకూలంగానే ఉంటాయని యాష్కీ ధీమా వ్యక్తం చేశారు. "స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతే ఏం చెప్పాలి అనే దానికోసం కేసీఆర్ కుటుంబం డ్రామా చేస్తుందా?" అని ప్రశ్నించారు.

# బడుగులకు న్యాయం చేయాలి

- ఎంబీబీఎస్-బీడీఎస్ కౌన్సిలింగ్‌లో అవకతవకలు
- బీసీ/ ఎస్సీ/ఎస్టీలకు రిజర్వేషన్లు అమలులో అన్యాయం
- ఏటా 200 నుంచి 300 సీట్లు కోల్పోతున్న వైనం
- ఉప ముఖ్యమంత్రితో బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో బీసీల బృందం భేటీ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఎంబీబీఎస్ బీడీఎస్ సీట్లు కౌన్సిలింగ్ లో బీసీ / ఎస్సీ / ఎస్టీ రిజర్వేషన్ల అమలులో అక్రమాలు జరుగుతున్నాయని జీవో నెంబర్ 550 సక్రమంగా అమలు చేయడం లేదని దీనిని సరిదిద్దడానికి చర్యలు తీసుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య నాయకత్వంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి చర్చలు జరిపారు. ఈ చర్చలలో నీల వెంకటేష్, మనికంత, అనంతయ్య, రవి కుమార్ యాదవ్, అరవింద్, శ్రీనివాస్, రాజేందర్, సతీష్, శివ యాదవ్, నరేష్ గౌడ్ తిరుపతి, వంశీ, రామచందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడారు. మెరిట్ లో వచ్చి ఓపెన్ కాంపిటేషన్ లో వచ్చిన అభ్యర్థులను రిజర్వేషన్లు చేర్చి ఈ వర్గాలకు రావలసిన కోటాను తగ్గిస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం జీవో నెంబర్ 500ను 2004లో జారీ చేసి అమలు చేశారు. 2021 నుంచి జీవోను పక్కకు కొత్త జీవో 144 తెచ్చి కాలేజీ ఆప్షన్ పేరు మీద ఈ వర్గాలకు అన్యాయం చేస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు మెడిసన్/ ఎంసెట్ కౌన్సిలింగ్ లో అన్యాయం జరుగుతుందని బి.సి సంక్షేమ సంఘం చాలా సం, రాలుగా 2000-2001 మధ్య హైకోర్ట్- సుప్రీంకోర్టు లలో చాల పోరాటం చేసింది. చివరకు సుప్రీంకోర్టు కోర్టులో కేసు గెలిచిన తర్వాతనే ఈ జీవో నెం.550 ప్రభుత్వం జారీ చేసింది. గత 20 సంవత్సరాలుగా ఈ జీవో ప్రకారమే మెడిసిన్, ఇంజినీరింగ్, మరియు పి.జి. అడ్మిషన్లు జరిపారు. గత సంవత్సరం ప్రభుత్వం అమలు చేయకపోతే సుప్రీం కోర్టుకు వెళ్లగా జీ.వో నెంబర్ 550 ప్రకారం అడ్మిషన్లు జరపాలని తీర్పుచెప్పింది ప్రస్తుతం హెల్త్ యూనివర్సిటీ అధికారులు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 550 జీవోను అమలు చేస్తున్నట్లు నటిస్తూ తూట్లు పొడుస్తున్నారు. మధ్యలో ఇంకొక జీవో నెం. 114 తెచ్చి వక్రభాష్యం చెబుతు అన్యాయం చేస్తున్నారు. యూనివర్సిటీ అధికారుల ఉద్దేశ్యపూర్వకంగానో ఓపెన్ కేటగిరీలో వచ్చిన విద్యార్థులను రిజర్వేషన్లలో చూపించడం వల్ల గత సం. 262 మంది ఎస్సీ ఎస్టీ బిసి విద్యార్థులకు ఎంబీబీఎస్ సీట్లు రాకుండా పోయింది. ఈ సంవత్సరం కూడా అదే మాదిరిగా అన్యాయం చేయడానికి యూనివర్సిటీ అధికారులు కుట్రలు చేస్తున్నారు. రిజర్వేషన్ల స్ఫూర్తి ఏమిటంటే ఓపెన్ కాంపిటిషన్ లాస్ట్ కటాఫ్ మార్కుల అభ్యర్థి తర్వాతనే రిజర్వేషన్ అభ్యర్థులను లెక్కించాలి. ఉదాహరణకు మెడిసన్ కౌన్సిలింగ్ ఓపెన్ కాంపిటేషన్ చివరి అభ్యర్థి లాస్ట్ కటాఫ్ మార్కులు 509 మార్కులు ఉంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్ అభ్యర్థుల మార్కులు 509 కంటే తక్కువ ఉండాలి. కాని చాల సీట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ లను ఓపెన్ కాంపిటేషన్ విద్యార్థులతో సమాని మార్కులు ఉన్నవారిని కూడా రిజర్వేషన్లుగా లెక్కించారు. ఎక్కువ మార్కులు ఉండి ఓపెన్ కాంపిటేషన్ లో వచ్చే అభ్యర్థులను రిజర్వేషన్ క్రింద లెక్కించరాదు. ఇది రిజర్వేషన్ల స్ఫూర్తికి విరుద్ధం. అనేక పోరాటాలు చేసి ఈ జీవో నెం.550 ను 19 సంవత్సరాల క్రితం బి.సి సంక్షేమ సంఘం పోరాడి తీసుకురావడం జరిగింది. అలాగే ఓపెన్ కాంపిటేషన్ లో వచ్చిన అభ్యర్థి కాలేజీ ఆప్షన్ మార్చుకొని ఇంకొక కాలేజీకి వెళితే అట్టి సీటును అదే కేటగిరికి చెందిన అభ్యర్థికి ఇవ్వాలని జీవోలో పేర్కొన్నారు. సుప్రీంకోర్టు కూడా చెప్పింది. 18 నెలలుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్ళ మెస్ బిల్లులు, హాస్టల్ అద్దె భవనాలు చెల్లించలేదు. రాష్ట్రంలో ఎస్టీ హాస్టళ్ళ మెస్ బిల్లులు గత 18 నెలలుగా చెల్లించడం లేదు. అలాగే ఎస్సీ, బీసీ హాస్టల్లకు మెస్ బిల్లులు 6నెలలుగా చెల్లించడం లేదు. ఎస్సీ/ ఎస్టీ/ బీసీ హాస్టళ్ళ అద్దభవనాల అద్దె బిల్లు 28 నెలలుగా చెల్లించడం లేదు. హాస్టల్ లను మూసివేస్తామని అధికారులు అంటున్నారు. అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. హాస్టళ్లకు కూరగాయలు, పప్పులు, గుడ్లు తదితర నిత్యావసర వస్తువులు సరఫరా చేసే కాంట్రాక్టర్లు వ్యాపారస్తులు అప్పుల పాలయ్యారు. నిత్యావసర వస్తువులు సరఫరా నిలిపి వేస్తామని అంటున్నారు. దీనిమూలంగా హాస్టను మూసివేసే పరిస్థితి ఏర్పడింది. దాదాపు రాష్ట్రంలోని మొత్తం బీసీ కాలేజీ హాస్టళ్ళు అద్దభవనాల్లో యున్నవి. 28 నెలలుగా హాస్టల్ అద్దె చెల్లించడం లేదు. వీపరీత జాప్యం మూలంగా అద్దె యజమానులు భవనాలు ఖాళీ చేయమని ఒత్తిడి చేస్తున్నారు. కావున వెంటనే అద్దె భవనాల బిల్లులు పాస్ చేయాలి.

ఉపముఖ్యమంత్రి హామీ : మెస్ బిల్లులు, హాస్టల్ అద్దె బిల్లులు వారం రోజులలో చెల్లిస్తామని, రిజర్వేషన్లు అమలు అక్రమాలు సరిదిద్దే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



"ఐక్యత లేని మానవశక్తి సమన్వయం చేయబడి సరిగ్గా ఐక్యం కాకపోతే అది బలం కాదు, అప్పుడు అది ఆధ్యాత్మిక శక్తిగా మారుతుంది."
-సర్దార్ వల్లభాయ్ పటేల్



"నిజమైన స్వేచ్ఛ ఆలోచన మరియు వ్యక్తీకరణ స్వేచ్ఛ."
-దాదాభాయ్ నౌరోజీ



"మహిళల విద్య మరియు సాధికారత ఏదైనా బలమైన దేశానికి పునాది."
-బేగం రోకియా

# జాప్యం ఎందుకు..?

## గ్రూప్ 1 ఉద్యోగాలపై హైకోర్టు తీర్పును అమలు చేయాలి

● టిజిపిఎస్సీ నిర్వాకం వల్లే గ్రూప్-1 ప్రిలిమ్స్, మెయిన్స్ అభాసుపాలు ● హైకోర్టు సింగిల్ బడ్జి ఇచ్చిన తీర్పు..ప్రభుత్వానికి చెంపపెట్టు ● సమగ్ర విచారణ చేపట్టి..వెంటనే అమలు చేయాలి ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం అధ్యక్షతన జరిగిన కోర్‌కమిటి సమావేశంలో బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 సర్వీస్ ఉద్యోగులపై హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయడంలో ఎందుకు జాప్యం వహిస్తున్నారని, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ మేరకు శనివారం బీసీ భవన్‌లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అధ్యతన బీసీ కోర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ హైకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం గుజ్జ సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో 14 లక్షల మంది కాలేజీ విద్యార్థులు.. గ్రూప్ 1 సర్వీస్ ఉద్యోగులపై హైకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్ను, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

హైకోర్టు అనేక అంశాలను లోతుగా పరిశీలించి తప్పులు వెలికి తీసి అవక తవకలు జరిగినట్లు నిర్ధారించి మూల్యాంకనంలో లోపాలు ఎత్తిచూపిందన్నారు. ముఖ్యంగా కోర్టు తీర్పులోని అంశాలపై లోతుగా పరిశీలించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

ముఖ్యంగా తెలుగులో పరీక్ష రాసిన వారి జావాబు పత్రాలను సరైన విధానంలో దిద్దలేదని, అయితే డిగ్రీ కాలేజీ లెక్చరర్లు ఇంగ్లిషు, తెలుగు మాధ్యమాల్లో బోధిస్తారని, వారు రెండింటినీ మూల్యాంకనం చేస్తారని కమిషన్ చెప్పిందన్నారు. తెలంగాణలో 12,381 మంది ఇంగ్లిషులో హాజ రైతే 506 మంది ఎంపికయ్యారు.

తెలుగులో 8,694 మంది హాజరైతే 56 మందే ఎంపికయ్యారు. ఉర్దూలో 10 మందికి ఒకరు ఎంపికయ్యారన్నారు. ఎంపికైన వారి శాతాన్ని పరిశీలిస్తే తెలుగు వారికి అన్యాయం జరిగి నట్లు స్పష్టమవుతోందన్నారు.

అలాగే మహిళా అభ్యర్థులను 28 కేంద్రాల్లో కేటాయించగా కోఠి ఉమెన్స్ కాలేజీలోని రెండు సెంటర్లలో 71 మంది ఎంపిక య్యారన్నారు.

మిగిలిన 26సెంటర్లలో 139 మంది మాత్రమే ఎంపిక య్యారని ఈ రెండు సగటులను పరిశీలిస్తే అసమానత స్పష్టంగా కనిపిస్తుం దన్నారు.

కావున దీనిపై సమగ్రవిచారణ జరిగి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గుజ్జ సత్యం డిమాండ్ చేశారు.

## దేవుడి భూములపై లీగల్ ఫైట్ గట్టిగా చేయండి

● న్యాయ పోరాటం సరైన రీతిలో ఎందుకు జరగడం లేదు ● ఎండోమెంటు గవర్నమెంటు ప్లీడర్ల సమావేశంలో మంత్రి సురేఖ
● ప్రతి ఆరు నెలలకొక సారి సమావేశం పెట్టి స్టేటస్ చెప్పాలని ఆదేశం ● ఎండోమెంటు భూములు కబ్జా చేస్తే పీడీ యాక్టు పెట్టాలి: మంత్రి సురేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దేవుడి భూములపై లీగల్ ఫైట్ గట్టిగా చేయాలని అసలు న్యాయ పోరాటం సరైన రీతిలో ఎందుకు జరగడం లేదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర సచివాలయంలోని దేవాదాయ శాఖ మంత్రి పేషీలో ఎండోమెంటు గవర్నమెంటు ప్లీడర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి సురేఖ మాట్లాడుతూ ఎండోమెంటు కేసుల విషయంలో న్యాయవాదులతో ప్రతి ఆరు నెలలకొక సారి సమావేశం పెట్టి స్టేటస్ చెప్పాలని మంత్రి సురేఖ, ఎండోమెంటు శాఖ అధికారులను ఆదేశించారు. దేవుడి భూములు కబ్జా చేస్తే పీడీ యాక్టు పెట్టాల్సిన అవసరం ఉందని మంత్రి నొక్కి చెప్పారు. ఎండోమెంటు భూముల అన్యాక్రాంతానికి సంబంధించి కేసుల పురోగతిని మంత్రి సమీక్షించారు. ఎండోమెంటు ప్లీడర్ల పనితీరుపై మంత్రి సురేఖ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దేవుడి భూములు కాపాడటంలో ఎందుకు జాప్యం జరుగుతుందని నిలదీశారు. తన ముందు వాదించినట్టు ఇక్కడ కోర్టులో వాదించలేకపోతున్నారని మంత్రి అడిగారు. ఈ సమావేశంలో ఎండోమెంటు ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, యాదగిరిగుట్ట ఈవో వెంకటరావు, కమిషనర్లు క్రిష్ణ ప్రసాద్, క్రిష్ణవేణి, ఎండోమెంటు శాఖ గవర్నమెంటు ప్లీడర్(జీపీ) బీఎం నాయక్, ఏజీపీ శైలజ, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు. దేవుడి భూములు కాపాడటంలో లీగల్ టీం పాత్ర చాలా కీలకమైందని మంత్రి సురేఖ పేర్కొన్నారు. తాను దేవాదాయ శాఖ మంత్రి అయి రెండు సంవత్సరాలు అయిందని... ఇప్పటికీ కేసులు ఏం గెలిచామో తెలియడం లేదని మంత్రి స్పష్టం చేశారు.

అయితే, ఇప్పటివరకు ఎన్ని కేసులు గెలిచామో వివరించాలని చెప్పారు. అసలు కేసుల విషయంలో అప్డేట్ కోసం అడిగితే డిపార్టుమెంటులో ఎవరు చెప్ప లేకపోవడం... న్యాయ విభాగం అప్‌డేట్ చేయకపోవడం ఏంటని మంత్రి ప్రశ్నించారు. మన దేవుడి భూములు మనం దక్కించుకోవాలన్నారు. దూరదృష్టితో కేసులు పరిష్కరించుకోవాలన్నారు.

ఏ కేసుల మీద న్యాయ పోరాటం చేశారో... వాటిని పరిష్కరించడంలో ఎటువంటి ఇబ్బందులు ఎదురయ్యాయో మంత్రి సురేఖ న్యాయ వాదులను అడిగారు. అయితే, మంత్రి ప్రశ్నకు సమాధానంగా 2002 నుంచి 2025 వరకు 1,500 కేసులు పెండింగులో ఉన్నాయని తెలిపారు. ఈ కాల వ్యవధిలో 543 కోర్టు కేసులను డిస్పోజ్ చేసినట్టు ప్రభుత్వ ప్లీడర్లు వివరించారు. కేసుల్లో పురోగతికి సంబంధించిన అంశాలు, జడ్జిమెంట్ కాపీ ఎండోమెంటు శాఖ సెక్రటరీకి అందజేయాలని సూచించారు. ఎండోమెంటు డిపార్టుమెంటుకు సంబంధించిన కేసుల్లో రిట్ పడిన దగ్గరి నుంచి కేసు పూర్తయ్యేవరకు ఎలా ముందుకు వెళుతున్నది వివరించాలని చెప్పారు. ఎండోమెంటు భూములు కాపాడటంలో వారిదే కీలక పాత్ర గుర్తు చేశారు. ఎండోమెంటు ట్రిబ్యూనల్ అపాయింట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ట్రస్టీలకు సంబంధించిన కేసుల్లో గట్టిగా వాదించాలని మంత్రి నొక్కి చెప్పారు.

ఆర్కియాలజీ డిపార్టుమెంటు దగ్గర వివరాలు సేకరించాలని ఆ సమాచారంను సాక్ష్యంగా తీసుకోని వెళ్ళాలన్నారు. అందుకోసం ఒక ఎక్స్‌పర్ట్ కమిటీ నియమించాలని చెప్పారు. దైవ చింతన కల్గిన వ్యక్తులు ఈ పనిలో నిమగ్నమైతే మంచిదని గుర్తు చేశారు. ఇంట్రిమ్ ఆర్డర్స్‌లో పురోగతి విషయంలోనూ మంత్రి, అధికారులు న్యాయ నిపుణులను అడిగారు. ఇట్రిమ్ ఆర్డర్స్ విషయంలో తమ డిపార్టుమెంటును అలర్ట్ చేయకపోతే ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఎండోమెంటు ఉన్నతాధికారులు లేవనెత్తడంతో... వాటిని ఎప్పటికప్పుడు ఎదుర్కొవడానికి ఒక మెకానిజం ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. అందుకు ఏం చేస్తే బాగుంటుందో తరువాతి సమావేశంలో తెలపాలన్నారు. ఎండోమెంటు కేసుల్లోని కంటెప్ట్ ఆఫ్ కోర్టు అంశాలు తీవ్రంగా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. వీటి విషయంలో గౌరవ హైకోర్టులను పిలిచేదాకా ఎందుకు తీసుకెళ్ళాలని మంత్రి అడిగారు. ఈ విషయంలో న్యాయ విభాగ టీం, వారి కింద వ్యవస్థ సరైన టైంలో ఎండోమెంటు ఉన్నతాధికారులను అలర్ట్ చేస్తే ఎటువంటి ఇబ్బందులు ఉండవని చెప్పారు. భూములకు సంబంధించిన అంశాలు, టెంపుల్ ఎంప్లాయీస్ సర్వీసు వ్యవహారాలు కూడా పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. అప్పుడే మన డిపార్టుమెంటుకు అనుకూలంగా వస్తాయని తెలిపారు. అయితే, వచ్చిన ఆర్డర్స్‌ను అమలు పరిచేందుకు కూడా ఒక వ్యవస్థ ఉండాలని మంత్రి అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని మంత్రికి చెప్పగా... అందుకు కావాల్సిన పనులు చేయాలన్నారు. సివిల్ సప్లయ్ డిపార్టమెంటులో ఉన్న మాదిరిగా ఉండాలన్నారు.

కౌంటర్లు వేయడంలో కూడా ఏమాత్రం నిర్లక్ష్యం వహించొద్దన్నారు. కింది స్థాయి ఈవోలు కూడా అందుకు సహకరించాలన్నారు. ఎవరైనా సహకరించకపోతే ఎండోమెంటు సెక్రటరీ దృష్టికి తీసుకురావాలన్నారు. దేవుడి భూముల జోలికిస్తే పీడీ యాక్టులు పెట్టేందుకు వెనకాడొద్దని అధికారులకు చెప్పారు. ఎండోమెంటు చట్టం మీద అధికారులకు ట్రైనింగు క్లాసులు నిర్వహించాలని మంత్రి చెప్పారు. జిల్లాకో లీగల్ ఆఫీసర్ను నియమించాలని అన్నారు. హైకోర్టుకు కూడా లైజన్ ఆఫీసర్ ను నియమించాలని... ఈవోల నుంచి ఒకరు ఉండాలని న్యాయ విభాగ టీం సూచించగా మంత్రి అనుమతించారు. వెంటనే అందుకు సంబంధించిన ప్రపోజల్ తనకి పంపించాలని పేర్కొన్నారు.

## బీసీ రిజర్వేషన్లే లక్ష్యంగా ఈనెల 24న బీసీ బతకమ్మ

● బతుకమ్మ వేదికగా బీసీ రిజర్వేషన్లు పెంచే వరకు బీసీ మహిళల పోరాటం కొనసాగుతుంది
● బీసీ బతుకమ్మ పోస్టర్ ఆవిష్కరణలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని అలాగే మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని ప్రధాన డిమాండ్ తో ఈనెల 24న హైదరాబాదులోని సచివాలయం వద్ద వేలాదిమంది మహిళలతో బీసీ బతకమ్మను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శనివారం హైదరాబాదులోని రవీంద్ర భారతి వద్ద బీసీ మహిళ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీన హైదరాబాదులో జరగనున్న వాల్ పోస్టర్ ను జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగంలో 42 శాతం రిజర్వేషన్లు పెంచాలని గత 22 నెలలుగా బీసీలు పోరాటం చేస్తున్న పోరాటం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం దిగిరావడం లేదని, రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్రపతి ద్రౌపతి మురుము గారి వద్దనే పెండింగ్లో ఉన్నదని, అసెంబ్లీలో చట్టం చేసిన బీసీ రిజర్వేషన్ల బిల్లు కేంద్ర ప్రభుత్వం తొక్కిపెట్టిందని ఆరోపించారు రాష్ట్రపతి ద్రౌపది మురుము అలాగే ప్రధాని గారి బీసీ వ్యతిరేక వైఖరి విడనాడి వారి మనసు మారి బీసీ బిల్లు లను బతుకమ్మ పండుగను కూడా బీసీ మహిళలు వేదికగా చేసుకొని పోరాడుతున్నారని ఆయన అన్నారు. బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరిలి మాట్లాడుతూ పూలను పూజించే బతుకమ్మ అని, బీసీలకు బతుకు నిచ్చే అమ్మ బతుకమ్మ అని అలాంటి పండుగ ను తెలంగాణలో ఎంతో ఘనంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుండడం చాలా అభినందనీయమన్నారు ఈ బతుకమ్మ వేదికగా మహిళా బిల్లులో బీసీ మహిళలకుమహిళాల సబ్ కోట కల్పించాలని ప్రధానికి విజ్ఞప్తి చేస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ మహిళా సంఘాల నేతలు తారకేశ్వరి, సమతా యాదవ్, సంధ్య, సుజాత, శ్యామల, గౌతమి, మీణదేవి, రాజేశ్వరి,,శైలజ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై సమిష్టిగా పోరాడాలి

● 26న జరిగే రంగారెడ్డి జిల్లా మహాసభలను సక్సెస్ చేయండి ● టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః జర్నలిస్టులంతా ఐక్యతతో సమస్యలపై సమిష్టి పోరాటం చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ధ్వంద వైఖరిని ప్రతిఘటించాలని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ ఎల్బీనగర్ నియోజకవర్గం కమిటీ నూతన కార్యవర్గం శనివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మామిడి సోమయ్య సంఘం నియమ నిబంధనలు, కార్యాచరణ తదితర అంశాలపై నూతన కార్యవర్గానికి దిశా నిర్దేశం చేశారు. అనంతరం మాట్లాడుతూ, సమాజంలో జర్నలిస్టులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రజల పక్షాన నిలిచి సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ఏ రాజకీయ పార్టీకి, ఏ ఒక్క పత్రికకు అనుబంధం కాదని,పాలకుల పక్షం అంతకన్నా కాదని,ప్రజల పాత్రికేయుల పక్షం ఉంటుందని అన్నారు.రాష్ట్ర,జిల్లా,నియోజక వర్గాల వారీగా యూనియన్ బలోపేతం చేయడం ద్వారా జర్నలిస్టుల రక్షణక,హక్కుల సాధనకై పోరాడతామని అన్నారు. ఈనెల 26న జరిగే ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా తృతీయ మహాసభల్లో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పొట్లపల్లి అశోక్ కుమార్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రతిపాదిత కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షుడు రుద్రాల శ్రీరాములు,ఉపాధ్యక్షులు రావుల నాగరాజు,రషీద్,సహాయ కార్యదర్శులు శ్రీనివాస్ నేత, వెంకట్ రాములు, కోశాధికారి నంబి పర్వతాలు,అడ్వయిజర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ బతుకమ్మ శుభాకాంక్షలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ అస్తిత్వానికీ, సాంస్కృతిక జీవనానికి బతుకమ్మ తర తరాల ప్రతీకగా నిలిచిందని, పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ, ప్రపంచ సంస్కృతీ సాంప్రదాయాల్లో తెలంగాణ ప్రత్యేకతను చాటుతున్నదనీ,. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలిపారు. ఆదివారం నుండి ప్రారంభమవుతున్న ఎంగిలి పూల బతుకమ్మ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ, పల్లెలు పట్టణాలో.. మహిళలు పిల్లా పాపలతో ప్రత్యేక సాంస్కృతిక సందడి నెలకొంటుందని కేసీఆర్ తెలిపారు. సబ్బండ వర్గాల భాగస్వామ్యంతో, నాటి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో, తెలంగాణ అస్తిత్వ ఆకాంక్షలకు బతుకమ్మ ప్రధాన సాంస్కృతిక వేదికగా నిలిచిందని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ'ను రాష్ట్ర పండుగగా ప్రకటించిందని, తెలంగాణ మహిళల ప్రత్యేక పండుగగా గుర్తించి కానుకగా బతుకమ్మ చీరలు అందజేసామన్నారు. కష్టాలనుంచి రక్షించి రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రకృతి మాత బతుకమ్మను కేసీఆర్ ప్రార్థించారు.

## దసరా సెలవులు.. స్వస్థలాలకు బయల్దేరిన నగరవాసులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దసరా పండగ నేపథ్యంలో నగరవాసులు స్వస్థలాల బాట పట్టారు. సోమవారం నుంచి పాఠశాలలకు సెలవులు ప్రారంభం కానున్నాయి. మరోవైపు.. ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం సాయంత్రమే పట్నం వాసులు పల్లెబాట పట్టారు. దీంతో హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిలో వాహనాల రద్దీ పెరిగింది. అబ్దుల్లాపూర్ మెట్, చౌటుప్పల్, పంతంగి టోల్‌ప్లాజా, పెద్దకాపర్తి, చిట్యాల వద్ద వాహనాలు బారులు తీరాయి.

దసరా పండుగ నేపథ్యంలో హైదరాబాద్ నగరవాసులు పల్లె బాట పట్టారు. బతుకమ్మ సంబరాలు ప్రారంభమవుతున్న తరుణంలో నగరవాసులు తమ స్వస్థలాలకు పయనమయ్యారు. దీంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ పెరిగింది. పంతంగి టోల్‌ప్లాజా వద్ద వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి.

## రాజకీయాల్లో ఎవరూ స్పేస్ ఇవ్వరు.. తొక్కుకుంటూ వెళ్లాల్సిందే



హైదరాబాద్: కాంగ్రెస్‌లోకి వెళ్లాలన్న ఆలోచన తనకు లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. "కాంగ్రెస్ పెద్దలు ఎవరూ నన్ను సంప్రదించలేదు. సీఎం ఎందుకలా అంటున్నారో తెలియదు.. భయపడుతున్నారేమో? కాళేశ్వరం అంశంలో తప్ప హరీశ్‌రావుపై నాకు వేరే కోపం లేదు. ఇరిగేషన్‌పై 2016లోనే కేటీఆర్‌కు సూచించాను. నేరుగా సీఎంకే ఫైళ్లు వెళ్తున్నాయని కేటీఆర్‌కు చెప్పా. కిందిస్థాయి కమిటీ పరిశీలన, ఆమోదం లేకుండానే సీఎంకు ఫైళ్లు వెళ్లాయి. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక చూస్తే అన్నీ అర్థమవుతాయి. రాజకీయ పార్టీ ఏర్పాటుపై ఇంకా ఆలోచించలేదు. రాజకీయాల్లో ఎవరూ స్పేస్ ఇవ్వరు.. తొక్కుకుంటూ వెళ్లాల్సిందే. సుప్రీంకోర్టు స్టే ఉన్నప్పటికీ ఆల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంచేందుకు కర్ణాటక సిద్ధమైంది. ఆల్మట్టిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలి. ప్రభుత్వం వెళ్లకుంటే జాగృతి తరఫున మేము సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం. మహారాష్ట్ర ఇప్పటికే స్పందించి కోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించింది. ఆల్మట్టి ఎత్తు పెంచితే కృష్ణా నదిలో క్రికెట్ ఆడుకోవడం తప్ప ఏమీ ఉండదు. పదేళ్లలో ఆర్డీఎస్, తుమ్మిళ్ల, పాలమూరు-రంగారెడ్డి పూర్తి చేసుకోలేకపోయాం. సీఎం రేవంత్‌రెడ్డి కూడా కృష్ణా ట్రిబ్యునల్ విచారణకు వెళ్లాలి. భారత రాష్ట్ర సమితి పార్టీ, హరీశ్‌రావు, సంతోష్ సోషల్‌మీడియాలు నాపైనే దాడి చేస్తున్నాయి. నాపై దాడిని ప్రజలు గమనిస్తున్నారు. బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే నిరసనలు తెలుపుతాం. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశా.. ఆమోదించాలని మండలి ఛైర్మన్‌ను కోరా. ప్రజాస్వామ్యంలో ఎన్ని పార్టీలు ఉంటే అంత మంచిది. కొత్త పార్టీలు వస్తే స్వాగతిస్తాం. ఆదివారం చింతమడకలో జరిగే బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటా" అని కవిత తెలిపారు.

## రాష్ట్ర ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు

మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనంగా, సాంప్రదాయ సౌందర్యానికి ప్రతి రూపంగా, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా జరుపుకునే పూల పండుగ బతుకమ్మ సందర్భంగా పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క రాష్ట్ర ప్రజలకు బతుకమ్మ పండగ శుభాకాంక్షలు తెలిపారు. మన తల్లులు, అక్కాచెల్లెళ్లు భక్తి శ్రద్ధలతో అలంకరించే బతుకమ్మలు కేవలం పూల సమాహారమే కాదు... అవి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, సామూహిక జీవన సౌందర్యానికి సజీవ రూపమని పేర్కొన్నారు. బతుకమ్మ పూలతో ప్రకృతిని ఆరాధించడం, గౌరమ్మను సత్కరించడం, సోదరీమణులు కలసి పాడుతూ, ఆడుతూ జరుపుకోవడం తెలంగాణ సంస్కృతి ప్రత్యేకతను ప్రతిబింబిస్తాయన్నారు. బతుకమ్మలో ఉపయోగించే ప్రతి పువ్వుకీ ప్రత్యేకమైన ఔషధ గుణాలు ఉంటాయని...తిరొక్క పూలతో ప్రకృతి మాతకు కృతజ్ఞత చాటే పండగ బతుకమ్మ అని కొనియాడారు. ఈ బతుకమ్మ పండుగ ప్రతి ఇంటిని సంతోషాలతో నింపాలని, మన తెలంగాణ తల్లికి మరింత కీర్తి చేకూర్చాలని ఆకాంక్షించారు.

## తెలంగాణ ఆడపడుచులందరికి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పల్లెకు కొత్త అందాన్ని తీసుకొచ్చే పూల పండుగ బతుకమ్మ పండుగ తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆడబిడ్డలంతా ఓచోట చేరి ఆటపాటలతో ఆనందంగా జరుపుకొనే తెలంగాణ సాంస్కృతిక ప్రతీక బతుకమ్మ సందర్భంగా తెలంగాణ ఆడపడుచులందరికీ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండగ బతుకమ్మ పండగ ను ఎంగిలిపుల బతుకమ్మ తో ప్రారంభమై సద్దుల బతుకమ్మ తో ముగిసే పండగ ను ఆడబిడ్డలంత ఒక దగ్గరికి చేరి పిల్లా పాపలతో కుటుంబ సభ్యులంతా ఆనందోత్సాహాల మధ్య ఆటపాటలతో ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు.

## నేటి నుంచి బతుకమ్మ సంబరాలు

● ఆరంభ వేడుకల్లో పాల్గొననున్న పలువురు మంత్రులు
● బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి జూపల్లి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ సంబురాలు నేటి (ఆదివారం) నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మొదలుకానున్నాయి. బతుకమ్మ ప్రారంభ వేడుకలకు చారిత్రక వేయి స్తంభాల గుడి సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. పర్యాటక శాఖ, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అనసూయ బతుకమ్మ అరంభ వేడుకలో పాల్గొననున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం ఈ ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసింది. సకల జనులు, సబ్బండ వర్ణాలు కలిసి ఏకత్వస్ఫూర్తిని చాటేలా రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమాలు రూపొందించింది. చారిత్రక ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, వారసత్వ కట్టడాలు, పర్యాటక ప్రాంతాల్లో 9 రోజుల పాటు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నహాలు చేసిందని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. ప్రకృతితో మమేకమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ఔన్నత్యాన్ని బతుకమ్మ పండుగ విశ్వవ్యాప్తంగా చాటుతోందని అన్నారు. తెలంగాణ ఆడ్డబిడ్డలందరికీ ఈ సందర్భంగా బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజలందరి బతుకుల్లో వెలుగులు నింపుతూ, మరింతగా సుఖ సంతోషాలతో జీవించేలా దీవించాలని ప్రార్థించారు.బతుకమ్మ పండగను సంప్రదాయ బద్ధంగా జరుపుకోవాలని కోరారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ GHMC
చందానగర్ సర్కిల్ - 21, ఎస్ఎల్‌పి జోన్, GHMC
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం.18/EE/GHMC/DIV-21/2025-26, తేదీ: 19-09-2025
టెండర్లను నం. 18/EE/GHMC/DIV-21 /2025-26 (ఐటెమ్ నం. 01) తేదీ: 19.09.2025 ద్వారా పిలుస్తున్నారు. (01) పని కోసం 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ద్వారా రూ.11.00 లక్షల అంచనా వ్యయంతో. 20.09.2025 మ॥ 2.00 గంటల నుండి 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ వెబ్‌సైట్‌లో బిడ్‌ల అమ్మకం తెరిచి ఉంటుంది. బిడ్‌ల సమర్పణకు చివరి తేదీ 23.09.2025 మ॥ 2.00 గంటలకు మరియు బిడ్‌ల అమ్మకం సమర్పణ సమయానికి ఒక గంట ముందు ముగుస్తుంది. మరిన్ని వివరాలను https://tender.telangana.gov.in వెబ్‌సైట్‌లో చూడవచ్చు.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, చందానగర్ సర్కిల్-21, ఎస్ఎల్‌పి జోన్,GHMC
DIPR.RO.No.8379-PP/CL/Advt/1/2025-26 , Dt: 20-09-2025

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
టెండరు ప్రకటన
నిట్ నెం. 29-53/FDR25 Works/DB/HD/EE/R&B/KMR/2025-26/547, తేదీ: 17-09-2025
2025-26 సంవత్సరానికి కామారెడ్డి FDRలో (25) పనులకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B) విభాగం ద్వారా తక్షణ ఉపశమన చర్యలు టెండర్లు ఆహ్వానించబడ్డాయి: గ్రాంట్ మొత్తం ఖర్చు రూ.168.88 లక్షలు, టెండర్లు టెండర్ షెడ్యూల్‌లను ఇ-మార్కెట్ ప్లేస్ అంటే https://tenders.telangana.gov.in నుండి 19.09.2025 నుండి సా॥ 4.00 గంటల వరకు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. టెండర్ల స్వీకరణకు చివరి తేదీ 23.09.2025 సా॥ 04.30 గంటలకు లేదా అంతకు ముందు మరిన్ని వివరాలుhttps://tenders.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్&బి) డివిజన్, కామారెడ్డి
DIPR.RO.No.8419-PP/CL/Advt/1/2025-26 , Dt: 20-09-2025

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం. 07/SE(R&B)/KNR/2025-26, తేదీ: 17-09-2025
1. "కరీంనగర్ జిల్లాలో కి.మీ 8/400 నుండి 13/400 వరకు కరీంనగర్ నుండి కామారెడ్డి రోడ్డును నాలుగు లేన్లుగా విస్తరించడం మరియు బలోపేతం చేయడం ద్వారా మెరుగుదలలు. ఉప పని: కరీంనగర్ జిల్లాలో కి.మీ 8/400 నుండి 13/400 వరకు కరీంనగర్ జిల్లాలో నాలుగు లేన్లుగా నాలుగు లేన్లుగా రోడ్డు భద్రతా జోక్యాలను అందించడం" అనే పనుల కోసం R&B శాఖలో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ కింద 85.00 లక్షల అంచనా మొత్తంతో ఆన్‌లైన్ టెండర్ ఆహ్వానించబడ్డాయి. 2. టెండరుదారుల షెడ్యూల్‌లను 18.09.2025 సా॥ 4.00 గంటల నుండి ఇ-మార్కెట్ ప్లేస్ అనగా https://tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. టెండర్ల స్వీకరణకు చివరి తేదీ 25.09.2025 లేదా అంతకు ముందు మ॥3.30 గంటల వరకు.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, (ఆర్&బి) సర్కిల్, కరీంనగర్
DIPR.RO.No.8413-PP/CL/Advt/1/2025-26 , Dt: 20-09-2025

సంపాదకీయం
editpage@suryaa.com

# ప్రపంచంలో తొలి ఏఐ మంత్రి - డియెల్లా

## ట్రంప్ లో మార్పు!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల భారత్ తో చూపుతున్న సాన్నిహిత్యం, ఆయన మాటలలో కనిపిస్తున్న అనుకూల ధోరణి అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైంది. సెప్టెంబర్ 18, 2025న యూకే ప్రధాని కియర్ స్టార్మర్‌తో కలిసి లండన్ సమీపంలోని చెకర్స్ వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన చేసిన వ్యాఖ్యలు భారత్‌తో సంబంధాలపై తన ఆలోచనలను స్పష్టంగా ప్రతిబింబించాయి. "నేను భారత్‌కు చాలా దగ్గరగా ఉన్నాను, మోదీకి చాలా దగ్గరగా ఉన్నాను," అన్న ఆయన మాటలు కేవలం రాజకీయ మర్యాద మాత్రమే కాదు, ఒక వ్యూహాత్మక మలుపు కూడా అని చెప్పవచ్చు.మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా ట్రంప్ స్వయంగా ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం, వ్యక్తిగత సంబంధాలకు ప్రాధాన్యం ఇస్తున్న సంకేతం. అంతర్జాతీయ రాజకీయాల్లో వ్యక్తిగత స్నేహాలు, నాయకుల మధ్య పరస్పర గౌరవం అనేక సందర్భాల్లో సంబంధాలను బలపరిచాయి. ట్రంప్-మోదీ బంధం కూడా అదే దిశలో ముందుకు సాగుతోంది. మోదీ ఇచ్చిన హృద్యమైన ప్రతిస్పందన, రెండు దేశాల మధ్య ఉన్న బంధానికి మరింత బలం చేకూర్చింది.

అయితే, ఈ సాన్నిహిత్యానికి విరుద్ధంగా వాణిజ్య రంగంలో ఒత్తిడి పెరుగుతూనే ఉంది. అమెరికా, భారత్‌పై టారిఫ్‌లను పెంచుతూ 50 శాతం వరకు సుంకాలు విధించడం, అదనంగా రష్యా చమురు కొనుగోలుపై 25 శాతం అదనపు సుంకం విధించడం ఇరుదేశాల మధ్య చర్చనీయాంశమైంది. భారత్ మాత్రం తన అవసరాలు, జాతీయ ప్రయోజనాలే ప్రాధాన్యం అని స్పష్టంగా ప్రకటిస్తోంది. ఇది ట్రంప్ వైఖరిని మరింత క్లిష్టం చేస్తోంది. ఒకవైపు స్నేహపూర్వక సందేశాలు, మరోవైపు ఆర్థిక ఒత్తిడి %-% ఈ ద్వంద్వ ధోరణి అమెరికా విధానాలలో సాధారణమైపోయిన లక్షణం అని విశ్లేషకులు చెబుతున్నారు.అంతర్జాతీయ రాజకీయాల్లో అమెరికా ప్రాధాన్యం తగ్గకుండా ఉండాలంటే, ఆసియాలో ఒక శక్తివంతమైన మిత్రదేశం అవసరం. చైనా ప్రభావం విస్తరించే ఈ సమయంలో, భారత్‌తో బలమైన బంధం అమెరికాకు వ్యూహాత్మకంగా తప్పనిసరి. ఈ నేపథ్యంలో ట్రంప్ భారత్‌పై అనుకూల వైఖరి ప్రదర్శించడం వెనుక ఉన్న కారణం స్పష్టంగా కనిపిస్తుంది. ఆయన మోదీని బహిరంగంగా ప్రశంసించడం, భారత్‌ను మంచి మిత్రదేశంగా పేర్కొనడం, ఈ వ్యూహాత్మక అవసరాలకు నిదర్శనమే. ఇక అమెరికాలో భారతీయుల పెరుగుతున్న ప్రాధాన్యం కూడా ట్రంప్ వైఖరిని ప్రభావితం చేస్తోంది. గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్, మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల వంటి వ్యక్తులు అమెరికా సాంకేతిక రంగాన్ని ముందుకు నడిపిస్తున్నారు. సిలికాన్ వ్యాలీ నుంచి వాల్‌స్ట్రీట్ వరకు భారతీయుల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. అమెరికాలో ఉన్న లక్షలాది భారతీయులు, వారి ఆర్థిక శక్తి, మేధస్సుబీ ఇవన్నీ కలిసి అమెరికా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ట్రంప్ కూడా ఈ వాస్తవాన్ని గ్రహించి, భారతీయుల కృషిని గౌరవించే ధోరణి అవలంబిస్తున్నారు.ఉక్రెయిన్ యుద్ధం, రష్యాపై ఆంక్షలు, చైనా విస్తరణ బీ ఈ అన్ని అంశాలు అమెరికాను భారత్‌కు దగ్గరగా నెడుతున్నాయి. ట్రంప్ మాట్లాడుతూ "చమురు ధర తగ్గిపోతే, పుతిన్‌కు యుద్ధాన్ని ఆపక తప్పదు" అని స్పష్టంగా చెప్పారు. రష్యా చమురు కొనుగోలు చేస్తున్న దేశాలపై ఆంక్షలు విధించడమే ఆయన వ్యూహం అని చెప్పారు. కానీ ఈ సందర్భంలో కూడా భారత్‌పై ఆయన మాటల్లో ఉన్న గౌరవం, భారత్‌ను పూర్తిగా వేరుచేయాలన్న ఉద్దేశం తనకు లేనని స్పష్టమవుతోంది.భారత్%-%పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల విషయంలో కూడా ట్రంప్ జోక్యం చేసుకున్నట్టు మళ్లీ ప్రస్తావించారు. "మేము భారత్, పాకిస్తాన్‌లను ఆపాం. అది పూర్తిగా వాణిజ్యం కోసం. మీరు మాతో వ్యాపారం చేయాలంటే ఒకరితో ఒకరు సఖ్యతగా ఉండాలి," అన్న ఆయన మాటలు, అమెరికా తన వాణిజ్య ప్రయోజనాలను దక్షిణాసియాలో శాంతికి అనుసంధానిస్తున్నట్టు సూచిస్తున్నాయి. భారత్ మాత్రం మూడోపక్ష జోక్యాన్ని ఖండిస్తూ, సమస్యలు నేరుగా పరిష్కరించుకోవడమే తన విధానమని ఎప్పుడూ చెప్పుకుంటూ వస్తోంది. అయినప్పటికీ, ట్రంప్ ఈ వ్యాఖ్యలు ఆయనకు భారత్-పాకిస్తాన్ మధ్య శాంతి అవసరమని అర్థమైందని చూపిస్తున్నాయి.

అమెరికా-భారత్ మధ్య ఉన్న సైనిక, భద్రతా బంధాలు కూడా ఈ దిశలో కీలకం. క్వాడ్ వంటి వేదికల్లో భారత్-అమెరికా సహకారం, ఇండో-పసిఫిక్ వ్యూహంలో భారత్ పాత్ర, ఆసియాలో శక్తిసామ్యాన్ని నిలబెట్టడంలో అమెరికా ప్రయత్నాలు - ఇవన్నీ రెండు దేశాలను మరింత దగ్గర చేస్తాయి. ట్రంప్ మాటల్లో కనిపిస్తున్న సాన్నిహిత్యం వెనుక ఈ భద్రతా ప్రయోజనాలు స్పష్టంగా ఉన్నాయి.ఇక మరో కోణం కూడా ఉంది. భారతీ-య మూలాలున్న అమెరికన్ ఓటర్ల సంఖ్య పెరుగుతున్నది. వీరు అమెరికా రాజకీయాల్లో మెల్లగా ప్రభావం చూపిస్తున్నారు. ట్రంప్ వంటి నాయకులు ఈ వాస్తవాన్ని కూడా గమనిస్తున్నారని చెప్పవచ్చు. అందువల్ల ఆయన భారత్‌పట్ల చూపుతున్న సాన్నిహిత్యం కేవలం దౌత్యానికి పరిమితం కాదు, అమెరికా లోపలి రాజకీయ లెక్కలతో కూడుకున్నదే. ట్రంప్ భార్య మెలానియాతో కలిసి యూకే పర్యటన ముగించుకుని అమెరికా బయలుదేరిన సందర్భంలో చేసిన ఈ వ్యాఖ్యలు, భవిష్యత్తులో అమెరికా%-%భారత్ సంబంధాలపై ఒక కొత్త దిశను సూచిస్తున్నాయి. వ్యక్తిగత స్నేహం, వ్యూహాత్మక ప్రయోజనం, ఆర్థిక సహకారం బీఈ మూడు అంశాల కలయికతో ట్రంప్ భారత్‌పట్ల చూపుతున్న అనుకూల ధోరణి మరింత బలపడనుంది.

భవిష్యత్తులో ఈ అనుకూల వైఖరి భారత్ సమాజం, వ్యాపార రంగాలు, విద్య, సాంకేతిక పరిశ్రమలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. రెండు దేశాల మధ్య అభివృద్ధి మరియు సహకార కార్యక్రమాలు, యువత, స్టార్టప్ సీక్మెంట్స్, సాంకేతిక వినియోగం %-% ఇవన్నీ గ్లోబల్ స్థాయిలో భారతీయ ప్రతిష్టను పెంచడం ద్వారా, అమెరికా%-%భారత్ బంధాన్ని మరింత లోతుగా పెంపొందించవచ్చు.అమెరికా టెక్నాలజీ, ఆర్థిక రంగాలపై భారతీయుల ముద్ర మరింత స్పష్టంగా మారుతున్న వేళ, ట్రంప్ వంటి నాయకులు భారత్‌ను మిత్రదేశంగా గుర్తించడం అనివార్యమవుతోంది. గ్లోబల్ వేదికలపై మోదీ నాయకత్వం ప్రతిష్టను పెంచుతుండగా, ట్రంప్ మాటల్లో ఉన్న ఆ గౌరవం, రెండు దేశాల బంధాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లే సంకేతమని చెప్పవచ్చు.అమెరికా పట్ల భారత్‌ను పూర్తిగా వేరుచేయకుండా, అవసరమైతే ఒత్తిడిని పెంచి మరింత వ్యాపార సంబంధాలను మద్దతు ఇవ్వడం. ఇది అమెరికా%-%భారత్ మధ్య లాంగ్-టర్మ్ వ్యాపార అవకాశాలపై దృష్టి పెట్టిన వ్యూహం. ట్రంప్ పాకిస్తాన్‌తో సంబంధించిన వ్యాఖ్యలలో కూడా, "మేము వారిని ఆపాం" అన్న మాట, వ్యూహాత్మక మిశ్రణ మరియు సమీకరణ విధానానికి సంకేతం. ఇది కేవలం భద్రతా విధానం మాత్రమే కాక, ఆర్థిక పరస్పర లాభాల కోసం మధ్యవర్తితనం అని అర్థం.

ఇక భారతీయ యువత, స్టార్టప్ వేదికలు, మరియు సాంకేతిక ఆవిష్కరణలపట్ల ట్రంప్ చూపుతున్న ఆసక్తి కూడా ప్రత్యేకంగా గమనించదగినది. అమెరికా-భారత్ టెక్నాలజీ భాగస్వామ్యం, ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కృత్రిమ మేధోశక్తి రంగాల్లో విస్తరించే అవకాశాలను సూచిస్తుంది. భారతీయ కంపెనీల నూతన ఆవిష్కరణలు, గ్లోబల్ మార్కెట్లలో వినియోగం, ట్రంప్ దృష్టిని ఆకర్షించడం సహజం.రాష్ట్రస్థాయి రాజకీయ ప్రభావం కూడా ప్రత్యేక అంశంగా మారింది. అమెరికాలో భారతీయ వంశజుల వ్యూహాత్మక ఓటు శక్తి పెరుగుతూ ఉంది. ఇది ట్రంప్-భారత్ బంధానికి కొత్త రాజకీయ కోణాన్ని జోడిస్తుంది. భారత్ అనుకూల వ్యూహం అనేది, అమెరికాలో ట్రంప్ రాజకీయ అవసరాలకు కూడా సేవ చేస్తోంది.

సమాజం మరియు సాంస్కృతిక పరంగా, ట్రంప్ భారతీయ సినిమాలు, క్రీడా ప్రతిభ, మరియు నాటకలపట్ల చూపుతున్న ఆసక్తి రెండు దేశాల మధ్య సాంస్కృతిక అనుసంధానాన్ని మరింత బలపరుస్తుంది. ఇది దీర్ఘ కాల పౌర సంబంధాలను మద్దతు ఇవ్వడం ద్వారా, వ్యూహాత్మక, ఆర్థిక, సాంకేతిక బంధాలకు పునాది వేస్తుంది.ఇక భవిష్యత్తు దృష్టిలో, ట్రంప్ భారత్‌పై చూపుతున్న అనుకూల ధోరణి గ్లోబల్ వేదికలలో భారత్ ప్రతిష్టను పెంచే అవకాశం ఉంది. గ్లోబల్ ఎకనామీ, సాంకేతిక పరిశ్రమలు, యువతా అవకాశాలు, మరియు రాజకీయ సహకారం %-% ఈ నాలుగు కోణాల కలయిక ద్వారా అమెరికా%-%భారత్ సంబంధం కొత్త శిఖరాలను చేరుకోగలదు. ఇది ఒక ప్రత్యేక, విస్తృత, మరియు వ్యూహాత్మక అనుకూలత, గతంలో కనిపించని విధంగా, భవిష్యత్తులో రెండు దేశాల మధ్య గ్లోబల్ ప్రభావాన్ని పెంచే అవకాశం కల్పిస్తుంది.ట్రంప్ వైఖరిలోని ఈ అనుకూల మార్పు కేవలం ఈ వ్యాఖ్యలతో ముగిసిపోదు. ఇది భవిష్యత్తులో అమెరికా%-%భారత్ సంబంధాలను మరింత లోతుగా మార్చే ప్రారంభం. అంతర్జాతీయ వేదికలపై రెండు దేశాలు పంచుకునే వ్యూహాత్మక లక్ష్యాలు, ఆర్థిక పరస్పర ఆధారాలు, వ్యక్తిగత స్నేహాలు బీఇవన్నీ కలిసి ఈ బంధాన్ని ఒక కొత్త శకానికి నడిపిస్తున్నాయి.

---

తేజస్వి
హైదరాబాద్

- అల్బేనియా కృత్రిమ మేథస్సుతో పనిచేసే తొలి డిజిటల్ మంత్రి 'డియెల్లా'ను ప్రవేశపెట్టింది
- హెచ్-1బీ వీసా ఫీజును $100,000కు పెంచిన ట్రంప్
- పోర్చుగల్ పాలస్తీన్‌ను అధికారికంగా గుర్తింపు
- చాబహార్ పోర్టుపై మినహాయింపులను రద్దు చేసిన అమెరికా
- నిషేధాల కారణంగా ఫండింగ్ పొందలేకపోతున్న జైష్-ఎ-మహ్మద్, పేరుమార్చి 'అల్-మురాబిటున్'గా మారింది

అల్బేనియా దేశం చారిత్రక నిర్ణయం తీసుకుని మంత్రివర్గంలో కృత్రిమ మేథస్సు (ఏఐ) ఆధారిత మంత్రిని నియమించింది. దీనికి పేరు 'డియెల్లా'. డియెల్లా ప్రధానంగా ప్రజా కొనుగోళ్లను పర్యవేక్షిస్తుంది. దీని ముఖ్య లక్ష్యం అవినీతి తగ్గించడం మరియు సొసైటీకి పారదర్శక విధానం అందించడం.

ప్రధానమంత్రి ఎడి రామా ఒక పార్టీ సమావేశంలో డియెల్లాను పరిచయం చేశారు. డియెల్లా మానవ రూపంలో లేదు కానీ ప్రజా సేవల్లో అనేక పనులు సులభంగా చేయగలదు. డిజిటల్ వేదిక అయిన 'ఇ-అల్బేనియా'లో డియెల్లా ఇప్పటికే 36,600కి పైగా ఫైళ్ళను చూసి, సుమారు 1,000 సర్వీసులు విజయవంతంగా నిర్వహిస్తోంది.ముఖ్యంగా, ప్రజా టెండర్లు సరళంగా మరియు పారదర్శకంగా కేటాయించడంలో డియెల్లా సహాయం చేస్తుంది. ఇది అల్బేనియాలో ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మక అడుగుగా చెప్పవచ్చు.

**హెచ్-1బీ వీసా ఫీజు పెంపు -ట్రంప్ నిర్ణయం**




హెచ్-1బీ వీసా దరఖాస్తుల ఫీజును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ తీసుకున్న కార్యనిర్వాహక ఉత్తర్వుపై ట్రంప్ సంతకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నిర్ణయాన్ని టెక్ కంపెనీలు వ్యతిరేకించవని నేను భావిస్తున్నాను.. వారు చాలా సంతోషిస్తారు అని నేను అనుకుంటున్నాను అన్నారు. ఇక మీదట అమెరికా వేదికగా పనిచేస్తున్న కంపెనీలు ఇతర దేశాల నిపుణులను విధుల్లో నియమించుకునేందుకు జారీ చేసే ఒక్కో వీసా మీద సంవత్సరానికి లక్ష డాలర్లు చెల్లించాల్సి ఉంది.టెక్ కంపెనీలకు ఇది కొత్త సవాలు. 'కంపెనీలు ఇప్పుడు స్థానిక నిపుణులపై ఎక్కువ ఆధారపడాలని, విదేశీ నిపుణులను తీసుకోవడం తగ్గించాలనిబీ దీని ఉద్దేశ్యం, అమెరికా పౌరుల ఉద్యోగాలను రక్షించడమని', అమెరికా కామర్స్ సెక్రటరీ హొవార్డ్ లుట్నిక్ చెప్పారు. ఇది ప్రధానంగా ఇండియా, చైనా వంటి దేశాలపై ప్రభావం చూపనుంది.

**కొత్త వివాదానికి తెరలేపిన సామ్ పిట్రోడా**



ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చీఫ్ సామ్ పిట్రోడా మరో వివాదానికి కారణమయ్యారు. ఇటీవల ఆయన పాకిస్తాన్ పర్యటనలో తనకు అక్కడ సొంత ఇంట్లో ఉన్నట్టే అనిపించిందని వ్యాఖ్యానించారు. ఈ మాటలు రాజకీయ చర్చలకు దారితీసాయి. బిజెపి పార్టీ, పాకిస్తాన్ విషయంలో కాంగ్రెస్ ఎప్పుడూ సానుకూల వైఖరే చూపిందని విమర్శించింది.

తాజాగా ఫారిన్ పాలసీపై మాట్లాడిన సామ్ పిట్రోడా, పాకిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్ వంటి పొరుగుదేశాలతో సంబంధాలను బలోపేతం చేయడంలో భారత్‌కు ముఖ్య ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ పర్యటనల్లో తన వ్యక్తిగత అనుభవాలను ఆయన పంచుకున్నారు. ""నేను పాకిస్తాన్‌లో వెళ్లాను. నిజంగా, అక్కడ సొంత ఇంట్లో ఉన్నట్టు అనిపించింది. బంగ్లాదేశ్, నేపాల్ లో కూడా అదే అనుభూతి వచ్చింది,"" అని ఆయన పేర్కొన్నారు.అయితే, ఉగ్రవాదం, హింస వంటి కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయని ఆయన అంగీకరించారు. సామ్ పిట్రోడా చేసిన పాకిస్తాన్ పొగుడే వ్యాఖ్యలను బిజెపి తీవ్రంగా ఖండించింది. కాంగ్రెస్ మొదటినుంచి పాకిస్తాన్ పట్ల సానుకూల వైఖరే అనుసరిస్తోందని బిజెపి ఆరోపించింది.

**పాలస్తీనాను అధికారికంగా గుర్తించిన పోర్చుగల్ :**



పోర్చుగల్ దేశం ఈ శనివారం (సెప్టెంబర్ 21) ప్యాలెస్టైన్ రాష్ట్రాన్ని అధికారికంగా గుర్తించింది. ఈ నిర్ణయం ఐక్యరాజ్యసభా సమావేశానికి ముందు వచ్చింది. ఆ సమావేశంలో ఇజరాయిల్-హమాస్ యుద్ధం ప్రధానంగా చర్చనీయాంశం అవుతుంది.పోర్చుగల్ ఈ నిర్ణయం తీసుకోవడంతో బ్రిటన్, కెనడా, ఫ్రాన్స్ వంటి దేశాలతో కలసి ప్యాలెస్టైన్‌ను గుర్తించే దేశాల జాబితాలో చేరింది. ప్రస్తుతం గాజా ప్రాంతంలో ఇజ్రాయిల్ భూగర్భ దాడులు కొనసాగుతున్నాయి.

బ్రిటన్ ప్రధాన మంత్రి కియర్ స్టార్మర్ కూడా త్వరలో ప్యాలెస్టైన్‌ను గుర్తించవచ్చు. ఆయన ప్రకటనను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పర్యటన తర్వాత చేయాలని నిర్ణయించారు. గాజా 'యుద్ధం ముగియకపోతే, సెప్టెంబర్లో ఐక్యరాజ్యసభా సమావేశంలో యూకే ప్యాలెస్టైన్‌ను గుర్తిస్తుందని',స్టార్మర్ చెప్పారు. జూలైలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమాన్యుయెల్ మాక్రోన్ కూడా సెప్టెంబర్‌లో ఫ్రాన్స్ ప్యాలెస్టైన్‌ను గుర్తిస్తుందని ప్రకటించారు. ఈ ప్రకటనతో ఇజ్రాయిల్ నాయకులలో అసంతృప్తి ఏర్పడింది.

**కరేబియాలో మాదక ద్రవ్యాల ఓడను పట్టుకున్న అమెరికా**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకారం, కరేబియన్ సముద్రంలో మరో మాదకద్రవ్యాల నౌకపై అమెరికా సైన్యం దాడి చేసింది. ఈ దాడిలో నౌకపై ఉన్న 3 మంది వ్యక్తులు మృతి చెందారు. సైన్యానికి అందిన రహస్య సమాచారం ప్రకారం, నౌక అవినీతి మాదకద్రవ్యాలు తరలిస్తూ,అమెరికాకు ప్రసిద్ధ మార్గం ద్వారా వెళ్తోంది.

"నా ఆదేశాల మేరకు యుద్ధమంత్రి ఆదేశంతో యు ఎస్ సౌత్ కాం పరిధిలో ఉన్న, మాదకద్రవ్యాలు తరలిస్తున్న ఓ నౌకపై కఠిన దాడి



జరిగింది." అని అమెరికా అధ్యక్షుడు చెప్పారు. ఈ ప్రకటన ద్వారా అమెరికా మాదకద్రవ్యాలపై తన కఠిన విధానాన్ని మళ్లీ ప్రదర్శించింది.ఇది ట్రంప్ అధ్యక్షతలో కొనసాగుతున్న మాదకద్రవ్యాల నిరోధ విధానంలో ఒక భాగం. గత కొన్ని వారాల్లో, అంతర్జాతీయ నీళ్లలో మాదకద్రవ్యాలు తరలిస్తున్న నౌకలపై అనేక దాడులు జరిగాయి.గత వారం, వెనెజుయెలా నుంచి అవినీతి మాదకద్రవ్యాలను తరలిస్తున్న మరో నౌకపై దాడి జరిగింది. ఇందులో 3 మంది మృతి చెందారు. గత నెలలో, వెనెజుయెలా ట్రెన్ డి అరాగువా గ్యాంగ్కి చెందిన నౌకపై దాడి చేసి 11 మందిని హతం చేశారు.

**తెలంగాణ-కజకిస్తాన్ మధ్య కీలక ఒప్పందం**



భారతదేశంలోని కజకిస్తాన్ రిపబ్లిక్ గౌరవ రాయబారి అజామత్ యెస్కారయేవ్ సెప్టెంబర్ 18, 19 తేదీలలో హైదరాబాద్‌కు అధికారిక పర్యటనకు వచ్చారు. వాణిజ్యం, పెట్టుబడి, ఆరోగ్య సంరక్షణ, విద్య, పునరుత్పాదక ఇంధనం, కనెక్టివిటీ రంగాలలో కజకిస్తాన్ రిపబ్లిక్-తెలంగాణ రాష్ట్రం మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో ఈ పర్యటన ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.

తన పర్యటన సందర్భంగా, తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మనురాజ్ భవన్‌లో ఆయన కలుకున్నారు. ఈ సమావేశంలో,తెలంగాణ-కజకిస్తాన్ మధ్య వాణిజ్యం, పెట్టుబడులలో జరుగుతున్న పరిణామాలను గవర్నర్ వివరించారు. కీలక రంగాలలో సహకారం కోసం ఉన్న అపారమైన అవకాశాలను ఆయన వివరించారు. అనంతరం హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్‌లోని కజకిస్తాన్ రిపబ్లిక్ గౌరవ కాన్సులేట్‌ను ఆయన సందర్శించారు. నగరంలోని ప్రముఖ సంస్థలు, కార్పొరేషన్ల ప్రతినిధులతో ఉన్నత స్థాయి సమావేశాలను నిర్వహించారు.

**చాబహార్ పోర్టుపై మినహాయింపుల రద్దు చేసిన అమెరికా**



చాబహార్ పోర్టుపై భారత్‌కు ఇచ్చిన మినహాయింపులను రద్దు చేయాలని అమెరికా నిర్ణయించింది. దాంతో భారత్‌కు ఆర్థికంగా, వ్యూహాత్మకంగా పెద్ద దెబ్బకానున్నది. ఈ పోర్టులో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా భారత్ ఇప్పటికే 85 మిలియన్ డాలర్లు (రూ.749కోట్లు) పెట్టుబడి పెట్టింది. దీన్ని రూ.120 మిలియన్ డాలర్లకు పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.చాబహార్ భారత్‌కు దగ్గరగా ఉన్న ఇరాన్ పోర్టు మాత్రమే కాదు..

అద్భుతమైన సముద్ర నౌకాశ్రయం కూడా. 2018లో ప్రభుత్వ యాజమాన్యంలోని ఇండియా పోర్ట్స్ గ్లోబల్ లిమిటెడ్ ద్వారా చాబహార్‌లోని షాహిద్ బెహెష్టి టెర్మినల్‌ను భారతదేశం ఆపరేషనల్ నియంత్రణలోకి తీసుకుంది. అప్పటి నుంచి పాకిస్తాన్‌ను దాటవేసి, ఆఫ్ఘనిస్తాన్, పశ్చిమాసియాకు వాణిజ్య మార్గాలను పెంచేందుకు భారత్ వ్యూహంలో ఈ ఓడరేవు కీలక భాగంగా మారింది. ఒమన్ గల్ఫ్‌లో ఉన్న ఈ ఓడరేవు ప్రాంతీయ వాణిజ్యాన్ని సులభతరం చేయడమే కాకుండా.. ఆఫ్ఘనిస్తాన్‌కు మానవతా సహాయం అందించడానికి కీలకమైన మార్గంగా కూడా పనిచేస్తుంది. మినహాయింపు రద్దు చేయడం వల్ల చాబహార్ పోర్టుకు సంబంధించిన పెట్టుబడులు, పరికరాల సరఫరా, రైలు ప్రాజెక్టులు, ఆర్థిక లావాదేవీలు వంటి అన్ని కార్యకలాపాలపై అమెరికా ఆంక్షలు విధించవచ్చని నిపుణులు భావిస్తున్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధికి పరికరాలను తీసుకురావడం మరింత భారంతోపాటు సంక్లిష్టంగా మారుతుంది.

**జైష్-ఎ-మహ్మద్ కొత్త పేరు 'అల్-మురాబిటున్'**

పాకిస్తాన్‌లో నిషేధిత ఉగ్రవాద సంస్థ జైష్-ఎ-మహ్మద్ ఇప్పుడు 'అల్-మురాబిటున్' పేరుతో కార్యకలాపాలు కొనసాగించనుంది అని ఇంటెలిజెన్స్ మూలాలు తెలిపాయి. ఈ కొత్త పేరును రాబోయే వారంలో యూసుఫ్ అజహర్ %-% వ్యవస్థాపక మసూద్ అజహర్ సోదరుడి %-% జ్ఞాపక సభలో ఉపయోగించనున్నారు.సమాచారం ప్రకారం, ఈ గ్రూప్ జైష్-ఎ-మహ్మద్ పేరుతో ఉన్నప్పటికీ, ఆర్థిక నిషేధాల కారణంగా ఫండింగ్ పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. 2001లో భారత పార్లమెంట్‌పై



దాడి, 26/11 ముంబై దాడులు, జమ్మూ-కశ్మీర్‌లోని ఉరి, పుల్వామా ఆర్మీ హద్దుల్లో దాడులకు బాధ్యులైన ఈ గ్రూప్, కొత్త పేరును పాకిస్తాన్‌లోని కార్యకలాపాల కోసం మాత్రమే ఉపయోగించనుంది.జూలైలో ఎఫ్ ఏ టి ఎఫ్ ఒక నివేదికలో ఈ గ్రూప్ ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను వెల్లడించింది. ఈ వివరాల ప్రకారం, జైష్ ఇప్పుడు డిజిటల్ పేమెంట్స్ ద్వారా తన ఫండింగ్ ను మళ్లీ ఏర్పాటుచేస్తోంది. ఈ ఫండింగ్ ద్వారా 300 పైగా మర్కజ్‌లు (హబ్‌లు, శిక్షణ కేంద్రాలు) ఏర్పాటు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. డిజిటల్ వాలెట్‌ల ద్వారా ఫండింగ్ చేయడం వల్ల పాకిస్తాన్ అధికారికంగా బ్యాంక్ మార్గంలో ఫండింగ్ కోల్పోయిందని చెప్పొచ్చు, కానీ జైష్ ఇంకా డబ్బు పొందుతుంది.

**అఫ్ఘానిస్తాన్‌లోని బాగ్రామ్ ఎయిర్‌బేస్ విషయంలో ట్రంప్‌కు ఎదురుదెబ్బ**



అఫ్ఘానిస్తాన్‌లోని బాగ్రామ్ ఎయిర్‌బేస్‌ను తిరిగి తీసుకోవాలన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పిలుపును అఫ్ఘానిస్తాన్ తిరస్కరించింది. తమ దేశంలో అమెరికా సైనిక స్థావరం ఏర్పాటుకు అనుమతించబోమని అఫ్ఘానిస్తాన్ విదేశాంగ శాఖ అధికారి స్పష్టం చేశారు.గురువారం నాడు(సెప్టెంబర్ 18 ) ట్రంప్ మాట్లాడుతూ, చైనాకు వ్యూహాత్మకంగా దగ్గరగా ఉన్నందున బాగ్రామ్ ఎయిర్‌బేస్‌ను తిరిగి పొందడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. దీనిపై అఫ్ఘానిస్తాన్ విదేశాంగ శాఖ అధికారి జాకిర్ జలాల్ సోషల్ మీడియాలో స్పందించారు. "అమెరికా సైనిక ఉనికి లేకుండానే అఫ్ఘానిస్తాన్, అమెరికా ఒకరితో ఒకరు చర్చలు జరపాలి" అని ఆయన పేర్కొన్నారు. పరస్పర గౌరవం, ఉమ్మడి ప్రయోజనాల ఆధారంగా వాషింగ్టన్‌తో రాజకీయ, ఆర్థిక సంబంధాలను కొనసాగించడానికి కాబూల్ సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.

దాదాపు రెండు దశాబ్దాల పాటు అమెరికా సైనిక కార్యకలాపాలకు బాగ్రామ్ ఎయిర్‌బేస్ కేంద్రంగా ఉంది. 2021లో అమెరికా దళాలు వెనక్కి వెళ్ళిన తర్వాత, అఫ్ఘాన్ ప్రభుత్వం పతనమవడంతో తాలిబాన్‌లు ఈ స్థావరాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్నారు.

**టిక్ టాక్ విషయంలో అమెరికా చైనా మధ్య గందరగోళం**




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరియు చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ మధ్య ఇటీవల జరిగిన ఫోన్ కాల్, టిక్‌టాక్ డీల్ గురించి అస్పష్టతను సృష్టించింది. ట్రంప్ ఈ డీల్ పూర్తయిందని చెబుతుండగా, చైనా వైపు నుంచి స్పష్టత లేదు.

శుక్రవారం ఇద్దరు నాయకుల మధ్య జరిగిన ఈ సంభాషణలో, టిక్‌టాక్ అమ్మకం గురించి ఎలాంటి నిర్దిష్ట ప్రకటన వెలువడలేదు. కాల్ తర్వాత ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో "ఇది చాలా మంచి విషయం ... టిక్‌టాక్ అప్రూవల్‌కు అభినందనలు" అని పోస్ట్ చేశారు.అయితే, బీజింగ్‌కు చెందిన జిన్హువా న్యూస్ ఏజెన్సీ నివేదిక ప్రకారం, జి జిన్‌పింగ్ "చైనా వైఖరి స్పష్టంగా ఉందని, వ్యాపార సంస్థల ఇష్టాన్ని గౌరవిస్తుందని" చెప్పారు. చైనా చట్టాలు, నిబంధనలకు అనుగుణంగా చర్చలు జరపాలని జిన్‌పింగ్ సూచించారు.

నిపుణులు కూడా ఈ డీల్ ఇంకా పూర్తి కాలేదని అంచనా వేస్తున్నారు. ట్రంప్ తరచుగా వివరాలు ఇంకా మిగిలి ఉన్న డీల్స్‌ను ప్రకటిస్తారని, ఇది కూడా అలాంటిదేనని సెంటర్ ఫర్ ఏ న్యూ అమెరికన్ సెక్యూరిటీకు చెందిన రాచెల్ జింబా అన్నారు. ఏది ఏమైనా, ఈ ఇద్దరు నాయకులు మాట్లాడుకోవడం ఇరు దేశాల మధ్య సంబంధాలు మెరుగుపడటానికి సంకేతమని నిపుణులు అభిప్రాయపడ్డారు.

---

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.




# హైదరాబాద్ ప్రపంచంలోనే తొలి ఇన్నోవేటర్స్-జర్నలిస్ట్ షోకేస్‌కు ఆతిథ్యం

తెలంగాణ ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీ సుందీప్ కుమార్ మక్కతో కలిసి సీవీ2ప్రెస్ అనే వినూత్న కార్యక్రమ పోస్టర్‌ను హైదరాబాద్‌లో ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 27, 2025 న ట్రైడెంట్ హోటల్‌లో జరుగుతుంది. ఇక్కడ ఇన్నోవేటర్లు ప్రత్యక్షంగా మీడియాతో తమ కథలు పంచుకునేందుకు అవకాశం లభిస్తుంది. ఇది ప్రపంచంలోనే మొదటి ఇలాంటి కార్యక్రమంగా నిలిచింది.శ్రీధర్ బాబు స్టార్టప్స్, స్కేల్-అప్స్‌లకు మీడియా ద్వారా తమ కథలను ప్రపంచంతో పంచుకోవాలని ఆహ్వానించారు. వ్యాపారాలు సాధారణంగా పెట్టుబడిదారులపై దృష్టి పెడుతుంటే, మీడియా ద్వారా కనిపించడం విశ్వసనీయత, గుర్తింపు పెంచుతుందని తెలిపారు. "ప్రతి ఆవిష్కరణకు కథ అవసరం. ఒక వ్యాసం వ్యాపారాన్ని ఎక్కడికైనా తీసుకెళ్లగలదు," అని మంత్రి పేర్కొన్నారు. ఆయన తన గ్రామం ధవ్వాడలో డిజిటల్ డిజిటల్ సాక్షరత ఉద్యమం వల్ల 100% డిజిటల్ గ్రామంగా మారిన ఘటనను గుర్తుచేశారు.సివి2ప్రెస్‌లో 100కి పైగా ఐటి జర్నలిస్టులు, భారతదేశంలోని టెక్నాలజీ, స్టార్టప్, ఇన్నోవేషన్‌ను కవర్ చేసే నిపుణులు పాల్గొంటారు. వారికి 100 ఎంపిక చేసిన కొత్త ఆవిష్కరణల కథలను ప్రత్యక్షంగా వినే అవకాశం ఉంటుంది. ఇన్నోవేటర్లు తమ కథలు కేవలం అంతర్గత సమావేశాల్లో కాకుండా, జాతీయ స్థాయిలో ప్రచురించబడి, ప్రేక్షకుల చేరేలా చేస్తారు.డబ్ల్యూబీఐటీకు ప్రతినిధి సుందీప్ కుమార్ మక్క ఈ కార్యక్రమం ఒక ఉద్యమంలా ఉందని, ఒక మంచి కథ స్టార్టప్‌ను వేగంగా



మార్చగలదని తెలిపారు. "మీడియా, ఇన్నోవేటర్లు ఇద్దరూ ఈ చరిత్రాత్మక కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని ఆహ్వానం ఇస్తున్నాం," అని పేర్కొన్నారు.

## జైన ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రవేశాలు ప్రారంభం

JAIN INTERNATIONAL RESIDENTIAL SCHOOL

జైన ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ ), బెంగళూరులో ఉన్న ప్రముఖ నివాస పాఠశాలలో 2026-27 విద్యాసంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రకటించింది. 1999లో స్థాపించబడిన ఈ పాఠశాల, సీబీఎస్ఈ, కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ (ఐజీసీఎస్ఇ - ఎ లెవల్స్) మరియు ఐబి డిప్లొమా ప్రోగ్రామ్ వంటి మూడు విభిన్న బోర్డులలో విద్యనందిస్తోంది. ఆధునిక భవనాలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం, మరియు 350 ఎకరాల విశాలమైన క్యాంపస్‌లో విద్యార్థులకు సమగ్ర అభివృద్ధికి అనుకూల వాతావరణాన్ని కల్పిస్తోంది.పాఠశాల విద్యను క్లాస్‌రూమ్‌కి పరిమితం చేయదు. అనుభవాత్మక విద్య, నాయకత్వ నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై ఎక్కువగా దృష్టి పెట్టుతుంది. విద్యార్థుల వ్యక్తిగత మార్గదర్శకత్వం, డిజిటల్ లెర్నింగ్ టూల్స్, మరియు వివిధ సహపాఠ్య కార్యక్రమాల ద్వారా తమ ప్రతిభను మెరుగుపర్చుకుంటారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాలలో ప్రవేశాలు పొందిన పూర్వ విద్యార్థులు ప్రతిభతో తమ పాదముద్ర వేయగా, చైర్మన్ డా. చెన్‌రాజ్ రాయ్‌చంద్ పాఠశాల దృష్టిని "సమాజానికి సేవ చేసే గ్లోబల్ సిటిజన్లను తీర్చిదిద్దడం"గా పేర్కొన్నారు. ప్రవేశాలకు సంబంధించి దరఖాస్తు కోసం పాఠశాల వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

## మార్కోలైన్స్‌కు మలాడ్ ప్రాజెక్టుకు రూ.3.51 కోట్ల ఆర్డర్

హైవే నిర్వహణలో ప్రావీణ్యం కలిగిన మార్కోలైన్స్ పేవ్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్‌కు ముంబై మలాడ్‌లో భూమి గోతుల పనుల కోసం ఎన్సీసీ లిమిటెడ్ నుండి రూ.3.51 కోట్ల ఆర్డర్ లభించింది. ప్రస్తుతం కంపెనీ వద్ద రూ.400 కోట్లకు పైగా నిష్పాదించాల్సిన ఆర్డర్లు ఉన్నాయి. ఇటీవలే ఆంధ్రప్రదేశ్‌లో పనుల కోసం ట్రాన్స్ మెటలైట్ నుండి రూ.100 కోట్ల ఆర్డర్‌ను కూడా పొందింది. కంపెనీ ప్రోత్సాహకర ఆర్డర్ బుక్, లాభాలు మరియు ఆదాయ వృద్ధి ద్వారా ప్రగతి చూపిస్తోంది. వ్యవస్థాపకుడు సంజయ్ పాటిల్ ప్రకారం, ప్రభుత్వం మద్దతుతో మౌలిక వసతుల రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్నదని, తద్వారా తమ సేవలపై వినియోగదారుల విశ్వాసం పెరుగుతోందని తెలిపారు. ఎన్ఎస్ఇలో లిస్టింగ్ కోసం దరఖాస్తు చేసిన కంపెనీ, మార్కోలైన్స్ ఇన్‌ఫ్రా విలీనంతో దేశంలో అతిపెద్ద హైవే నిర్వహణ సంస్థగా మారనుంది.

## అపోలో హాస్పిటల్స్‌కు 42 ఏళ్లు - ఆరోగ్య విజయ గాథ




అపోలో హాస్పిటల్స్ తమ 42వ వార్షికోత్సవాన్ని 200 మిలియన్ల జీవితాలను ప్రభావితం చేసిన ఘనతతో జరుపుకుంది. దేశంలో 19,000 పిన్‌కోడ్లు, 185 దేశాలలో విశ్వాసాన్ని పొందిన అపోలో, 51 లక్షల శస్త్రచికిత్సలు, 27,000 అవయవ మార్పిడులు, 22,000 రోబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించింది. అపోలో 24/7 డిజిటల్ హెల్త్ ద్వారా 4 కోట్ల మందికి పైగా భారతీయులు సేవలందుకున్నారు. అపోలో ఫౌండేషన్ సామాజిక కార్యక్రమాల ద్వారా 19 లక్షల మంది బలహీన వర్గాలవారికి మానవీయతను చాటింది. భారతీ-య ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడంలో, ఆరోగ్య సంస్కరణలు తీసుకురావడంలో అపోలో కీలక పాత్ర పోషించింది. డాక్టర్ ప్రతాప్ సి. రెడ్డి నేతృత్వంలో ప్రారంభమైన ఈ ప్రయాణం, కేవలం ఆసుపత్రిని కాదు, ఒక ఆరోగ్య ఉద్యమాన్ని పుట్టించింది. డిజిటల్ ఆరోగ్యం, రోబోటిక్స్, ఏఐ ఆధారిత చికిత్సలతో, నూతన వైద్య సాంకేతికతను అందించడంలో అపోలో ముందంజలో ఉంది.

## నవరాత్రి స్పెషల్ ఆఫర్లతో యామహా కొత్త ప్రయాణ ఆహ్వానం




తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లో నవరాత్రి పండుగను పురస్కరించుకొని, ఇండియా యామహా మోటార్ ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. రెండు రాష్ట్రాల్లోని వినియోగదారుల కోసం జీఎస్టీ రాయితీలు, బీమా లాభాలు మరియు క్యాష్‌బ్యాక్ ఆఫర్లను అందిస్తోంది. ప్రత్యేకంగా, ఆర్15 వి4పై రూ.15,734 వరకు జీఎస్టీ లాభం, ఎంటీ-15పై రూ.14,964 వరకు, ఎఫ్ జెడ్-ఎస్ పై హైబ్రిడ్‌పై రూ.12,031 వరకు, ఫాసినో 125 హైబ్రిడ్‌పై రూ.8,509 వరకు మరియు రేజెడ్ఆర్ 125పై పై రూ.7,759 వరకు జీఎస్టీ లాభాలతో పాటు బీమా ప్రయోజనాలు కూడా కలవు. యామహా యొక్క ప్రీమియం మోటార్‌సైకిళ్లు మరియు స్కూటర్ల శ్రేణి నవరాత్రి ఆనందాన్ని మరింత పెంచుతుంది. సమీపంలోని యామహా డీలర్‌షిప్‌కి వెళ్లి ఈ పండుగ ఆఫర్లను వినియోగించుకోండి.

## రూ.5,400 కోట్లకు బజాజ్ ఫిన్సర్వ్ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్

బజాజ్ ఫిన్సర్వ్ ఎఎంసీ యొక్క ప్రథమ ఆక్విటీ స్కీమ్ అయిన ఫ్లెక్సీ క్యాప్ ఫండ్, రెండు సంవత్సరాల్లోనే రూ.5,410.04 కోట్ల ఆస్తుల నిర్వహణ విలువ (ఓయుఎం) సాధించింది. 2023 ఆగస్టులో ప్రారంభమైన ఈ ఫండ్, టెక్నాలజీ, జనసంఖ్య మార్పులు, పర్యావరణం, సామాజిక పరిణామాలు వంటి దీర్ఘకాలిక మేగాట్రెండ్లపై ఆధారపడి పెట్టుబడులు పెట్టడం ద్వారా 2,52,388 ఫోలియోలతో వేగంగా ఎదిగింది. రెగ్యులర్ ప్లాన్‌లో 19.19% మరియు డైరెక్ట్ ప్లాన్‌లో 20.91% వార్షిక వృద్ధి రేటు సాధించిన ఈ ఫండ్, బ్యాంకింగ్, ఫైనాన్స్, ఫార్మా, ఐటీ, రీటైల్ తదితర రంగాల్లో 81 షేర్లలో పెట్టుబడులు పెట్టింది. సంస్థ "ఇన్క్యూబ్" మోడల్ ద్వారా సమాచారం, గణాంకాలు, ప్రవర్తనా విశ్లేషణల ఆధారంగా స్టాక్ ఎంపిక చేస్తోంది. ఫండ్ విజయానికి ఇది కారణమని నిర్వాహకులు పేర్కొన్నారు. బజాజ్ ఫిన్సర్వ్ ప్రస్తుతం 17 యాక్టివ్ ఫండ్స్‌తో విస్తృత పెట్టుబడి అవకాశాలు అందిస్తోంది.

## ఓప్పో ఫెస్టివల్ సేల్‌లో రూ.10 లక్షల మెగా బహుమతి




నవరాత్రి నుండి దీపావళి వరకు, ఓప్పో ఇండియా "పే 0, వర్రీ 0, విన్ ₹10 లక్షలు" పేరుతో భారీ పండుగ ఆఫర్లను ప్రారంభించింది. ఎఫ్ 31, రెనో14 సిరీస్‌లపై జీరో డౌన్ పేమెంట్, వడ్డీ లేని ఈఎంఐలు, ఎక్స్ఛేంజ్ బోనస్ లభిస్తాయి. ఎ5 సిరీస్‌పై కూడా ఇదే విధంగా ప్రత్యేక డీల్స్ ఉన్నాయి. సెప్టెంబర్ 19 నుండి అక్టోబర్ 31, 2025 వరకు ఓప్పో స్టోర్లు, ఈ-స్టోర్, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్‌లో ఈ ఆఫర్లు అందుబాటులో ఉన్నాయి. 'నా ఓప్పో దీపావళి రాఫెల్' ద్వారా కస్టమర్లు రూ.10 లక్షలు, రూ.1 లక్షలు నగదు బహుమతులు లేదా ఓప్పో ఫోన్లు, ఎన్‌కో బడ్స్ గెలుచుకునే అవకాశం ఉంది. ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ (సెప్టెంబర్ 22 %-% అక్టోబర్ 2) సందర్భంగా కె సిరీస్, ఎన్‌కో బడ్స్3 ప్రో, ప్యాడ్ ఎస్ఈ పై ప్రత్యేక డీల్స్ ఉన్నాయి. వినియోగదారుల విశ్వాసానికి కృతజ్ఞతగా, ఓప్పో అధునాతన టెక్నాలజీ, గణనీయమైన బహుమతులతో ఈ పండుగ సేల్‌ను మరింత ప్రత్యేకంగా మార్చింది.

## ధోనీ సంతకం కలిగిన ప్లాటినం బ్రేస్‌లెట్ తో ప్రత్యేకమైన అవకాశం



ఈ పండుగ సీజన్‌లో, మెన్ ఆఫ్ ప్లాటినం "ఎంఎస్ ధోనీ సిగ్నేచర్ ఎడిషన్" పేరిట కొత్త జ్యువెలరీ కలెక్షన్‌ను ప్రవేశపెట్టింది. 95% శుద్ధి కలిగిన ప్లాటినంతో తయారు చేసిన ఈ బ్రేస్‌లెట్లు ధోనీ గుణాలు అయిన స్థిరత్వం, నిశ్శబ్ద ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించగా, ప్రతి డిజైన్‌పై అతని సంతకం ఉంటుంది.

గ్రిడ్, మోమెంటం, బోల్డ్ లింక్స్, హార్మనీ వంటి డిజైన్లు వాటి లోతైన భావాలను ప్రతినిధిత్వం చేస్తాయి. సెప్టెంబర్ 18 నుండి నవంబర్ 16, 2025 వరకు కొనుగోలు చేసిన కస్టమర్లు ముంబైలో జరగబోయే ధోనీతో ప్రత్యేక మీట్ అండ్ గ్రీట్ గెలుచుకునే అవకాశాన్ని పొందగలరు.

ఈ కలెక్షన్ జ్యువెలరీ కేవలం ఆభరణం కాదు, అది వ్యక్తిగత విలువల ప్రతిబింబంగా రూపొందించబడింది.మెన్ ఆఫ్ ప్లాటినం ఎంఎస్ ధోని సిగ్నేచర్ ఎడిషన్ కలెక్షన్ భారతదేశంలోని ప్రముఖ జ్యువెలరీ రిటైల్ దుకాణాలలో లభిస్తుంది.

# ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ భారతీయ సహకారం

హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ మరియు భారత పారాలింపిక్ కమిటీ కలిసి 2025లో జరుగనున్న భారతీయుల ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌ను నిర్వహించనున్నాయి. ఈటువంటి గొప్ప కార్యక్రమం భారతదేశంలో మొదటిసారిగా జరగబోతోంది. 100 కంటే ఎక్కువ దేశాల నుంచి 1000కి పైగా పారా అథ్లెట్లు 186 మెడల్ ఈవెంట్లలో పోటీ పడ్డారు. సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 5 వరకు జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఈ ప్రతిష్ఠాత్మక పోటీ నిర్వహించబడుతుంది.

హ్యుందాయ్ మోటార్ ఇండియా యొక్క 'సమర్థ్' కార్యక్రమం ద్వారా భారత పారా అథ్లెట్లను ప్రోత్సహిస్తూ, అథ్లెట్లు తమ ప్రతిభను ప్రపంచమంతటా తేలికగా ప్రదర్శించుకునేందుకు అవసరమైన మద్దతును అందించడం లక్ష్యం. కంపెనీ ఈ కార్యక్రమంతో సమానత్వం, సమాజంలో భాగస్వామ్యం అనే అంశాలను ప్రాధాన్యం ఇస్తోంది. పారాలింపిక్ కమిటీ అధ్యక్షుడు దేవేంద్ర ఝాఝారియా మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం భారతదేశ పారా క్రీడల అభివృద్ధికి కొత్త దశను తెస్తుందని, అథ్లెట్లకు అవసరమైన మద్దతును అందించి వారి సామర్థ్యాన్ని ప్రపంచానికి తె లి య జే స్తుం ద ని పేర్కొన్నారు. హ్యుందాయ్ మోటార్ ఇండియా సమర్థ్ పారా-స్పోర్ట్స్ ప్రోగ్రాం ద్వారా 26 పారా అథ్లెట్లకు శిక్షణ మరియు మద్దతు అందిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా ప్యారిస్ పరాలింపిక్స్ 2024కి 7 అథ్లెట్లు అర్హత సాధించగా, వారిలో ఇద్దరు మెడల్స్ సాధించారు. ఇప్పటి వరకు సమర్థ్ కార్యక్రమం ద్వారా 60కి పైగా అంతర్జాతీయ మరియు 40కి పైగా జాతీయ మెడల్స్ గెలుచుకున్న అథ్లెట్లు భారత పారా క్రీడలలో మంచి పేరు పొందారు.




ఈ ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ భారతదేశం అంతర్జాతీయ క్రీడా మైదానంలో తన ప్రతిష్ఠను పెంచుతూ, సమాన అవకాశాల ప్రపంచాన్ని నిర్మించేందుకు కీలకంగా భావిస్తున్నారు. ఈ పోటీ ద్వారా యువ పారా అథ్లెట్లకు స్ఫూర్తి కలిగించి వారి స్వప్నాలను చేరుకోవడానికి దారి తీస్తుంది. హ్యుందాయ్ మోటార్ ఇండియా దీనిలో భాగస్వామ్యమవుతూ, భారతదేశ పారా క్రీడల అభివృద్ధికి మరియు సమాజంలో సద్వ్యవహారానికి నిరంతర మద్దతు అందిస్తోంది.

# భారత్‌లో అత్యంత భద్రమైన అల్ట్రోజ్ హ్యాచ్బ్యాక్ కార్



టాటా మోటార్స్ విడుదల చేసిన ఆల్-న్యూ అల్ట్రోజ్ హ్యాచ్బ్యాక్ భారత్ న్సీఏపీ పరీక్షలో 5-స్టార్ రేటింగ్ సాధించింది. ఇది పెట్రోల్, డీజిల్, సి ఎన్ జీ పవర్‌ట్రెయిన్లలో ఈ రేటింగ్ పొందిన ఏకైక కారుగా నిలిచింది. ఇందులో 29.65/32 అడల్ట్ ఓక్యుపెంట్ ప్రొటెక్షన్, 44.9/49 చైల్డ్ ఓక్యుపెంట్ ప్రొటెక్షన్ స్కోర్లు ఉన్నాయి. 2020లో గ్లోబల్ న్సీఏపీ నుంచి కూడా 5-స్టార్ రేటింగ్ సాధించిన ఈ మోడల్ భారత్‌లో అత్యంత భద్రమైన హ్యాచ్బ్యాక్‌గా గుర్తింపు పొందింది.

అల్ట్రోజ్‌ఆల్ఫా ఆర్కిటెక్చర్ ఆధారంగా నిర్మించబడింది. ఇది డైమండ్ స్ట్రాంగ్త్ సేఫ్టీ షీల్డ్ కలిగి ఉండటం వల్ల వాహనం మరింత బలంగా ఉంటుంది.

ఈ కారులో ఆరు ఎయిర్‌బ్యాగ్లు, ఎలక్ట్రానిక్ స్టాబిలిటీ ప్రోగ్రామ్, ఐఎస్ఓఫిక్స్ చైల్డ్ సీట్ రెస్ట్రెయింట్లు మొదలైన అనేక ఆధునిక సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. 360ళీ హెచ్‌డీ సర్వౌండ్ వ్యూ కెమెరా, బ్లైండ్ వ్యూ మానిటర్ వంటి టెక్నాలజీలు కూడా భద్రతను పెంచుతున్నాయి.

అల్ట్రోజ్ కేబిన్‌లో డిజిటల్ టెక్నాలజీతో పాటు 10.25 అంగుళాల హార్మన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, డిజిటల్ హెచ్‌డీ క్లస్టర్, వైర్‌లెస్ ఆండ్రాయిడ్ ఆటో, యాపిల్ కార్‌ప్లే, వైర్‌లెస్ ఛార్జింగ్ వంటి సౌకర్యాలు ఉన్నాయి. కంఫర్ట్ కోసం సాఫ్ట్-టచ్ మెటీరియల్స్, అంబియంట్ లైటింగ్, సౌకర్యవంతమైన రియర్ సీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కారులో వినూత్న ఐఆర్ఎ కనెక్టెడ్ కార్ టెక్నాలజీ కూడా అందుబాటులో ఉంది.

పవర్‌ట్రెయిన్ వైవిధ్యంగా, ఇది భారతదేశంలో ఏకైక ప్రీమియం హ్యాచ్బ్యాక్‌గా పెట్రోల్, డీజిల్ మరియు ట్విన్-సిలిండర్ ఐసిఎన్జి ఎంపికలతో వస్తోంది. మాన్యువల్, డ్యూయల్ క్లచ్ ఆటోమేటిక్, ఆటోమేటిక్ మెషిన్ ట్రాన్స్‌మిషన్ వంటి వేరే వేరే ట్రాన్స్‌మిషన్ ఎంపికలు కూడా అందుబాటులో ఉన్నాయి. ఈ కారణంగా, అల్ట్రోజ్ విభిన్న అవసరాలకు సరిపోయే భద్రమైన, వెర్సటైల్, ప్రీమియం కారుగా నిలిచింది.

# సెన్నహైజర్ దీపావళి ఆఫర్లు - ఆమేజాన్ సేల్‌లో శ్రవణానందానికి శ్రేష్ఠ అవకాశం

ప్రపంచ ప్రఖ్యాత ఆడియో బ్రాండ్ అయిన సెన్నహైజర్, 2025 సెప్టెంబర్ 23 నుంచి ప్రారంభమయ్యే ఆమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ సందర్భంగా ప్రత్యేక డిస్కౌంట్‌లను ప్రకటించింది.

ప్రీమియం ఆడియో ఉత్పత్తులపై ఆకర్షణీయమైన ధరలతో పాటు, ఎటువంటి అదనపు వడ్డీ లేకుండా ఈఎంఐ సౌకర్యం, మరియు ఎంపిక బ్యాంక్ కార్డులపై అదనపు తగ్గింపులు లభ్యమవుతున్నాయి.వీటిలో ప్రముఖంగా ఉన్న ప్రొఫైల్ వైర్లెస్ మైక్రోఫోన్ సెట్, వీడియో గ్రాఫర్లు మరియు కంటెంట్ క్రియేటర్లకు సరిపోయేలా రూపొందించబడింది.

ఇందులో రెండు మైక్రోఫోన్లు, రిసీవర్ మరియు



చార్జింగ్ బార్‌తో కూడిన కంప్లీట్ సెట్ లభిస్తుంది. దీని ధర ప్రస్తుతం రూ.24,990కు తగ్గించబడింది. అలాగే, ప్రొఫైల్ యూఎస్బీ మైక్రోఫోన్ రూ.10,090కు లభ్యం అవుతోంది. మరోవైపు, మొమెంటం 4 వైర్లెస్ హెడ్‌ఫోన్లు అత్యుత్తమ ధ్వని నాణ్యత, యాక్టివ్ నాయిస్ క్యాన్సిలేషన్, మరియు 60 గంటల బ్యాటరీ సామర్థ్యంతో అందుబాటులో ఉన్నాయి. ఇవి ఇప్పుడు రూ.20,990కే అందుబాటులో ఉన్నాయి. మొమెంటం ట్రూ వైర్లెస్ 4 ఇయర్‌ఫోన్లు కూడా అధిక నాణ్యత గల శ్రవణ అనుభూతి కోసం ప్రత్యేకంగా రూపొందించబడి, రూ.16,990 ధరకు లభించనున్నాయి.

ప్రొఫెషనల్ ఆడియో కోసం హెచ్‌డి 25 ప్లస్ హెడ్‌ఫోన్లు డీజేలు మరియు వీడియో జర్నలిస్టులకు అనువుగా ఉంటాయి.

ఇవి శక్తివంతమైన శబ్ద నిరోధకత, తక్కువ బరువు మరియు మంచి బలముతో ఉన్నాయి. ప్రస్తుతం వీటి ధర రూ.13,990. ఈ ఫెస్టివల్ సేల్‌లో సెన్నహైజర్ ఉత్పత్తులతో మీ శ్రవణ అనుభూతిని మరింత మెరుగుపరచండి.

# విజ్ఞాపన నైతికతకు నూతన నాయకత్వం, ఏఎస్సీఐకు 40 ఏళ్ల

ఆడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఏఎస్సీఐ) 40వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, పిడిలైట్ ఇండస్ట్రీస్ ఎండి సుధాంశు వాట్స్‌ను చైర్మన్‌గా నియమించింది. మల్లెన్‌లోవ్ గ్లోబల్‌కు చెందిన ఎస్. సుబ్రమన్యేశ్వర ఉపాధ్యక్షుడిగా, పరిశ్రమకు చెందిన పరితోష్ జోషి గౌరవ ఖజానాదారుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా సుధాంశు వాట్స్ మాట్లాడుతూ, సాంకేతికత అభివృద్ధితో ప్రకటనల విధానం మారుతున్న నేపథ్యంలో, వినియోగదారుల విశ్వాసాన్ని నిలుపుకోవడం అత్యంత ముఖ్యమని తెలిపారు.

ఏఎస్సీఐ 40 ఏళ్ల జరుపుకుంటున్న సందర్భంలో అనేక కొత్త కార్యక్రమాలను ప్రకటించింది. 'అడ్‌వైజ్' అనే విద్యా కార్యక్రమం ద్వారా దేశవ్యాప్తంగా మిలియన్‌కు పైగా విద్యార్థులకు ప్రకటనల విషయంగా అవగాహన



కల్పించనున్నారు. అంతేకాకుండా, జెన్ ఆల్ఫా పిల్లలపై అధ్యయనం, ఢిల్లీ, బెంగళూరు కేంద్రాల్లో విస్తరణ, మరియు ప్రకటనల నిబంధనలు, చట్టాలపై సమగ్ర వనరు ప్రారంభం వంటి చర్యలు చేపట్టబడ్డాయి.

ఏఎస్సీఐ గతంలో కేవలం గమనించే సంస్థగా కాకుండా, బాధ్యతాయుత ప్రకటనలకు మార్గనిర్దేశకుడిగా మారింది. వివిధ మంత్రిత్వ శాఖలతో భాగస్వామ్యంగా పనిచేసిన ఈ సంస్థకు, ప్రింట్, టీవీ ప్రకటనలలో 97% కంటే ఎక్కువ అనుసరణ రేటు ఉంది. డిజిటల్ ప్రకటనల విషయంలో కూడా గణనీయమైన ప్రభావాన్ని చూపుతోంది. సుప్రీంకోర్టు కేసులలో కూడా ఏఎస్సీఐ ప్రస్తావన రావడం, సంస్థ విశ్వసనీయతను ప్రతిబింబిస్తోంది.

ఇందుకు తోడు, ఏఎస్సీఐ అకాడమీ, శిక్షణ తరగతులు, పరిశోధనలు, వైట్ పేపర్లు వంటి వాటి ద్వారా పరిశ్రమకు అవగాహన కల్పిస్తూ ముందడుగు వేస్తోంది. ఇన్‌ఫ్లుఎన్సర్ మార్కెటింగ్, డార్క్ ప్యాటర్న్లు, క్రిప్టోకరెన్సీ ప్రకటనలపై మార్గదర్శకాలు రూపొందించి, గ్లోబల్ గుర్తింపును పొందింది. భవిష్యత్ డిజిటల్ ప్రకటనల విషయంలో వ్యూహాత్మక భాగస్వామ్యాలతో ముందుకు సాగాలని ఏఎస్సీఐ లక్ష్యంగా పెట్టుకుంది.

# ఓఎమ్ సిస్టమ్ నుంచి భారత ఫోటోగ్రాఫర్లకు రెండు నూతన ఉత్పత్తులు




ప్రపంచ ప్రఖ్యాత ఇమేజింగ్ టెక్నాలజీ సంస్థ ఓఎమ్ సిస్టమ్, ఒలింపస్ వారసత్వాన్ని కొనసాగిస్తూ, భారతదేశంలో రెండు కీలక ఉత్పత్తులు ూ ఓఎమ్-5 మార్క్ 2 కెమెరా మరియు ఎం.జుయికో డిజిటల్ ఈడీ 50-200మిమీ ఎఫ్ 2.8 ఐఎస్ ప్రో లెన్స్ ూ ను విడుదల చేసింది. వీటిని వన్యప్రాణులు, పక్షులు, ల్యాండ్‌స్కేప్, స్ట్రీట్ ఫోటోగ్రఫీ వంటి బయటి చిత్రీకరణ కోసమే ప్రత్యేకంగా రూపొందించారు. ఈ ఉత్పత్తులు భారతదేశాన్ని ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో ఒక కీలక అభివృద్ధి కేంద్రంగా చూడడంలో సంస్థ యొక్క దీర్ఘకాలిక దృష్టిని ప్రతిబింబిస్తున్నాయి.

ఓఎమ్-5 మార్క్ 2 కెమెరా పునర్నిర్మిత గ్రిప్, 5-ఆక్సిస్ ఇమేజ్ స్టెబిలైజేషన్, యుఎస్‌బీ-సి ఛార్జింగ్ వంటి ఫీచర్లతో, వర్షం, మట్టి, చలిని తట్టుకునేలా రూపొందించబడింది (ఐపీఎక్స్53). ఇది ప్రకృతి ప్రేమికుల కోసం రూపొందించబడిన, కాంపాక్ట్, హైవే పనితీరు కలిగిన కెమెరా. కొత్త ఓఎమ్ సినిమా మోడ్‌లు మరియు ఉత్తమమైన మెనూ వ్యవస్థతో దీని వినియోగదారులకు సులభమైన, నాణ్యమైన ఫోటోగ్రఫీ అనుభవాన్ని అందిస్తోంది. ఎం.జుయికో 50-200మిమీ ఎఫ్ 2.8 ఐఎస్ ప్రో లెన్స్ అనేది సూపర్ టెలిఫోటో జూమ్ లెన్స్, 100-400మిమీ సమానమైన దూరాన్ని కవరచేస్తుంది. పెద్ద ఎఫ్2.8 అప్రచర్‌తో ఇది అద్భుతమైన స్పష్టతను అందిస్తుంది. 5-ఆక్సిస్ సింక్ %×ా% తో చేతితో ఫోటోలు తీయడం సులభం. సహజ వాతావరణ పరిస్థితులలో కూడా దీనిని నమ్మకంగా ఉపయోగించవచ్చు. దీని ధర రూ. 3,29,990 కాగా, అక్టోబర్ 1వ తేదీ నుంచి ప్రీ-ఆర్డర్‌పై అందుబాటులో ఉంటుంది.

భారత మార్కెట్‌పై తమ నిబద్ధతను మరోసారి స్పష్టపరుస్తూ, కంపెనీ ఫోటోగ్రఫీ పోటీలు, కమ్యూనిటీ బలపరిచే కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఓఎమ్-5 మార్క్ 2 కెమెరా ధర రూ. 1,39,990 కాగా, 14-150మిమీ కిట్‌తో పాటు ఉచితంగా బైనాక్యులర్స్ అందించనున్నారు. ఒలింపస్ వారసత్వాన్ని మళ్లీ జీవింపజేస్తూ, భారత బహిరంగ ఫోటోగ్రఫీ ప్రియులకు ఓఎమ్ సిస్టమ్ నూతన శకాన్ని ప్రారంభిస్తోంది.

# సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్25 ఎఫ్ఈ, బడ్స్3 ఎఫ్ఈ విడుదల

భారతదేశపు ప్రముఖ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, సెప్టెంబర్ 19న గలాక్సీ ఎస్25 ఎఫ్ఈ స్మార్ట్‌ఫోన్ మరియు గలాక్సీ బడ్స్3 ఎఫ్ఈ ను భారత మార్కెట్‌లో విడుదల చేసింది. గలాక్సీ ఎస్25 ఎఫ్ఈ మల్టీమోడల్ ఏఐ ఫీచర్లతో, వ్యక్తిగత అవసరాలను బట్టి పనిచేసే జెమినీ లైవ్, నౌ బార్, లభిస్తుంది. ఇది 6.7 అంగుళాల డైనమిక్ అమోలెడ్ 2ఎక్స్ డిస్‌ప్లే, 120హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్, 4900ఎమ్ఏహెచ్ బ్యాటరీ, మల్టీటాస్కింగ్‌కి సరిపోయే శక్తివంతమైన వేపర్ చాంబర్‌తో గేమింగ్‌కి అనుకూలంగా రూపొందించబడింది.ఈ ఫోన్‌కి ఉన్న ప్రోవిజువల్ ఇంజిన్ ఆధారిత కెమెరా సాంకేతికతతో, 12ఎంపీ ఫ్రంట్ కెమెరా, నైట్‌గ్రఫీ, ఫోటో అసిస్టెంట్, ఇన్‌స్టంట్ స్లోమో, జనరేటివ్ ఎడిట్, ఆడియో




ఇరేసర్ వంటి ఎన్నో ఏఐ ఫీచర్లు ఉన్నాయి. నాక్స్ ఎన్హాన్స్ ఎన్క్రిప్టెడ్ ప్రొటెక్షన్ (కె.ఇ.ఇ.పి.) ద్వారా ప్రతి యాప్‌కి విడివిడిగా డేటా ప్రొటెక్షన్ లభిస్తుంది. సామ్‌సంగ్ ఏడేళ్ల ఆపరేటింగ్ సిస్టం అప్‌గ్రేడ్స్ మరియు సెక్యూరిటీ అప్‌డేట్స్‌ను అందిస్తుంది.గలాక్సీ బడ్స్3 ఎఫ్ఈ ఒక స్టైలిష్ "బ్లేడ్ డిజైన్"తో లాంచ్ అయింది. ఇది అధునాతన నాయిస్ క్యాన్సలేషన్, క్రిస్టల్ క్లియర్ కాల్ టెక్నాలజీ, మరియు ఏఐ అనుభవాలు వంటి ఫీచర్లను కలిగి ఉంది. "ఫోన్ తీయకుండా రోజువారీ టాస్కులను పూర్తి చేయగలదు. 12 నెలల వరకు నో కాస్ట్ ఈఎంఐ ఆఫర్ లభిస్తుంది.ధరల విషయానికి వస్తే, గలాక్సీ ఎస్25 ఎఫ్ఈ ధరలు రూ. 59,999 నుండి ప్రారంభమవుతాయి. 256జిబి కొనుగోలు చేస్తే రూ. 12,000 విలువైన 512జిబి ఉచిత అప్గ్రేడ్ లభిస్తుంది. అదనంగా రూ. 5,000 బ్యాంక్ క్యాష్‌బ్యాక్ కూడా ఉంది. గలాక్సీ బడ్స్3 ఎఫ్ఈ ధర రూ. 12,999 కాగా, ఎంపిక చేసిన గెలాక్సీ ఫోన్లతో కొనుగోలు చేస్తే రూ. 4,000 విలువైన లాంచ్ ప్రయోజనాలు, రూ. 3,000 క్యాష్‌బ్యాక్ లేదా అప్‌గ్రేడ్ బోనస్ లభిస్తాయి.

## బ్యాంక్ ఆఫ్ బరోడాకు రాజభాష కీర్తి పురస్కారం పొందిన గౌరవం



బ్యాంక్ ఆఫ్ బరోడా 2024-25 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వ రాజభాష కీర్తి పురస్కారంలో ప్రథమ బహుమతిని గెలుచుకుంది. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో సెప్టెంబర్ 14న జరిగిన హిందీ దినోత్సవం సందర్భంగా కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ అమిత్ షా ఈ అవార్డును అందజేశారు. బ్యాంక్ ఇప్పటికే వరుసగా నాలుగో సంవత్సరంగా ఈ గుర్తింపును పొందుతోంది. గాంధీనగర్, జైపూర్ నగరాల్లో బ్యాంకు అనుబంధ నరకాస్ అధికార భాష కమిటీలకూ బహుమతులు లభించాయి. బ్యాంక్ తన డిజిటల్ సేవలు, మొబైల్ యాప్, వాట్సాప్ బ్యాంకింగ్, చాట్‌బాట్లు, కాల్ సెంటర్లు మొదలైన వాటిలో హిందీతో పాటు ఇతర భారతీయ భాషల్లో సేవలు అందించి వినియోగదారులకు మాతృభాషలో ఉత్తమ అనుభూతి కలిగించే దిశగా కృషి చేస్తోంది.

## సర్పదంచి అవగాహనతో బీఎస్వీ ప్రాణాలు రక్షణ చేస్తుంది

BSV bringing life to life

సర్పదంచి అవగాహన దినోత్సవం సందర్భంగా, భారత సీరమ్స్ %ఉ% వ్యాక్సిన్స్ లిమిటెడ్ సమకాలీన వైద్య చికిత్సకు ప్రజలను ప్రేరేపిస్తూ, సర్పదంచుల ప్రమాదం మరియు తక్షణ వైద్య సహాయం అవసరం గురించి అవగాహన పెంచడంలో ముందంజ పడింది. దేశంలో ప్రధానంగా నాలుగు విషపూరిత సర్పాల వల్ల మరణాలు ఎక్కువగా చోటుచేసుకోవడంతో, వీటిని తప్పించుకోవడం అత్యంత అవసరం. గ్రామీణ ప్రాంతాల్లో సర్పదంచి బాధితుల చాలా కొద్దిమందే ఆసుపత్రులకు వెళ్లటం వల్ల వాస్తవ మరణాల సంఖ్య అండర్ రిపోర్టవుతున్నది. బీఎస్వీ యొక్క "సాంప్ కా వార్, ఆస్పత్రిలోనే ఉపచారం" ప్రచారం ద్వారా సమగ్ర విద్య, పాఠశాలల్లో అవగాహన, గ్రామీణ ప్రజలలో సమాచార ప్రదర్శనలు, వైద్య సిబ్బందికి ప్రత్యేక శిక్షణలు నిర్వహిస్తూ, ప్రతి సర్పదంచికి తక్షణ వైద్య సహాయం అవసరం అని అందరికీ తెలియజేస్తోంది.

## ఎల్అండ్‌టీ నిర్మాణ పరిశ్రమలో పెద్ద ఆర్డర్లు పొందింది

LARSEN & TOUBRO

ఎల్అండ్‌టీ నిర్మాణ మరియు పరిశ్రమ ఉత్పత్తుల విభాగం భారతదేశంలో వివిధ విభాగాల నుండి ముఖ్యమైన ఆర్డర్లు స్వీకరించింది. కోల్, సిమెంట్ పరిశ్రమలకు కొమాత్సు మైనింగ్ పరికరాల సపోర్ట్ కోసం లాంగ్ టర్మ్ ఆఫ్టర్-సేల్స్ కాంట్రాక్టులు, టైర్ తయారీదారులకు రబ్బరు ప్రాసెసింగ్ మెషినరీలు, టైర్ కూరింగ్ ప్రెస్‌లు మరియు బిల్డింగ్ మెషిన్స్ తయారీ ఆర్డర్లు పొందింది. అలాగే, పివిసి, సీపీవీసీ ప్రాజెక్టులకు భారతీయ మరియు సౌదీ ఈపీసీ కంపెనీల నుంచి ఎల్అండ్‌టీ వాల్వ్ ఆర్డర్లు కూడా వచ్చాయి. ఇవి ఎల్అండ్‌టీ ఇంజినీరింగ్ నైపుణ్యం మరియు అంతర్జాతీయ, దేశీయ మార్కెట్లలో విశ్వసనీయ భాగస్వామిగా ఉన్న ప్రతిష్ఠను తెలియజేస్తాయి.

## ఎస్‌బిఐ ప్లాటినం జూబిలీ ఆశ స్కాలర్‌షిప్ 2025 ప్రారంభం

SBI

ఎస్‌బిఐ ఫౌండేషన్ 2025లో 23,230 ప్రతిభావంతులైన యువ విద్యార్థులకు ప్లాటినం జూబిలీ ఆశ స్కాలర్‌షిప్ ద్వారా సాయం అందిస్తోంది. ఈ కార్యక్రమం ఆర్థిక సంవత్సరం 26 లో ₹90 కోట్ల భారీ ఫండింగ్‌ను సమర్పిస్తుంది. స్కాలర్‌షిప్ క్లాస్ 9 నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు ఉండి, అర్హులైన విద్యార్థులకు వార్షికంగా ₹15,000 నుండి ₹20 లక్షల వరకు ఆర్థిక సహాయం ఇస్తుంది. ఈ పథకం, ముఖ్యంగా హింసిత, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉన్నత విద్యలో అవకాశాలు కల్పించి భారతీయ యువతను ఆదుకోవడమే లక్ష్యం. దరఖాస్తులు సెప్టెంబర్ 18 నుండి నవంబర్ 15, 2025 వరకు స్వీకరిస్తున్నారు.

## రామ్కి ఇన్ఫ్రాస్ట్రక్చర్ హైదరాబాదు నీటి ప్రాజెక్టు ఒప్పందం

RAMKY INFRASTRUCTURE

రామ్కి ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు నుండి ₹2,085 కోట్లు విలువైన ఒప్పందాన్ని స్వీకరించింది. ఈ ఒప్పందం గోదావరి నీటిని ఉస్మాన్సాగర్, హిమాయత్‌సాగర్ రిజర్వాయర్లకు పంపించి ముసి నది పునరుజ్జీవనం కోసం ఫేజ్ 2 మరియు 3 లో చేపట్టబడుతుంది. హైబ్రిడ్ ఎన్యుయిటీ మోడల్ ద్వారా, రామ్కి రెండు సంవత్సరాల్లో నిర్మాణం పూర్తి చేసి 10 సంవత్సరాలు నిర్వహణ, ఆపరేషన్ బాధ్యతలు చేపడుతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా రామ్కి సుస్థిర నీటి మౌలికసౌకర్యాల అభివృద్ధిలో తన ప్రతిష్టను పెంచుకుంది.

## ఎయిర్‌టెల్ సేఫ్ సెకండ్ అకౌంట్ పరిచయం




ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ సేఫ్ సెకండ్ అకౌంట్ అనే కొత్త, సురక్షిత డిజిటల్ భద్రతా ఖాతాను తీసుకొచ్చింది. దీని ద్వారా వినియోగదారులు వారి ప్రాథమిక పొదుపు ఖాతాను ఆన్‌లైన్ మోసాల నుండి రక్షించుకుని, ప్రతి రోజు చెల్లింపుల కోసం సెకండ్ అకౌంట్ ఉపయోగించవచ్చు. ఈ ఖాతా తక్షణం యాప్ ద్వారా తెరవచ్చు, 6.5% వడ్డీ పొందవచ్చు, కనీస నిల్వ అవసరం లేదు, యుపిఐతో అనుసంధానం, మరియు పలు భద్రతా ఫీచర్లు ఉన్నాయి. ఇది వినియోగదారుల ఆర్థిక లావాదేవీలను సురక్షితంగా నిర్వహించడంలో సహాయపడుతుంది.

## అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2025: స్మార్ట్‌ఫోన్ల గరికిన ధరల ఆఫర్లు




2025 సెప్టెంబర్ 23 నుంచి ప్రారంభమయ్యే అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ లో ప్రముఖ స్మార్ట్‌ఫోన్లపై సంవత్సరంలో కనిష్ట ధరల ఆఫర్లు లభించనున్నాయి. ప్రైమ్ సభ్యులకు 22 తేదీ నుండి ముందస్తు 24 గంటల ప్రాధాన్యత కూడా కల్పించబడుతోంది. ఆఫర్లలో సామ్‌సంగ్, ఆపిల్, వన్‌ప్లస్, ఐక్యూఓ, షియోమీ, రియల్‌మీ, లావా వంటి బ్రాండ్ల టాప్ మోడల్స్ చేర్చబడ్డాయి. రూ. 6749 నుంచి ప్రారంభమయ్యే 5జీ ఫోన్లు, రూ. 75,000 వరకు ఎక్స్ఛేంజ్ ఆఫర్లు, 24 నెలల వరకు ఇఎంఐ ఎంపికలు, బ్యాంకు డిస్కౌంట్లు మరియు మొబైల్ యాక్సెసరీస్ పై 80% వరకు రాయితీలు ప్రధాన ఆకర్షణలు. ప్రైమ్ సభ్యులకు అమెజాన్ పే ద్వారా అదనపు క్యాష్‌బ్యాక్ సదుపాయం కూడా ఉంది.ఫెస్టివల్ లో సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్24 అల్ట్రా, ఐఫోన్ 15, వన్‌ప్లస్ 13ఆర్, ఐక్యూఓ నియో 10ఆర్ వంటి అత్యాధునిక ఫోన్లు సౌకర్యవంతమైన ధరలతో, ఇఎంఐ సదుపాయాలతో అందుబాటులో ఉంటాయి. కేవలం స్మార్ట్‌ఫోన్లే కాకుండా వన్‌ప్లస్ బడ్స్ 4, సామ్‌సంగ్ గెలాక్సీ బడ్స్3 ప్రో వంటి ఆడియో గ్యాడ్జెట్లు మరియు చార్జర్లు, కేసులు, స్క్రీన్ ప్రొటెక్టర్స్ వంటి యాక్సెసరీస్ భారీ డిస్కౌంట్లతో వినియోగదారుల్ని ఆకట్టుకుంటాయి. ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్లు, స్మార్ట్‌వాచీలు, కెమెరాలు తదితర పరికరాలపై కూడా ప్రత్యేక రాయితీలు ఉంటాయి, దీంతో అన్ని అవసరాలకు సరిపడే సాంకేతిక ఉత్పత్తులను ఒకే చోట కాసుల ఆదా చేయొచ్చు.

## ఇండియా యొక్క వేగవంతమైన ఇన్‌స్టామార్ట్ క్విక్ ఇండియా మూవ్‌మెంట్




ఇన్‌స్టామార్ట్ క్విక్ ఇండియా మూవ్‌మెంట్ 2025 సెప్టెంబర్ 19 నుండి 28 వరకు 50,000 కంటే ఎక్కువ ఉత్పత్తులపై 50% నుంచి 90% వరకు భారీ రాయితీలతో జాతీయ స్థాయిలో జరుగుతుంది. ఈ ప్రత్యేక సేల్ ద్వారా వినియోగదారులు మొబైళ్లు, ఎలక్ట్రానిక్స్, వంటగదిలో అవసరమైన పరికరాలు, సౌందర్య ఉత్పత్తులు, బొమ్మలు వంటి విభిన్న వస్తువులపై భారీ డిస్కౌంట్లు పొందగలుగుతారు. ప్రధాన బ్రాండ్లలో బోట్, ఫిలిప్స్, జెబిఎల్, లోరియల్ పారిస్, బార్బీ, లెగో, డవ్ వంటి ప్రముఖ సంస్థలు పాల్గొంటున్నాయి. ఇన్‌స్టామార్ట్ యాప్ ద్వారా ఆర్డర్లు ఇచ్చిన వాటి ని కేవలం 10 నిమిషాల్లో డెలివరీ చేస్తూ, వేగవంతమైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తోంది.ఈ సేల్ లో వినియోగదారులు తమ ఇష్టమైన ఆఫర్ల కోసం ఓటింగ్ కూడా చేయగలరు, అత్యధిక ఓట్లు పొందిన ఆఫర్లు "గోల్డెన్ అవర్" (సాయంత్రం 5 నుంచి 7) సమయంలో ప్రత్యేకంగా అందుబాటులో ఉంటాయి. ఉత్పత్తుల ధరలు గంటల కొరకు తగ్గిస్తూ, వినియోగదారులకు ఉత్తమమైన ఆఫర్లు అందిస్తున్న ఈ సేల్ ఫెస్టివ్ షాపింగ్ కు అత్యుత్తమ ప్లాట్‌ఫార్మ్ అవుతుంది.



# ఆత్మనిర్భర్ భారత్‌కు అందలం

- చిప్ నుంచి షిప్స్ వరకు అన్నీ దేశంలోనే తయారు కావాలి
- గుజరాత్లో పర్యటించిన ప్రధాని మోడీ
- సెన్స్ రాజ్ వంటి ఆంక్షలు కాంగ్రెస్ వారసత్వం
- భారత్ విదేశీ సంస్థలకు ఏటా రూ. 6 లక్షల కోట్లు చెల్లించాల్సి వస్తోంది
- దాదాపు భారత దేశ రక్షణ బడ్జెట్కు సమానం
- కాంగ్రెస్పై విమర్శల వర్షం కురిపించిన ప్రధాని

న్యూఢిల్లీ : భారత్కు ప్రధాన శత్రువు ఇతర దేశాలపై ఆధారపడటమేనని ప్రధాని నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. దేశంలోని అన్ని సమస్యలకు ఒకే ఒక ఔషధం ఉందని, అదే ఆత్మనిర్భర్ భారత్ అని తెలిపారు. చిప్ నుంచి షిప్స్ వరకు అన్నీ దేశంలోనే తయారు కావాలని ఆకాంక్షించారు. లైసెన్స్ రాజ్ వంటి ఆంక్షలు విధించడం ద్వారా కాంగ్రెస్ భారతీయుల వారసత్వ ప్రతిభను అణచివేసిందని విమర్శించారు. ప్రపంచవ్యాప్తంగా వస్తువులను రవాణా చేయడానికి భారత్ విదేశీ సంస్థలకు ఏటా రూ. 6 లక్షల కోట్లు చెల్లిస్తోందని వెల్లడించారు. ఇది దాదాపు భారత దేశ రక్షణ బడ్జెట్కు సమానమని చెప్పారు.(సెమీ కండక్టర్) చిప్ప లేదా నౌకలను భారత్లోనే తయారు చేయాలని మోదీ పేర్కొన్నారు. పెద్ద నౌకలను మౌలిక సదుపాయాలుగా గుర్తించడం ద్వారా భారత సముద్ర రంగాన్ని బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. ప్రపంచ సముద్ర శక్తి కేంద్రంగా భారత్ ఎదగడానికి దేశంలోని ఓడరేవులు వెన్నెముకగా నిలిచాయని కొనియాడారు. గుజరాత్ లోని భావ్ నగర్ లో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ క్రమంలో రూ.34,200 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు.

'విదేశాలపై ఆధారపడడాన్ని భారత్ తగ్గించుకోవాలి' "నిజంగా చెప్పాలంటే ప్రపంచంలో భారత్ కు పెద్ద శత్రువులెవరూ లేరు. దేశానికి ఏకైక శత్రువు ఇతర దేశాలపై ఆధారపడటమే. ఇతర దేశాలపై ఆధారపడడాన్ని భారత్ తగ్గించాలి. మనం ఇతరులపై ఎంత ఎక్కువగా ఆధారపడతామో, వైఫల్య రేటు అంత ఎక్కువగా ఉంటుంది. మనం ఇతరులపై ఆధారపడితే ఆత్మగౌరవం దెబ్బతింటుంది. 140 కోట్ల ప్రజల భవిష్యత్తును ఇతరులకు అప్పగించలేం. రాబోయే తరాల భవిష్యత్తును ఫణంగా పెట్టలేం. చిప్స్ నుంచి ఓడల వరకు మనం ప్రతిదీ తయారు చేయాలి. శాంతి, స్థిరత్వం, సంపద కోసం ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశం (భారత్ను ఉద్దేశించి) స్వావలంబన పొందాలి. దేశ అన్ని సమస్యలకు ఒకే ఒక ఔషధం ఉంది. అదే ఆత్మనిర్భర భారత్" అని మోదీ తెలిపారు.

కాంగ్రెస్పై ఘాటు విమర్శలు : అలాగే కాంగ్రెస్ ఆర్థిక విధానాలను సైతం ప్రధాని మోదీ ఎండగట్టారు. హస్తం పార్టీ భారతదేశ సామర్థ్యాన్ని విస్మరించిందని అన్నారు. భారత్ కు ఎటువంటి సామర్థ్యాల కొరత లేదని, కానీ స్వాతంత్య్రం తర్వాత కాంగ్రెస్ దేశ సామర్థ్యాన్ని తుంగలో తొక్కిందని ఆరోపించారు. "స్వాతంత్య్రం వచ్చి 6-7 దశాబ్దాలు గడిచినా, భారత్ ఇంకా అనుకున్న విజయాలు సాధించలేదు. దీనికి రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. చాలా కాలం పాటు కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో లైసెన్స్ రాజ్ వంటి ఆంక్షలు విధించింది. దీంతో ప్రపంచ మార్కెట్ నుంచి భారత్ వేరు పడింది. భారతదేశ బలాన్ని బహిర్గతం చేయకుండా కాంగ్రెస్ నిరోధించింది. యూపీఏ హయాంలో రూ. కోట్ల విలువైన కుంభకోణాలు జరిగాయి. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు దేశ యువతకు తీవ్ర హాని కలిగించాయి" అని మోదీ వ్యాఖ్యానించారు.ప్రస్తుతం భారత్ 'విశ్వబంధు' స్ఫూర్తితో ముందుకు సాగుతోందన్నారు ప్రధాని మోదీ. రాబోయే తరాలకు స్థిరమైన, సంపన్నమైన భవిష్యత్తును నిర్ధారించడానికి భారత్ ఇతర దేశాలపై ఆధారపడడాన్ని తగ్గించాలని అభిప్రాయపడ్డారు. ఇంధన రంగంలో స్వావలంబనగా మారే మార్గంలో భారత్ అడుగుపెట్టిందన్నారు. "విదేశాల నుంచి భారీ మొత్తంలో భారత్ ముడి చమురు, గ్యాస్ ను దిగుమతి చేసుకుంటోంది. అందుకు బదులుగా ఏటా రూ.లక్షల కోట్లను ఇతర దేశాలకు చెల్లిస్తోంది. మన డబ్బు విదేశాలలో ఉద్యోగాలను సృష్టిస్తోంది. అక్కడి ప్రజల ఆదాయం పెరుగుతుంది. ఈ పరిస్థితిని మార్చడం అవసరం. అందుకే భారత్ తన ఇంధన అవసరాలకు స్వావలంబన చెందే మార్గాన్ని ప్రారంభించింది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# టూరిస్టులు లేక కశ్మీర్ వెలవెల

- రోడ్డున పడ్డ ఫ్లోటింగ్ హౌస్ బోట్ల యజమానులు!
- కశ్మీర్లో తగ్గిన పర్యటకుల సందడి
- ఇబ్బంది పడుతున్న వ్యాపారులు
- పెహల్ గామ్ దాడి తదుపరి పర్యటక రంగం అతలా కుతలం

జమ్ము: పర్యటకులు రాకపోవడంతో కశ్మీ ర్ లోని శ్రీనగర్లో నీటిపై తేలియాడే హౌస్ బోట్లు లవెలబోతున్నాయి. నిరంతరం సందడిగా కనిపించే విలాసవంతమైన హౌస్ బోట్లు టూరిస్టుల సందడి లేక మూగబోయాయి. శ్రీనగర్లోని నైజీన్ సరస్సులో నీటిపై తేలియాడే హౌస్ బోట్లలో గాఢమైన నిశబ్దం నెలకొంది. ఒకప్పుడు సందడిగా కనిపించే ప్రదేశం సందర్శకుల లేక ఒంటరైపోయినట్లు కన్పిస్తోంది. అందుకు గల కారణాలేంటి? అని వివరాలోకి వెళితే... ఈ ఏడాది ఏప్రిల్ పహల్గాంలో అమాయక పర్యటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ దాడుల్లో 26 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. అప్పటి నుంచి కశ్మీర్లో టూరిస్టుల సందడి తగ్గింది. ఇదే విషయంపై నైజీన్ సరస్సుపై ఉన్న ప్రసిద్ధ హౌస్ బోట్ యజమాని మహ్మద్ యాకూబ్ దునూ ఆందోళన వ్యక్తం చేశారు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత దాదాపు 800 హౌస్ బోట్లు తమ కార్యకలాపాలను నిలిపివేశాయి. అందులో మహ్మద్ యాకూబ్ ది ఒకటి.

**వెలవెలబోయిన టూరిస్ట్ ప్లేస్ :** దాల్ సరస్సు, ప్రక్కనే ఉన్న నైజీన్ సరస్సుపై నీటిపై తేలియాడే హౌస్ బోట్లు చాలా అందంగా ఉంటాయి. అవి జలాల లోపల సందర్శకులకు ఒక ప్రత్యేకమైన అనుభవాన్ని అందిస్తాయి. కళాత్మక నైపుణ్యాలు, సంస్కృతిని ప్రదర్శిస్తాయి. కానీ ఐదు నెలల క్రితం పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి తర్వాత అక్కడికి టూరిస్టుల రాక తగ్గింది. పర్యటకుల రాకపోకలు తగ్గిపోవడంతో హోటళ్లతో పాటు ఐకానిక్ హౌస్ బోట్లు కూడా వెలవెలబోయాయి.మహ్మద్ యాకూబ్ దునూకు చెందిన విలాసవంతమైన హౌస్ బోట్లు నైగీన్ సరస్సులో ప్రసిద్ధి చెందాయి. ఎందుకంటే అవి గత 109 ఏళ్లుగా విదేశీ, దేశీయ పర్యటకులకు సేవలు అందిస్తున్నాయి. కానీ 10 గదులతో కూడిన వారి మూడు హౌస్ బోట్లు ఇప్పుడు ఖాళీగా ఉన్నాయి. దీనివల్ల సిబ్బందిని తొలగించాల్సి వచ్చింది. "ఏప్రిల్ 22 నుంచి మా హౌస్ బోట్లో ఒకే ఒక బుకింగ్ నమోదైంది. గత నెలలో ఒక రాత్రి బస కోసం పుణె, బెంగళూరు నుంచి ఏడుగురు పర్యటకులు వచ్చారు. కానీ వారికి సాధారణ ఛార్జీనే వసూల్ చేశాం. అల్పాహారం, రాత్రి భోజనంతో సహా కేవలం రూ. 12,000 మాత్రమే తీసుకున్నాం. 1990లలో ఉగ్రవాదం సమయంలో కశ్మీర్లో విదేశీ పర్యటకులను కిడ్నాప్ చేసినప్పుడు కూడా, ఇలాంటి ఇబ్బందులు నేను అనుభవించలేదు." అని మహ్మద్ యాకూబ్ పేర్కొన్నారు."హౌస్ బోట్ యజమానులకు, వారి సంస్థల ఉనికికి ఈ పరిస్థితులు చాలా ప్రమాదకరం. ప్రతి హౌస్ బోట్కు నీటిపై తేలుతూ ఉండటానికి వార్షిక నిర్వహణ అవసరం. ముఖ్యంగా దిగువన లీక్లను నిరోధించడానికి కాలింగ్ అవసరం. దీనికి కనీసం 1,20,000 అవసరం అవుతుంది. మేము మా కుటుంబాలను పోషించడానికే ఇబ్బంది పడుతున్నాం. హౌస్ బోట్ల మెయింటెనెన్స్ తర్వాతి విషయం. నా ఇద్దరు పిల్లల పాఠశాల ఫీజు చెల్లించడానికి కూడా ఇబ్బంది పడుతున్నాను. స్కూల్ ఫీజు కట్టలేక పిల్లల్ని ఒక నెలపాటు పాఠశాలకు పంపలేదు. కానీ ప్రిన్సిపల్ ఉదారంగా వ్యవహరించి ఫీజు వద్దన్నారు."

**మహ్మద్ యాకూబ్, హౌస్ బోట్ల యజమాని :** మరోవైపు, టూరిస్టుల రాక తగ్గడంపై




కశ్మీర్ హౌస్ బోట్ ఓనర్స్ అసోసియేషన్ ఛైర్మన్ మంజూర్ అహ్మద్ పక్తూన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సీజన్లో సందర్శకులు తిరిగి వస్తారని ఆశిస్తున్నామని, కానీ బుకింగ్లు లేవన్నారు. 3000 గదుల్లో కేవలం 40 మాత్రమే బుక్ అయ్యాయని పేర్కొన్నారు. ఈ రంగం తీవ్ర ఇబ్బందుల్లో ఉందని, సిబ్బందిని తొలగించామని వెల్లడించారు. మరోవైపు, పహల్గాం ఉగ్రదాడి పర్యటక రంగంపై తీవ్రమైన సంక్షోభాన్ని సృష్టించిందని కశ్మీర్ ట్రావెల్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఫరూక్ అహ్మద్ అభిప్రాయపడ్డారు.పర్యటకులు ఇప్పుడు లోయలో ప్రయాణించడంపై సందేహాస్పదంగా ఉన్నారన్నారు. "చాలా సంస్థలు లాభాలు ఆర్జించలేకపోతున్నందున తమ కార్యకలాపాలను నిలిపివేశాయి. గత మూడేళ్లుగా పర్యాటక రంగంలో ముఖ్యంగా పెద్ద హోటళ్లలో భారీ పెట్టుబడులు వచ్చాయి. కానీ పర్యటకులు లేకపోవడంతో వ్యాపారులు ఇప్పుడు నెలవారీ ఈఎంఐలు చెల్లించడానికి ఇబ్బంది పడుతున్నారు" అని ఫరూక్ అహ్మద్ స్పష్టం చేశారు.



# భారత్‌కు బలహీనమైన ప్రధాని

- హెచ్ 1 బి వీసా రుసుము పెంపుపై కాంగ్రెస్ విమర్శలు
- ట్రంప్ ఇష్టానుసారం పెంచాడని ఆగ్రహం
- ట్రంప్ చర్యలు చేష్టలుడిగి చూస్తున్న ప్రధాని 1అంటూ - మోదీపై ఆగ్రహం

న్యూఢిల్లీ : హెచ్1బీ వీసాల దరఖాస్తు ఫీజును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీగా పెంచిన వేళ ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యంగా కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. భారత్కు ఒక బలహీనమైన ప్రధాని ఉన్నారని లోక్సభ విపక్షనేత రాహుల్ గాంధీ విమర్శించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్లో పోస్టు చేశారు. 2017లో ఇప్పటికే పెట్టిన పోస్టుకు ట్యాగ్ చేశారు. అప్పుడు వీసా సమస్యపై ట్రంప్తో డొనాల్డ్ ట్రంప్తో చర్చించనందుకు ప్రధాని ప్రశ్నించారు. ఇప్పుడు "నేను మళ్లీ చెబుతున్నాను. దేశానికి బలహీనమైన ప్రధానమంత్రి ఉన్నారు" అంటూ రాహుల్ పోస్ట్ చేశారు.

**బర్త్డే రిటర్న్ గిఫ్ట్ భారతీయులను తేందోళనకు గురిచేస్తోంది!**

అబ్ కీ బార్ ట్రంప్ సర్కార్ నుంచి వచ్చిన బర్త్డే రిటర్న్ గిఫ్ట్ భారతీయులను ఆందోళనకు గురిచేస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. హెచ్1బీ వీసాలు పొందుతున్న వారిలో 70 శాతం మంది భారతీయులే ఉండటంతో ఆ ప్రభావంపై దేశం ఉంటుందని తెలిపారు. ఇప్పటికే 50 శాతం సుంకాల కారణంగా 10 రంగాల్లో భారత్ 2 లక్షల 17 వేల కోట్ల సంపద కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.హౌడీ మోదీని ఉద్దేశిస్తూ, విదేశాంగ విధానం ఈవెంట్లను ఏర్పాటు చేసేదిగా కాకుండా దేశ ప్రయోజనాలను రక్షించేలా ఉండాలని ఖర్గే విమర్శించారు. కౌగిలింతలు, నినాదాలను పక్కనపెట్టి దేశానికి ప్రాధాన్యమిచ్చే విదేశాంగ విధానాన్ని అమలు చేయాలని ఖర్గే పేర్కొన్నారు. "భారత జాతీయ ప్రయోజనాలు అత్యున్నతమైనవి. హగ్స్, నినాదాలు, కచేరీలు విదేశాంగ విధానం కాదు! విదేశాంగ విధానం అంటే మన జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడం, భారతదేశాన్ని మొదటి స్థానంలో ఉంచడం, సమతుల్యతతో స్నేహాలను నడిపించడం" అని ఆయన అన్నారు.

**భారత్తో అమెరికా యుద్ధం!**

అమెరికా ఉద్దేశపూర్వకంగా భారతదేశంతో యుద్ధం చేస్తోందని ఎంపీ మనీశ్ తివారీ ఆరోపించారు. "వాషింగ్టన్ క్రమపద్ధతిలో దాడి చేస్తోంది. %ూ-1దీ% వీసా విషయంలో జరిగినది యాదృచ్ఛికం కాదు. మీరు దానిని సందర్భోచితంగా పరిశీలిస్తే, పాకిస్థాన్ ప్రోద్భలంతో అమెరికా చేసిన ముందస్తు కాల్పుల విరమణ ప్రకటన, వైట్ హౌస్లో పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ను సత్కరించడం, ఆ తర్వాత అమెరికా విధించిన 50% సుంకాలు, సౌదీ- పాక్ రక్షణ భాగస్వామ్యం, ఇవన్నీ అమెరికా మద్దతు లేకుండా జరిగేవి కావు. కాబట్టి, చాలా క్రమబద్ధమైన పద్ధతిలో అమెరికా ఉద్దేశపూర్వకంగా భారత్తో యుద్ధానికి పాల్పడుతోంది. ఇది ద్వైపాక్షిక సంబంధాలకు మంచిది కాదు" అంటూ ఆయన అభిప్రాయపడ్డారు.

**దేశం మొత్తం నేడు ప్రధాని మోదీని ప్రశ్నిస్తోంది!**

మరో కాంగ్రెస్ నాయకుడు పవన్ ఖేరా కూడా స్పందించారు. దేశం మొత్తం నేడు ప్రధాని మోదీని ప్రశ్నిస్తోందని అన్నారు ."ఇది కొత్త పరిణామం కాదు. 2017 జులై 5న రాహుల్ గాంధీ ట్వీట్ చేసి, ఇది జరగబోతోందని, ఏదో ఒకటి చేయబోతోందని ప్రధాని మోదీని హెచ్చరించారు. కానీ ఆయన అప్పట్లో, నేటికీ బలహీనమైన ప్రధాని. ఈ రోజు ఫలితమిది. దేశంలోని కోట్లాది మంది యువత నష్టపోనున్నారు. ట్రంప్ రోజూ మనల్ని అవమానిస్తున్నారు. కానీ ప్రధాని మౌనంగా ఉన్నారు" అని ఆయన అన్నారు.

# ఈ-పాస్‌పోర్ట్ వచ్చేసింది

- డిజిటల్ ఇండియా కొత్త గుర్తింపు..
- భారత పాస్పోర్ట్ వ్యవస్థను ఆధునీకరణ
- విదేశాంగ శాఖ కీలక నిర్ణయం
- అందుబాటులోకి పాస్పోర్ట్ సేవా ప్రోగ్రామ్ వెర్షన్ 2.0

భారతదేశంలో ప్రయాణ పత్రాలను ఆధునీకరించడం, భద్రపరచడం వైపు కీలక ముందడుగు పడింది. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ-పాస్పోర్ట్ సేవను ప్రారంభించింది. ఏప్రిల్ 2024లో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన ఈ పథకం ఇప్పుడు క్రమంగా దేశవ్యాప్తంగా ఉన్న పాస్పోర్ట్ సేవా కేంద్రాలకు విస్తరిస్తోంది. ఇది జూన్ 2025 నుండి దేశవ్యాప్తంగా అధికారికంగా అమలు చేయడం జరుగుతుంది.ఈ ఈ-పాస్పోర్ట్ సాంప్రదాయ భారతీయ పాస్పోర్ట్ లాగానే కనిపిస్తుంది. కానీ ఇందులో ఆధునిక సాంకేతికత ఉంటుంది. దీని కవర్లో %=ఖీ×ణ% చిప్, యాంటెన్నా ఉంటాయి. ఇది వేలిముద్రలు, డిజిటల్ ఫోటో వంటి హోల్డర్ బయోమెట్రిక్ సమాచారాన్ని పొంది ఉంటుంది. దీని వలన పాస్పోర్ట్ను నకిలీ చేయడం దాదాపు అసాధ్యం.దాని కవర్పై "పాస్పోర్ట్" అనే పదం క్రింద బంగారు గుర్తు ఉండటం వల్ల దానిని సులభంగా గుర్తించవచ్చు. ముఖ్యంగా, ఈ పాస్పోర్ట్ అంతర్జాతీయ %×జూూ% ప్రమాణాలకు అనుగుణంగా ఉంటుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందేలా చేస్తుంది.ప్రారంభంలో ఈ సౌకర్యం చెన్నై, హైదరాబాద్, భువనేశ్వర్, సూరత్, నాగ్పూర్, గోవా, జమ్మూ, సిమ్లా, రాయ్పూర్, అమృత్సర్, జైపూర్, రాంచీ, ఢిల్లీలోని పాస్పోర్ట్ సేవా కేంద్రాలలో మాత్రమే అందుబాటులో ఉండేది. అయితే, పాస్పోర్ట్ సేవా కార్యక్రమం 2.0 కింద, ఇది ఇప్పుడు దేశవ్యాప్తంగా అమలు చేయడం జరుగుతుంది.

అన్ని కేంద్రాలు ఒకే సమయంలో అందుబాటులో ఉండకపోయినా, పౌరులు




దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రస్తుతం చెల్లుబాటు అయ్యే సాధారణ పాస్పోర్ట్ను కలిగి ఉన్నవారు వెంటనే వాటిని మార్చుకోవాల్సిన అవసరం లేదు.

ఈ-పాస్పోర్ట్కు అర్హత ప్రమాణాలు సాధారణ పాస్పోర్ట్కు ఉన్నట్లే ఉంటాయి. ఏ భారతీయ పౌరుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు. అవసరమైన పత్రాలు ఒకటే: గుర్తింపు రుజువు, చిరునామా రుజువు, పుట్టిన తేదీ రుజువు సమర్పించాల్సి ఉంటుంది. పాస్పోర్ట్ సేవా కేంద్రంలో బయోమెట్రిక్ ధృవీకరణ కూడా తప్పనిసరి.



# ఎల్టీటీఈ చీఫ్ ప్రభాకరన్‌పై నటుడు విజయ్ ప్రశంసలు

- శ్రీలంక తమిళ సమాజానికి తల్లి లాంటి వారంటూ కితాబు
- తమిళనాట సంచలనంగా మారిన టీవీకే చీఫ్ వ్యాఖ్యలు

చెన్నై తమిళ స్టార్ హీరో, తమిళగ వెట్రి కజగం (టీవీకే) చీఫ్ విజయ్ శనివారం సంచలన వ్యాఖ్యలు చేశారు. శ్రీలంకలో ఉన్న తమిళ సమస్యల్ని లేవనెత్తారు. లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ ఈలం (ఎల్టిటిఇ) దివంగత చీఫ్ వేలుపిళ్లై ప్రభాకరన్ను ప్రశంసించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసులో ప్రధాన సూత్రధారి అయిన, ప్రభాకరన్పై ప్రశంసించడం సంచలనంగా మారింది. దేశ ప్రజలు శ్రీలంక తమిళుల గొంతుక కావాలని పిలుపునిచ్చారు.తమిళనాడులో ఎన్నికల ప్రచారంలో భాగంగా, నాగపట్నంలో జరిగిన కార్యక్రమంలో విజయ్ శ్రీలంక తమిళులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రభాకరన్ సమాజానికి "తల్లి లాంటి వారు" అని అన్నారు. శ్రీలంక తమిళుల సమస్య తమిళనాడులో, ముఖ్యంగా నాగపట్నం ప్రాంతంలో భావోద్వేగాలతో కూడి ఉంటుంది. "తమిళ ప్రజలకు శ్రీలంక తమిళులు సోదరులు అని, ఈలం తమిళులు వారు శ్రీలంకలో ఉన్నా లేదా ప్రపంచంలో మరెక్కడైనా ఉన్నా, తమపై మాతృ ప్రేమను చూపించిన నాయకుడిని కోల్పోయిన తర్వాత బాధపడుతున్నారు" అని ప్రభాకరన్ గురించి విజయ్ అన్నారు. వారి కోసం మాట్లాడటం మన కర్తవ్యం అని చెప్పారు. విజయ్ శ్రీలంక తమిళుల కోసం మద్దతు ఇవ్వడం ఇదే మొదటిసారి కాదు. 2008లో శ్రీలంక తమిళుల హత్యకు నిరసనగా చెన్నైలో నిరాహార దీక్షలో పాల్గొన్నారు.రెండు దశాబ్దాల పాటు శ్రీలంకలోని జాఫ్నా ప్రాంతంలో ఎల్టీటీఈ సమాంతర ప్రభుత్వాన్ని నడిపింది. 1990లో భారత్ ఎల్టీటీఈని నిషేధించింది. శ్రీలంకలో ఉత్తర, తూర్పు ప్రాంతాల్లో ఈ సంస్థ ప్రాబల్యం ఎక్కువగా ఉండేది. 2009లో శ్రీలంక సైన్యానికి, ఎల్టీటీఈకి జరిగిన భీకర పోరాటంలో ప్రభాకరన్ మరణించాడు. అప్పటి కోల్పోయిన తర్వాత బాధపడుతున్నారు" అని ప్రభాకరన్ గురించి విజయ్ అన్నారు. వారి కోసం మాట్లాడటం మన కర్తవ్యం అని చెప్పారు. విజయ్ శ్రీలంక తమిళుల కోసం మద్దతు ఇవ్వడం ఇదే మొదటిసారి కాదు. 2008లో శ్రీలంక తమిళుల హత్యకు నుంచి శ్రీలంకలో ఈ వేర్పాటువాద ఉద్యమం అంతమైంది. ఎల్టీటీఈతో పోరాడేందుకు రాజీవ్ గాంధీ భారత సైన్యాన్ని పంపారనే కోపంతో 1991లో ప్రభాకరన్, ఎల్టీటీఈ నిఘా చీఫ్ పొట్టు అమ్మన్ రాజీవ్ గాంధీ హత్యకు పథకం వేశారు. 1991లో చెన్నై సమీపంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో శ్రీలంక తమిళ మహిళా ఆత్మాహుతి బాంబర్ శ్రీ గాంధీని పేల్చివేసింది.

## అసోం రైఫిల్స్ కాన్వాయ్‌పై కాల్పులు

### ఇద్దరు జవాన్లు మృతి పలువురికి గాయాలు



మణిపూర్ : మణిపుర్లో సాయుధ బలగాలపై కాల్పులు కలకలం సృష్టించాయి. రాజధాని ఇంఫాల్ నుంచి బిష్ణుపూర్ వైపు వెళ్తున్న అసోం రైఫిల్స్ కాన్వాయ్ను లక్ష్యంగా చేసుకొని కొందరు దుండగులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఇద్దరు జవాన్లు మృతి చెందారు. మరో ఐదుగురు జవాన్లు గాయపడినట్లు సమాచారం. ఘటన సమయంలో వాహనంలో 33 మందికిపైగా జవాన్లు ఉన్నట్లుగా తెలుస్తోంది.మరోవైపు మణిపుర్లోని నబాల్ లైకే ప్రాంతంలో సాయంత్రం 5:30 గంటల ప్రాంతంలో ఈ దాడి జరిగింది. ఈ దాడిలో జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ (జెసిఓ)తో సహ ఇద్దరు అసోం రైఫిల్స్ సిబ్బంది మరణించగా, మరో ఐదుగురు గాయపడ్డారు దుండగుల కోసం అసోం రైఫిల్స్, రాష్ట్ర పోలీసులు సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. గాయపడిన వారిని ఇంఫాల్లోని రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్యం స్థిరంగానే ఉన్నట్లు తెలుస్తోంది.మరోవైపు ఈ ఘటనను మణిపుర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా తీవ్రంగా ఖండించారు. విధి నిర్వహణలో అమరులైన జవాన్ల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. సాయుధ బలగాలపై దాడి చేయడాన్ని హేయమైన చర్యగా మాజీ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ పేర్కొన్నారు. కాన్వాయ్పై దాడి ఘటన షాక్కు గురిచేసిందన్నారు. దుండగులకు కఠిన శిక్ష తప్పదన్నారు.'మన వీర సైనికులపై దాడి జరిగిన విషయం నాకు తీవ్ర కలవరాన్ని కలిగించింది. ఇద్దరు జవాన్లు మరణించడం, మరికొందరు గాయపడటం మనందరికీ క్రూరమైన దెబ్బ. వీరమరణం పొందిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. వారి ధైర్యం, త్యాగం ఎప్పటికీ మన హృదయాల్లో నిలిచిపోతుంది. ఈ ఘోర నేరానికి పాల్పడిన వారిపై అత్యంత కఠినమైన శిక్ష తప్పనిసరిగా విధించాలి' అని ఆయన బీరెన్ సింగ్ అన్నారు.ఈ ఘటనపై అసోం రైఫిల్స్ సంబంధించింది. మణిపుర్లో విధి నిర్వహణలో ఉన్న సిబ్బందిపై దాడి జరిగింది. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన ఎన్బీ సబ్ శ్యామ్ గురుంగ్, రంజిత్ సింగ్ కశ్యప్లకు నివాళులర్పించారు. సైనికుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## అమెరికాకే ఊపిరాడదు

### భారత్‌కు టర్బోఛార్జ్ వీసా ఫీజుపై అమితాబ్ కాంత్ స్పందన



న్యూఢిల్లీ : హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును లక్ష డాలర్లకు పెంచుతూ డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీనిపై నీతి ఆయోగ్ మాజీ సీఈఓ అమితాబ్ కాంత్ స్పందించారు. ఆ చర్య అమెరికానే ఉక్కిరిబిక్కిరి చేస్తుందని వ్యాఖ్యానించారు."ట్రంప్ విధించిన లక్ష డాలర్ల హెచ్-1బీ వీసా ఫీజు యూఎస్ ఆవిష్కరణలకు ఊపిరాడకుండా చేస్తుంది. భారతదేశాన్ని టర్బోఛార్జ్ చేస్తుంది. ప్రపంచస్థాయి ప్రతిభకు తలుపులు మూసేయడం వల్ల అమెరికాలో ఏర్పడాల్సిన ల్యాబ్స్, పేటెంట్లు, ఆవిష్కరణలు, స్టార్టప్లు బెంగళూరు, హైదరాబాద్, పుణె, గురుగ్రామ్కు వచ్చేస్తాయి. దాంతో భారతదేశంలో అత్యుత్తమ వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు వికసిత్ భారత్ దిశగా దేశ పురోగతికి దోహదం చేసే అవకాశం ఉంది. అమెరికాకు నష్టం కలిగించే ఈ నిర్ణయం భారత్కు లాభం చేకూర్చనుంది" అని అమితాబ్కాంత్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. మన దేశానికి మేలు చేకూర్చుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.మాకు గొప్ప ఉద్యోగులు కావాలి: హెచ్-1బీ వీసాల ఫీజులపై ట్రంప్ ట్రంప్ చర్యను ఖండిస్తోన్న యూఎస్ ప్రముఖులు.. ఇదొక నిర్లక్ష్యపూరిత ప్రయత్నం. మన శ్రామికశక్తిని ఎంతోకాలంగా బలోపేతం చేసిన, ఆవిష్కరణలకు దోహదం చేసిన, లక్షలాది మంది అమెరికన్లకు ఉపాధి కల్పించే పరిశ్రమలను ఏర్పాటుచేయడంలో సహాయపడిన అధిక నైపుణ్యం కలిగిన కార్మికులను అమెరికా నుంచి దూరం చేయడమే అవుతోంది.. యూఎస్ కాంగ్రెస్ సభ్యుడు రాజా కృష్ణమూర్తి హెచ్-1బీ ప్రోగ్రామ్ అనేది ఆవిష్కరణలకు ప్రాణాధారం. దానిద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాలెంట్ను అమెరికా ఆకర్షిస్తోంది. ఈ ఫీజు వల్ల ఇకపై అడ్డంకులు ఎదురుకానున్నాయి. భిన్నమైన టాలెంట్ ఆధారంగా నడిచే చిన్న వ్యాపారాలు, స్టార్టప్లను అణచివేస్తుంది. ఆర్థికవ్యవస్థ దూసుకెళ్లేందుకు ఉపకరించే నిపుణులను దూరం చేస్తుంది..అజయ్ భుటోరియా, జోబైడెన్ మాజీ సలహాదారు ఈ నిర్ణయం దురదృష్టకరమని పలువురు నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. సాఫ్ట్వేర్, టెక్ పరిశ్రమకు నష్టం చేకూర్చనుందని అంచనా వేస్తున్నారు. స్టెమ్ కోర్సు ద్వారా యూఎస్ (%ఖూూ%) విద్యాభ్యాసం చేసినవారిపై ఇప్పటికే ఏఐ, టారిఫ్ల ప్రభావం చూపుతుండగా, ఈ ఫీజు పెనుభారం కానుందని చెప్తున్నారు. ఇకపై అమెరికా వేదికగా పనిచేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు జారీ చేసే ఒక్కో వీసాపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సి వస్తుంది. దాంతో ఆ సంస్థలు వారిని నియమించుకునేందుకు మొగ్గు చూపకపోవచ్చని తెలుస్తోంది.

## మలయాళ అగ్ర నటుడు మోహన్ లాల్‌కు అరుదైన గౌరవం



న్యూఢిల్లీ : మలయాళ అగ్ర కథానాయకుడు మోహన్లాల్ను అత్యంత ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు వరించింది. సినీ రంగానికి ఆయన చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించింది. శనివారం కేంద్ర సమాచార, ప్రసారశాఖ ఈ విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. 2023 సంవత్సరానికి గానూ మోహన్లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు అందుకోనున్నారు.ఈ వారం ఓటీటీలో 30కు పైగా చిత్రాలు/సిరీస్లు నటుడు, దర్శకుడు, నిర్మాతగా భారతీయ చలన చిత్రరంగానికి ఆదర్శవంతమైన సేవలను అందించారని పేర్కొంది. మోహన్లాల్ అద్భుత ప్రతిభ, వైవిధ్యం, కృషి, పట్టుదల భారతీయ సినీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అధ్యాయమని కొనియాడింది. సెప్టెంబరు 23న జరిగే 71వ నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ ప్రదానోత్సవంలో మోహన్లాల్ ఈ అవార్డును అందుకోనున్నారు.అవార్డుల రారాజు.. మోహన్లాల్ ఇప్పటివరకూ మొత్తం 6 జాతీయ అవార్డులు గెలుచుకున్నారు. ఉత్తమ నటుడిగా రెండు, స్పెషల్ జ్యూరీ అవార్డులు విభాగాల్లో నాలుగు విభాగాల్లో అవార్డు కైవసం కాగా, నిర్మాతగా 'వానప్రస్థానం' చిత్రానికి మరో అవార్డు వచ్చింది. కేరళ రాష్ట్ర అవార్డులు, ఫిలిం ఫేర్ అవార్డులు ఆయన కొత్తేమీ కాదు. సినిమాకు చేసిన సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం పద్మశ్రీ, పద్మ భూషణ్ అవార్డులతో సత్కరించింది. ఇప్పుడు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుతో ఆయన గౌరవాన్ని మరింత పెంచింది.ప్రధాని మోదీ అభినందనలు మోహన్లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుకు ఎంపికైన సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ ఆయనకు శుభాకాంక్షలు చెప్పారు. ఆయనతో కలిసి దిగిన ఫోటోను పంచుకుంటూ మోహన్లాల్ నట వైవిధ్యాన్ని ప్రధాని ప్రశంసించారు.



"స్వేచ్ఛ నా జన్మహక్కు
దానిని నేను పొందుతాను."
-వినాయక్ దామోదర్ సావర్కర్



"నా దేశాన్ని బానిసలుగా
చేయనివ్వను."
-మంగళ్ పాండే



"బలం లేకపోతే విశ్వాసం
చెడ్డది కాదు, విశ్వాసం
లేకుండా బలం పనికిరాదు."
-మౌలానా అబుల్ కలాం ఆజాద్



# ఆకట్టుకుంటున్న 18వ గ్రాండ్ నర్సరీ మేళా

● పచ్చదన ప్రియులకు కనులపండుగ ● సాగర తీరంలో అద్భుత ప్రదర్శన

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో 18వ గ్రాండ్ నర్సరీ మేళా సందర్శకులను ఆకర్షిస్తోంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి తీసుకొచ్చిన అరుదైన మొక్కలు, సేంద్రీయ ఎరువులు, విత్తనాలు, ఔషధ మొక్కలు, అలంకార మొక్కలు, విదేశీ పండ్ల రకాలు, పూల మొక్కలు సహా 150కి పైగా స్టాల్స్‌లో వివిధ ఉత్పత్తులు ప్రదర్శనకు ఉంచారు. హుసేన్ సాగర్ తీరంలో ఈ అద్భుతమైన పచ్చదన ప్రదర్శన సందడిగా సాగుతోంది. ఇండోర్, అవుట్‌డోర్ మొక్కలు, బోన్సాయ్, క్రీపర్స్, వాటర్ లిల్లీస్, ఎగ్జాటిక్ ప్లాంట్స్, కోకో పీట్, గార్డెన్ పరికరాలు, పూల కుండీలు, స్టాండ్లు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. ఆధునిక సాంకేతికతలైన వర్టికల్ గార్డెనింగ్, టెర్రస్ గార్డెనింగ్‌పై పరికరాలు అందుబాటులో ఉన్నాయి. ఏపీ, కోల్‌కతా, ఢిల్లీ, హర్యానా, ముంబై, బెంగళూరు, పుణె, షిర్డీ, కడియం, చెన్నై, వెస్ట్ బెంగాల్ వంటి ప్రాంతాల నుంచి వచ్చిన పూల మొక్కలు కొలువుదీరాయి. వెస్ట్ బెంగాల్‌లోని కాలీపంగ్ నుంచి తీసుకొచ్చిన ఎగ్జాటిక్ ప్లాంట్స్ స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**విలువైన మొక్కలు, అందుబాటు ధరలు**

ఈ ప్రదర్శనలో రూ.30 నుంచి రూ.3 లక్షల వరకు విలువైన మొక్కలు అందుబాటులో ఉన్నాయి. కాంక్రీట్ జంగిల్‌గా మారిన నగరాల్లో టెర్రస్ గార్డెనింగ్‌లో పెంచడానికి అనువైన అరుదైన రుద్రాక్ష, మందారం, బే లీఫ్, ఔషధ మొక్కలు, హైబ్రిడ్ రకాలు, విదేశీ పండ్ల మొక్కలు సహా వివిధ రకాల అలంకార మొక్కలు, పండ్ల, పూల మొక్కలు ఈ మేళాలో సందర్శకులను ఆకర్షిస్తున్నాయి. నగరవాసులు, గృహిణులు, యువత ఈ మేళాను సందర్శించి, సిటీ గార్డెనింగ్, సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన పెంచుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.

**పచ్చదనం, సేంద్రీయ జీవనం పట్ల ఆసక్తి**

వాతావరణ మార్పుల నేపథ్యంలో పర్యావరణ సంరక్షణ, పచ్చదనం పెంపొందించేందుకు ప్రజల్లో అవగాహన పెరుగుతోంది. రసాయన ఎరువులకు ప్రత్యామనాయంగా సహజ, సేంద్రీయ ఎరువుల వాడకం ద్వారా ఉత్పత్తి చేసిన పంటలు, ఆహారంపై ఆసక్తి పెరుగుతోంది. ఈ క్రమంలో ఈ మేళాలో వేపపిండి, కానుగ పిండి, ఆముదం, ఆవాల పొడి, సీతాఫలం విత్తనాల పొడి వంటి సేంద్రీయ ఎరువులు, సేంద్రీయ పురుగుమందులు నర్సరీ మేళాలో అందుబాటులో ఉన్నాయి.

**సందర్శకుల్లో ఉత్సాహం**

"మొక్కలు పెంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం, సేంద్రీయ జీవనం



సాధ్యమవుతుంది. ఇంట్లో టెరారియం వంటి చిన్న ఎకోసిస్టమ్‌ను సృష్టించడం ద్వారా పచ్చదనాన్ని పెంచవచ్చు," అని ఓ నర్సరీ నిర్వాహకుడు తెలిపారు. సందర్శకులు నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి, అరుదైన మొక్కలు, విత్తనాలు, సేంద్రీయ ఎరువులను కొనుగోలు చేస్తున్నారు. "షో ప్రారంభంలో వస్తే తాజా మొక్కలు, కావలసిన రకాలు సులభంగా దొరుకుతాయి. గార్డెనింగ్ చేయడం వల్ల మనసు ఆహ్లాదంగా ఉంటుంది," అని ఓ సందర్శకుడు చెప్పారు. "చెట్ల ప్రేమికులు, గార్డెనింగ్ ఔత్సాహికులు తప్పకుండా ఈ మేళాను సందర్శించాలి. పాట్స్, పాటింగ్ మిక్స్‌ల నుంచి అన్ని రకాల మొక్కల వరకు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి," అని నర్సరీ మేళా ఇంచార్జ్ ఖాలీద్ అహ్మద్ వివరించారు.

# సింగరేణి ఉద్యోగులకు దసరా ఆఫర్..




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : సింగరేణి ఉద్యోగులకు గుడ్ న్యూస్. దసరా పండుగ వేళ సింగరేణి సంస్థ యాజమాన్యం కీలక ప్రకటన చేసింది. ఉద్యోగులకు దసరా పండుగను పురస్కరించుకుని పండుగ అడ్వాన్స్ చెల్లించాలని నిర్ణయించింది. ఈ మేరకు సింగరేణి యాజమాన్యం శనివారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. సింగరేణిలో పని చేస్తున్న అర్హులైన రెగ్యూలర్ సిబ్బందికి రూ. 25 వేలు ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే, తాత్కాలిక కార్మికులకు రూ. 12,500 ఇవ్వనున్నట్లు యాజమాన్యం తెలిపింది. ఈ మొత్తం డబ్బులను ఈ నెల 23వ తేదీన జమ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

**సీఎంను కలిసిన సింగరేణి గుర్తింపు సంఘం ప్రతినిధులు..**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సింగరేణి గుర్తింపు సంఘం ప్రతినిధులు కలిశారు. కొత్తగూడెం ఎమ్మెల్యే, యూనియన్ గౌరవాధ్యక్షుడు కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో సీఎంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సింగరేణి అంశాలపై కీలక చర్చలు జరిపారు. సింగరేణి లాభాల వాటా 35 శాతం చెల్లించాలని సీఎంను విజ్ఞప్తి చేశారు. దీనికి సీఎం కూడా సానుకూలంగా స్పందించారు.



# భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు

## మరమ్మతులకు అంచనా ఖర్చు రూ.720 కోట్లు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా రహదారులు దెబ్బతిన్నాయి. సీడీ (క్రాస్ డ్రైనేజీ), కాజ్ వే, మైనర్ బ్రిడ్జీలు, కల్వర్టులు కోతకు గురయ్యాయి. ఇప్పుడు వర్షాలు తగ్గుముఖం పట్టడంతో దెబ్బతిన్న రోడ్లు, సీడీ వర్క్స్, బ్రిడ్జీలకు తాత్కాలిక మరమ్మతులు, శాశ్వత పనులు చేపట్టేందుకు రోడ్లు భవనాల శాఖ సిద్ధమవుతున్నది. ఇంజినీరింగ్ అధికారులు అందుకు సంబంధించిన అంచనా నివేదికలను రూపొందించారు. త్వరలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డితో సమావేశమై చేపట్టాల్సిన పనులను వివరించేందుకు సిద్ధమవుతున్నారు. వాటికి సంబంధించిన నిధుల మంజూరుకు అనుమతులు తీసుకొని పనులు చేపట్టాలని భావిస్తున్నారు.

**వెయ్యి కి.మీ పైగా..** హైదరాబాద్ మినహాయించి ఉమ్మడి 9 జిల్లాల పరిధిలో 961 చోట్ల రోడ్లు, సీడీ వర్క్స్, బ్రిడ్జీలు, కాజ్ వే, మైనర్ బ్రిడ్జీలు, కల్వర్టులు దెబ్బతిన్నాయి. వెయ్యి కిలోమీటర్లకు పైగా రహదారులు ధ్వంసమైనట్టు ఇంజినీరింగ్ అధికారులు గుర్తించారు. ఎక్కడెక్కడ ఎన్ని కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయి? ఎన్ని కల్వర్టులు కూలాయి? ఎన్ని చోట్ల సిమెంట్ వర్కులు వరద ఉధృతికి కొట్టుకుపోయాయి? బ్రిడ్జీలకు ఏ మేరకు నష్టం వాటిల్లిందో సమగ్రంగా నివేదికలు తయారు చేశారు ఎన్ని రోజుల్లో పూర్తి చేయనున్నారో కూడాఅందులో వివరించారు. వీటిలో కొన్నింటికి తాత్కాలిక మరమ్మతులు చేపట్టేందుకు రూ.64.88 కోట్లు, శాశ్వత రిపేర్స్ కు రూ.720.72 కోట్ల అంచనాలతో నివేదికలో పొందుపరిచారు. అంచనాల ప్రకారం నిధులు మంజూరు చేస్తే.. యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని నిర్ణయించినట్లు అధికారులు పేర్కొంటున్నారు. తాత్కాలిక మరమ్మతులకు రూ.64.88 కోట్లు అవకాసం కావచ్చని సమాచారం. ముఖ్యంగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు రోడ్లకు పెద్ద పెద్ద గుంతలు ఏర్పాడ్డాయి. వీటికి తాత్కాలిక మరమ్మతులు చేపట్టేందుకు రూ.64.88 కోట్ల అంచనాలతో నివేదికలు రూపొందించారు. తాత్కాలిక మరమ్మతుల్లో మెదక్, ఖమ్మం మొదటి రెండు స్థానాల్లో ఉన్నాయి. నిజామాబాద్, మహబూబ్ నగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్, నల్లగొండ జిల్లాలో రోడ్లకు ఏర్పడిన గుంతలను కంకర, తారుతో పూడ్చేందుకు ఈ నిధులు ఖర్చు చేయనున్నట్లు నివేదికలో పొందుపర్చినట్లు తెలిసింది. అంతే కాకుండా బ్రిడ్జీలపై రంధ్రాలు ఏర్పడిన చోట్ల కూడా తాత్కాలిక మరమ్మతులు అవసరమని పేర్కొంటున్నారు.

## వసతి గృహాల్లో టాయిలెట్లు కట్టించలేని

# మీకు ప్రోటోకాల్ గుర్తొచ్చిందా?

● విద్యార్థులను బయటికి పంపే హక్కు కాంగ్రెస్ నాయకులకు ఎవరిచ్చారు? ● కాంగ్రెస్ నాయకుల చర్యను ఖండిస్తున్నాం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రభుత్వ వసతి గృహాల్లో కనీసం విద్యార్థులకు టాయిలెట్లు కట్టించలేని కాంగ్రెస్ నాయకులకు ప్రోటోకాల్ గుర్తొచ్చిందా అంటూ బీఎస్పీ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు బొడిగెలి శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేట పట్టణ కేంద్రంలోని ఎర్రగుట్ట సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో కాంగ్రెస్ నాయకులు చేసిన చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రోటోకాల్ పాటించని అధికారులపై చట్టపరంగా పిర్యాదు చేయాలి గానీ ఎమ్మెల్యే మెప్పు కోసం బ్యానర్లు చింపి విద్యార్థులను బయటికి పంపి గేట్లు తాళం వేసే అధికారం కాంగ్రెస్ నాయకులకు ఎవరిచ్చారని మండిపడ్డారు.ఒక ప్రభుత్వ అధికారితో ఎమ్మెల్యే గారికి క్షమాపణ చెప్పించిన కాంగ్రెస్ నాయకులు ప్రజలకు ఇచ్చిన తప్పుడు హామీలపై ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రజా పాలన పేరుతో ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ఇట్లాంటి దౌర్జన్యాలను ప్రజలు సహించరని,హెచ్చరించారు.తక్షణమే కాంగ్రెస్ నాయకులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# ఆల్మట్టి ఎత్తు పెంపు నిర్ణయం కాలేదని చెప్పటం అబద్ధం

● ఈ విషయంలో సీఎం రేవంత్ సుప్రీంకోర్టుకు వెళ్లకపోతే మేము సుప్రీంకు వెళ్తాం ● తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : అల్మట్టిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లకపోతే జాగృతి తరపున మేము సుప్రీంకోర్టుకు వెళ్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. అల్మట్టి విషయంలో రేవంత్ రెడ్డి పాలమూరు పులినా? లేక పోతే పేపర్ పులినా అనేది తేలుతుందన్నారు. బనకచర్లపై సుప్రీంకోర్టుకు వెళ్తామన్నట్లుగానే అల్మట్టిపై కూడా వెళ్తామని కవిత స్పష్టం చేశారు. కృష్ణానది సగం తెలంగాణకు ప్రాణదాయనిగా ఉందని, ఉమ్మడి ఏపీలో కృష్ణానది జలాల్లో తెలంగాణ వాటా కోసం పోరాటం చేశామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఈ మేరకు శనివారం బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఏమన్నారంటే..ఉమ్మడి ఏపీలో కేసు వేస్తేనే స్టే వచ్చింది.

ఇప్పుడు కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తు పెంచడానికి లక్షా 30వేల ఎకరాలు సేకరించడానికి సిద్ధమైంది. 5 మీటర్ల ఎత్తు పెంచి 100 టీఎంసీల నీటిని నిల్వ చేసుకోవాలని కర్ణాటక ప్రభుత్వం భావిస్తోంది. అదే జరిగితే కృష్ణా నదిలో తెలంగాణ ప్రాంతం వాళ్ళు క్రికెట్ ఆడుకోవడం తప్ప చేసేది ఏం లేదు. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తు పెంచాలని తీసుకున్న నిర్ణయంపై మహారాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం తెలిపింది. మహారాష్ట్రలో రెండు జిల్లాలు మునుగుతాయని అక్కడి సీఎం స్పష్టంగా చెప్పారు. తెలంగాణ సీఎంకు మాత్రం మన రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్న విషయం ఎందుకు తెలియటం లేదో? తెలంగాణ ప్రభుత్వం ఏం చేస్తుందో ప్రజలు గమనించాలి. పాలమూరు పులిబిడ్డ రేవంత్ రెడ్డి ఉమ్మడి పాలమూరు, కృష్ణా నది ప్రాజెక్టులకు ఒక్క రూపాయి ఇవ్వలేదు.

కాంగ్రెస్ సుప్రీం సోనియాగాంధీతో కర్ణాటక సీఎం సిద్ద రామయ్యకు ఫోన్ చేపించి అల్మట్టి ఎత్తు పెంచడాన్ని ఆపాలి. హైదరాబాద్ లో కృష్ణా నది బోర్డు మీటింగ్ ఉంది. ఈ సమావేశానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు సీఎం పాల్గొని అల్మట్టికి వ్యతిరేకంగా వాదనలు వినిపించాలి. రేవంత్ రెడ్డి అవసరం లేని వాటికి సుప్రీంకోర్టుకు వెళ్తారు. ఈ విషయంలో ఏం చేస్తారో చెప్పాలని కవిత అన్నారు. గ్రూప్-1 విషయంలో అవసరం లేకపోయినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం డివిజన్ బెంచికి వెళ్ళిందన్నారు. గోదావరి నీళ్లను చంద్రబాబుకు రేవంత్ రెడ్డి అప్పగించారు. ఏపీ చీఫ్ సెక్రటరీగా పనిచేసిన ఆదిత్య నాథ్ దాస్‌ను తెలంగాణ ఇరిగేషన్ సలహాదారుగా పెట్టుకోవడంతోనే ఇబ్బందులు వస్తున్నాయి. ఆయనకు తెలంగాణ మీద ఎందుకు ప్రేమ ఉంటుంది. ఆ అధికారిని తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం. ముఖ్యమంత్రి ఈ విషయంలో తెలంగాణ మీద ఉన్న ప్రేమను నిరూపించుకోవాలన్నారు. అల్మట్టి ఎత్తు పెంపు నిర్ణయం కాలేదని చెప్పటం అబద్ధం అన్నారు. కర్ణాటక ప్రభుత్వం కేబినెట్ లో నిర్ణయం తీసుకొని రూ. 70 వేల కోట్లను కూడా దశల వారీగా విడుదల చేయనుంది. భూసేకరణకు కూడా ప్రణాళిక సిద్ధం చేశారు.

అయినా కూడా నిర్ణయం కాలేదని చెబుతున్నారంటే...మహబూబ్ నగర్ వాసులకు సీఎం ద్రోహం చేస్తున్నట్టే. బీసీల విషయంలో ముఖ్యమంత్రి గారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటి వరకు ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదు. రిజర్వేషన్ల విషయాన్ని పట్టించుకోకపోతే జాగృతి ఆధ్వర్యంలో మంత్రులు, సీఎం ఇళ్లను ముట్టడిస్తాం. బీఆర్ఎస్ నుంచి వచ్చిన పదవి వద్దని స్పీకర్ ఫార్మాట్ లోనే రాజీనామా చేశాను. ఛైర్మన్ గారే డిలే చేస్తున్నారు.

మళ్లీ రాజీనామా ఇవ్వమంటే ఇస్తాను. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చు. ఎంతమంది జై బీసీ అంటే అంత త్వరగా బీసీలకు న్యాయం



జరుగుతుంది. పార్టీలో నాకు జరిగిన ఇబ్బందులపై సీఎం ఏమన్నారో నాకు తెలియదు. కానీ పార్టీలో నన్ను ఇబ్బందులు పెట్టారని తెలంగాణ ప్రజలకు తెలుసు. హరీష్ రావు మీడియా, బీఆర్ఎస్ సోషల్ మీడియా, సంతోష్ రావు సీక్రెట్ మీడియా నాపైన దాడి చేస్తున్నాయి. గత సంవత్సరం రాజకీయ కారణాలతో బతుకమ్మను జరుపుకోలేకపోయాం. ఇప్పుడు జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలకు హాజరు అవుతున్నాను.

స్వంత ఊరు నుంచి ఆహ్వానం వచ్చింది కాబట్టే చింతమడకకు బతుకమ్మ ఉత్సవాలకు వెళ్తున్నా. నేను చింతమడకకు వెళ్లడాన్ని రాజకీయ కోణంలో చూస్తారని తెలుసు. గత ప్రభుత్వం దసరాకు బతుకమ్మ పేరుతో చీరలు ఇచ్చింది. రేవంత్ రెడ్డి నేను సీఎం అయితే రెండు బతుకమ్మ చీరలు ఇస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే బతుకమ్మ చీరలకు ఇందిరమ్మ పేరు పెట్టవద్దు బతుకమ్మ పేరునే కొనసాగించాలి...లేకపోతే తెలంగాణ ఆడబిడ్డ పేరు పెట్టాలి. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేశారు. దశలవారీగా పేర్లు మారుస్తూ...తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీస్తున్నారని కవిత అన్నారు.

## తెలంగాణలో 10 పార్టీలకు

# గుర్తింపు రద్దు హెచ్చరిక

● నోటీసులు అందుకున్న ప్రధాన పార్టీలు ● పత్రాలు సమర్పించకపోవడం కారణంగా చర్యలు ● రాష్ట్ర రాజకీయాల్లో ప్రభావం, పారదర్శకత కోసం ఈసీ ప్రయత్నం




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ ఎన్నికల సంఘం రాష్ట్రంలోని పలు చిన్న పార్టీలకు గుర్తింపు రద్దు హెచ్చరికగా నోటీసులు జారీ చేసింది. ఎన్నికల నియమావళి ప్రకారం, అవసరమైన పత్రాలు సమర్పించని లేదా షరతులు పూర్తి చేయని పార్టీలు ఈ చర్యకు లక్ష్యమయ్యాయి. నోటీసులు అందుకున్న ప్రధాన పార్టీల్లో బహుజన రాష్ట్రమ్ సమితి (హైదరాబాద్), ఇండియన్ రక్షక నాయకుడు పార్టీ (నారాయణపేట), జై మహా భారత్ పార్టీ (జోగులాంబ గద్వాల్), జై స్వరాజ్ పార్టీ (రంగారెడ్డి), మజ్లిస్ మార్కజ్-ఏ-సియాసీ పార్టీ (హైదరాబాద్), నవ ప్రజా రాజ్యం పార్టీ (ఆదిలాబాద్), న్యూ ఇండియా పార్టీ (పెద్దపల్లి), ప్రజా స్వరాజ్ పార్టీ (రంగారెడ్డి), శ్రమజీవి పార్టీ (మేడ్చల్-మల్కాజిగిరి) మరియు తెలంగాణ ఇంటి పార్టీ (నల్గొండ) ఉన్నాయి.

ఎన్నికల సంఘం ఈ పార్టీలకు ఇచ్చిన నోటీసులలో, గుర్తింపు నిల్వ చేయాలంటే అవసరమైన పత్రాలను సమయానికి సమర్పించాల్సిన ఆదేశం ఉందని స్పష్టం చేసింది. నిర్లక్ష్యం కొనసాగిస్తే, ఈ 10 పార్టీల గుర్తింపు రద్దు చేయడం సాధ్యమని అధికారులు హెచ్చరించారు. చిన్న పార్టీలు సాధారణంగా స్థానిక రాజకీయాల్లో ప్రభావవంతమైనవిగా ఉండటంతో, ఈ నిర్ణయం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ చర్య ద్వారా ఎన్నికల ప్రమాణాల పట్ల కట్టుబాటును సుస్థిరం చేయడం, రాష్ట్రంలో పారదర్శక రాజకీయ వ్యవస్థను నెరవేర్చడం లక్ష్యంగా ఉందని ఎన్నికల సంఘం సూచించింది.



# నేటి నుంచి బతుకమ్మ సందడి..

నేటి నుంచి తెలంగాణ ప్రాంతంలో ప్రతి ఇంట్లో బతుకమ్మ పండుగ సందడి మొదలు కానుంది. ఇంతకీ మీకు ఎప్పుడైనా అనుమానం వచ్చిందా? ఇంతకీ ఈ బతుకమ్మ పండుగ తెలంగాణలో ఎందుకు ఇంత ప్రత్యేకమైనది అని.. అసలు బతుకమ్మ కథ ఏంటి అని ఎప్పుడైనా ఆలోచించారా.. మన పూర్వికలు బతుకమ్మ కథను తిరొొక్కతీర్ల చెప్పిండ్రు.. అయితే అసలైన బతుకమ్మ కథ ఎక్కడికెళ్లి ప్రారంభం అయ్యిందో ఈ స్టోరీలో తెలుసుకుందాం..

**రాష్ట్రకూటుల ఏలుబడిలో తెలంగాణ..**

చరిత్రలో మన తెలంగాణ ప్రాంతాన్ని రాష్ట్రకూట రాజులు పరిపాలించే వారిని చెప్పబడింది. వీళ్ల దగ్గర వేములవాడ చాళుక్యలు సామంతులుగా ఉండేవారు. ఆ సమయంలో చోళులకు, రాష్ట్రకూటులకు యుద్ధం జరిగింది. అప్పుడు వేములవాడ చాళుక్యలు రాష్ట్రకూటులకు మద్దతుగా నిలిచి పోరాడారు. అనంతర కాలంలో అంటే.. క్రీస్తు శకం 973లో ఈ చాళుక్యరాజైన తైలపాడు రాష్ట్రకూటుల చివరి రాజు అయిన కర్కుడిని ఖతం చేసి కళ్యాణి చాళుక్య రాజ్యాన్ని తెలంగాణ ప్రాంతంలో నెలకొల్పాడు. క్రీస్తు శకం 997లో తైలపాడు మరణించడంతో అతని కుమారుడైన సత్యాస్రాయుడు రాజు అయ్యారు. అప్పుడు వేములవాడలో ప్రసిద్ధి చెందిన రాజరాజేశ్వరస్వామి ఆలయం ఉండేది. ఆపదల్లో ఉన్నవారు స్వామివారిని దర్శించుకుంటే చల్లగా చూస్తారనే నమ్మకం ప్రజల్లో బలంగా ఉండేది.

**చోళరాజు కూడా స్వామి భక్తుడే..**

ప్రజలే కాదు చోళరాజు పరాంతక సుందరచోళా కూడా రాష్ట్రకూటుల నుంచి తనకు ఆపద తలెత్తినప్పుడు స్వామివారికి భక్తుడిగా మారిపోయాడనే కథ కూడా ప్రచారంలో ఉంది. స్వామివారే తనను కాపాడారని విశ్వసించి.. అనంతర కాలంలో ఆయన తన కుమారుడికి రాజరాజ అని నామకరణం చేశాడు. ఆ రాజరాజ చోళానే క్రీస్తు శకం 985 నుంచి 1014 వరకు రాజ్యాన్ని పరిపాలించాడని చరిత్ర చెబుతోంది. అతని కుమారుడైన రాజేంద్రచోళ సత్యాస్రాయపై జరిపిన యుద్ధానికి సేనాధిపతిగా వ్యవహరించి విజయం సాధించాడు. ఆ విజయానికి గుర్తుగా రాజేశ్వరి ఆలయాన్ని కూల్చేసి అందులోని భారీ శివలింగాన్ని తన తండ్రికి బహుమతిగా ఇచ్చాడు. తన కొడుకు కానుకగా ఇచ్చిన శివలింగం కోసం ఆయన క్రీస్తు శకం 1006లో బృహదేశ్వరాలయాన్ని నిర్మాణాన్ని ఆ భారీ శివలింగాన్ని ఆ ఆలయంలో ప్రతిష్ఠించాడు. ఇప్పటికీ వేములవాడలోని భీమేశ్వరాలయ శివలింగానికి, బ్రిహదేశ్వరాలయంలోని శివలింగానికి మధ్య సారూప్యతను చూడచ్చు.

**దు:ఖానికి ప్రతీకగా బతుకమ్మ..**

వేములవాడ నుంచి శివలింగాన్ని పార్వతిదేవి నుంచి వేరుచేసి తంజావూరుకు తరలించినందుకు తెలంగాణ ప్రజల మనసు తీవ్ర వేదనకు గురైంది. తెలంగాణ ప్రజలు బృహదమ్మ (పార్వతి) నుంచి శివలింగాన్ని వేరుచేసినందుకు, తమ దు:ఖాన్ని చోళులకు తెలియజేస్తూ మెరూ పర్వతంలా పూలను పేర్చి బతుకమ్మను నిర్వహించడం మొదలుపెట్టారు. అలా ప్రతి ఏడాది బతుకమ్మను జరపడం ఆనవాయితీగా మార్చుకున్నారు. దాదాపు 1000 సంవత్సరాల నుంచి బతుకమ్మను తెలంగాణవాసులు జరుపుకుంటున్నారని చరిత్ర చెబుతుంది. బతుకమ్మ పేరు కూడా బృహదమ్మ నుంచి వచ్చినదే అని. బతుకమ్మ సందర్భంగా గౌరమ్మను పసుపు రంగు పూలతో పేర్చి తొమ్మిది రోజుల పాటు ఆటపాటలాడి పూలను నీటిలో వదులుతున్నారు. శివుడు లేని పార్వతి గురించి పాటలగా పాడుతూ బతుకమ్మను జరుపుకోవడం తెలంగాణ వాసుల చరిత్రలో భాగం అయ్యింది.

**బతుకమ్మ అంటే ఆడబిడ్డల పండుగ..**

'బతుకమ్మ' పండుగను తెలంగాణా రాష్ట్రంలో భాద్రపదమాస అమావాస్య నుంచి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. సద్దుల బతుకమ్మ పండుగ దసరాకి రెండు రోజుల ముందు వస్తుంది. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిన తరువాత బతుకమ్మను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు. తెలంగాణలో రేపటి నుంచి బతుకమ్మ సంబురాలు ప్రారంభం కానున్నాయి. తొమ్మిది రోజుల పాటు ఆడబిడ్డలు పూల పండుగతో సందడి చేయనున్నారు. ఎక్కడెక్కో పూసిన పూలు ఓ దగ్గరకు చేరనున్నాయి.. రంగు రంగుల్లో మురిసినున్నాయి. బతుకమ్మ అంటే ఆడబిడ్డల పండుగ.. బతుకమ్మ అంటే ప్రకృతి పండుగ.. పువ్వుల్లాంటి ఆడబిడ్డలు ప్రకృతి ఒడిలో పూసిన పూలతో చేసుకునే సంబురం బతుకమ్మ పండుగ. ప్రకృతిని అరాధించే అతి పెద్ద పండుగ బతుకమ్మ పండుగ. పూలు బాగా వికసించే కాలంలో, జలవనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో బతుకమ్మ పండుగ వచ్చి, భూమితో, జలంతో, మానవ అనుబంధానికి చిరునామాగా నిలుస్తుంది. ఈ పండుగను తెలంగాణ ప్రాంతం జనాలు సంబరంగా జరుపుకుంటారు.

## తాటాకు చెప్పుళ్లకు భయపడం ..

● పార్టీ కోసం ప్రజలకోసం పనిచేస్తాం
● జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో గాదరి కిషోర్ విచారణ ముగింపు
● సీఎం రమేష్‌పై వ్యాఖ్యల కేసులో మాజీ ఎమ్మెల్యే హాజరు
● నాపై కుట్రపూరితంగా కేసు పెట్టారు" -గాదరి కిషోర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి :జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌పై విచారణ జరిగింది. సీఎం రమేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారనే కేసులో ఆయన శనివారం విచారణకు హాజరయ్యారు. సుమారు 30 నిమిషాల పాటు పోలీసులు ఆయనను ప్రశ్నించారు. విచారణ అనంతరం మీడియాతో మాట్లాడిన గాదరి కిషోర్ మాట్లాడుతూ.. "మా నాయకుడు కేటీఆర్‌పై సీఎం రమేష్ దూషణలు చేశారు. దానికి సమాధానంగా నేను మాట్లాడాను. కానీ నాపై కుట్రపూరితంగా కేసు నమోదు చేశారు. నేను అనని వ్యాఖ్యలను వీడియోల రూపంలో చిత్రీకరించి నాపై ఆరోపణలు మోపారు" అని అన్నారు."ఆయన టీడీపీ ఎంపీనా? బీజేపీ ఎంపీనా? అర్థం కాని స్థితిలో ఉన్నారు. రాజకీయాలకన్నా వ్యాపారాల మీదే ఆయన దృష్టి ఉంది. కేటీఆర్‌పై వ్యక్తిగత దూషణలు చేశారు. మేము మాత్రం పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేస్తాం. తాటాకు చెప్పుళ్లతో మమ్మల్ని భయపెట్టలేరు" అని స్పష్టం చేశారు. తాను చట్టాలను గౌరవిస్తానని, అందుకే ఈరోజు విచారణకు హాజరయ్యానని గాదరి కిషోర్ తెలిపారు. "పోలీసులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చాను" అని ఆయన వెల్లడించారు.

# పాక్‌తో కాదు.. పశ్చిమ దేశాలతో పోటీపడాలి.. చైనా, జపాన్‌లను చూసి నేర్చుకోవాలి

● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ● మోడీ ది మీడియా మేనేజ్‌మెంటే... మందిర్ మస్జిద్ కాదు..
● తెలంగాణలో రీకాల్, రీగ్రెట్, రివోల్ట్ నడుస్తోందన్న కేటీఆర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : యువత ఆకాంక్షలను ప్రభుత్వాలు విస్మరిస్తే, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు వచ్చే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె. తారక రామారావు హెచ్చరించారు. దేశ యువత ఆకాంక్షలు ఆకాశాన్ని తాకుతుంటే, పాలకుల ఆలోచనలు మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల చుట్టూనే తిరుగుతున్నాయని విమర్శించారు. ప్రజల మౌలిక భావోద్వేగాలను రెచ్చగొడుతూ, మందిర్-మస్జిద్, ఎవరు ఏం తింటున్నారు? ఎవరేం కట్టుకుంటున్నారన్న అంశాలపై ప్రజల దృష్టిని మళ్లించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజయం సాధించారని ఆరోపించారు. దేశ భవిష్యత్తుకు కీలకమైన అభివృద్ధి, ఆవిష్కరణలను మోడీ గాలికొదిలేశారన్నారు. చైనా, జపాన్, అమెరికా వంటి పశ్చిమ దేశాలతో పోటీపడి వారిని అధిగమించే ప్రయత్నం చేయాలే తప్ప, మనకన్నా వెనుకబడిన దేశాలతో పోల్చుకుని సంతృప్తి చెందడం సరికాదన్నారు. శనివారం ముంబైలో జరిగిన ఎన్డీ టీవీ సదస్సులో కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జెన్-జీ ఆలోచనలు, దేశ యువత ఆకాంక్షలు, ప్రభుత్వాల పాత్ర వంటి అంశాలపై తనదైన శైలిలో అద్భుతంగా ప్రసంగించి సభికులను ఆకట్టుకున్నారు. ప్రస్తుత తరం యువత (జెన్-జీ) కేవలం డిజిటల్ మీడియాకే పరిమితం కావద్దన్న కేటీఆర్, సమాజం పట్ల అపారమైన బాధ్యతతో పనిచేయాలన్నారు. జెన్-జీ శక్తిని తక్కువ అంచనా వేయద్దని పాలకులను హెచ్చరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 400 ఎకరాల అటవీ భూమిని అమ్మాలని ప్రయత్నిస్తే, సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు అద్భుతంగా పోరాడి ప్రభుత్వ మెడలు వంచిన విషయాన్ని గుర్తుచేశారు. చివరికి సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని ఆ భూముల విక్రయాన్ని నిలిపివేసిందన్నారు. ఇదే జెన్-జీ పవర్ అన్నారు. సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే యువత, రాజకీయాల్లోకి కూడా రావాలన్నారు. "రాజకీయాలు మీ భవిష్యత్తును నిర్ణయిస్తున్నప్పుడు, మీరే ఎందుకు రాజకీయాలను నిర్ణయించలేరు?" అని కేటీఆర్ యువతకు పిలుపునిచ్చారు.

ప్రపంచం అంతా ముసలితనంలో ఉంటే భారతదేశం మాత్రం యువరక్తంతో ఉరకలెత్తుతోందన్నారు కేటీఆర్. ఈ యువశక్తిని దేశ నిర్మాణానికి వాడుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1985లో చైనా, భారత ఆర్థిక వ్యవస్థలు దాదాపు సమానంగా ఉండేవన్నారు. అప్పుడు చైనా తలసరి ఆదాయం 300 డాలర్లు అయితే మనది 500 డాలర్లు. కానీ 40 ఏళ్ల తర్వాత చూస్తే, ఇండియా ఆర్థిక వ్యవస్థ 4 ట్రిలియన్ డాలర్లకే పరిమితం అయితే, చైనా 20




ట్రిలియన్ డాలర్లకు ఎదిగింది. ఇవాళ చైనా తలసరి ఆదాయం 13,000 డాలర్లు అయితే మనది కేవలం 2,700 డాలర్లే అన్నారు. చైనా మనల్ని ఎలా దాటిపోయిందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు.

అమెరికా, యూరప్‌లతో చైనా పోటీపడితే, మనం మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లతో పోల్చుకుని మురిసిపోతున్నాం" అన్నారు.అణుబాంబు దాడితో సర్వనాశనమైన జపాన్, కేవలం 23 ఏళ్లలోనే విధ్వంసం నుంచి వికాసం వైపు పయనించిందని కేటీఆర్ గుర్తుచేశారు. 1945లో హీరోషిమా, నాగసాకిలపై అణుదాడి జరిగి లక్షలాది మంది చనిపోయినా జపాన్ కుంగిపోలేదన్నారు.

## మా బంగారు

# బతుకమ్మ

## అంబరాల అంచులని తాకే సంబరాల పూలపండుగ...



**ప్రకృతితో మమేకమయ్యే గ్రామీణ జీవనానికి ప్రతీక బతుకమ్మ పండుగ. రోజుకో రీతిలో పూలను పేర్చి, ఆట పాటలతో అమ్మను కొలిచే ఈ పండుగకు తెలంగాణ యావత్తూ పూల వనంలా మారిపోతుంది. ప్రతి సంవత్సరం భాద్రపద అమావాస్య రోజున బతుకమ్మ వేడుకలు మొదలవుతాయి. మహాలయ అమావాస్యగా, పితృ అమావాస్యగా పేర్కొనే ఈ రోజును తెలంగాణలో 'పెత్రామస' అని వ్యవహరిస్తారు. బతుకునిచ్చే తల్లిగా గౌరీ దేవిని 'బతుకమ్మ' పేరుతో ఆరాధిస్తారు. ముందు రోజే పూలను కోసి తెచ్చి, నీళ్ళలో వేస్తారు. మరుసటి రోజు వాటితో బతుకమ్మను అలంకరిస్తారు. అందుకే... తొలి రోజు బతుకమ్మను 'ఎంగిలిపూల బతుకమ్మ' అంటారు. పూలతో చక్కగా బతుకమ్మను పేర్చి, తమలపాకులు ఉంచి, పసుపుతో తయారు చేసిన బతుకమ్మను దానిపై పెట్టి పూజలు చేస్తారు. తొమ్మిది రోజులు సాగే ఈ వేడుకల్లో రకరకాల ప్రసాదాలను బతుకమ్మకు నివేదిస్తారు.**

భారతదేశం ఆధ్యాత్మిక వారసత్వ సంపదకి పుట్టినిల్లు. సంస్కృతి, సంప్రదాయాల్లో ఎప్పుడూ ముందుంటుంది, ముఖ్యంగా మన దేశంలో పండుగలు వస్తే ఆ సంబరాలు, ఇంటింటా కుటుంబ సభ్యుల హడావిడి, ఆత్మీయ వ్యక్తుల పలకరింపులు, ప్రియమైన వారి కలయకలుతో, పిల్లల ఆటపాటలు సెలవలు మొదలైన వాటితో నిండిపోయుంటుంది. సెప్టెంబరు, అక్టోబరు నెలలు తెలంగాణ ప్రజలకు పండుగల నెలలు. ఈ నెలలలో రెండు పెద్ద పండుగలు జరపబడతాయి. ముఖ్యంగా ఈ పండుగలలో ఒకటి బతుకమ్మ పండుగ, మరియొకటి విజయ దశమి. అయితే బతుకమ్మ పండుగ తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమయిన పండుగ. తెలంగాణ సాంస్కృతిక ప్రతీక మన బతుకమ్మ పండుగ. ఆశ్వయుజ అమావాస్య నాడు ఎంగిలి పూలు పేరుతో మొదలై ఎంగిలి కాని పూలతో పేర్చిన బతుకమ్మ దుర్గాష్టమి సద్దుల బతుకమ్మతో ముగుస్తుంది. తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పాత్ర ఎంతో అత్యంత విశిష్టమైంది. ఉద్యమ సందర్భాల్లో బతుకమ్మతో ఊరేగింపులు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రజల బతుకమ్మపై అత్యధిక గౌరవం అభిమానంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరుణంలో బతుకమ్మ పండుగకు ఇంకా ప్రాధాన్యత పెరిగి, రాష్ట్ర పండగ గుర్తించారు, సెలవు ప్రకటించారు అంటే అతిశయోక్తిలేదు. ఈ బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్రములో అత్యంత విశేషంగా తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు. ఈ బతుకమ్మ పండుగ లేదా సద్దుల బ్రతుకమ్మ పండుగ, దసరాకి రెండు రోజుల ముందు వస్తుంది ఈ పండుగ వర్షాకాలపు చివరికి, శీతాకాలపు ప్రారంభం రోజులలో మొదలు గా భావించొచ్చు. అప్పటికే ముందు నెలల్లో కురిసిన చక్కని వర్షాలతో చెరువులన్నీ మంచి నీటితో నిండిపుష్కలంగా ఉంటాయి. అప్పటికే రకరకాల రంగు రంగులలో పూలు పూసిఉంటాయి. ముఖ్యంగా వీటిలో గునుగు పూలు, తంగేడు పూలు బాగా ఎక్కువగా పూస్తాయి. బంతి, చేమంతి, నంది వర్ధనం లాంటి పూల అందాన్ని నిండుతనాన్ని చూడటానికి రెండుకళ్లుచాలవు. ఈ సమయంలో సీతాఫలాలు, జొన్న వంట కోతకు తయారుగా ఉంటుంది. వీటన్నింటి తో తెలంగాణ ఆడపడుచులు ప్రకృతి సౌందర్యాన్ని కీర్తిస్తూ మురిసిపోతూ అద్భుతమయిన రంగురంగుల పువ్వులతో బతుకమ్మ పండుగనుఉత్సాహంగా జరుపుకుంటారు. రంగు రంగుల పూలతో త్రికోణాకారంలో అందంగా పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు చరుస్తూ వలయంగా తిరు గుతూ పాడే బతుకమ్మ పాటలు పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపుప్వ బతుకమ్మ, సద్దుల బతుకమ్మ%ొా% ఇలా దేని ప్రత్యేకత దానిదే%ొా% తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావి లో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో...అని సాగే ఈ పాటల్లో అతివలు అభిమానం, తమ తమ కష్టం, సుఖం, బంధుత్వం ప్రేమ, ఆప్యాయతలు, భక్తి, చరిత్ర, స్నేహం మెదలైనవి జోడిస్తారు...ఈ పాటలు చాలా చక్కగా వినసొంపుగా ఉంటాయి. ఒక స్త్రీ పాట పాడగా మిగిలిన వాళ్ళు వంత పాడటం దీని ప్రత్యేకత. అయితే ఈ బతుకమ్మ పాటలలో పురాణ, ఇతిహాస కథలు మొదలు తెలంగాణ వీరుల కథల వరకుఅనేక వర్తమాన అంశాలకు చెందిన విషయాలను పాటల రూపంలో పాడుతూ ఉంటారు. తుమ్మెదా, రామచిలుక, రాచగుమ్మడి, చెలియా, ఉయ్యాల, కోయిలా, వంటి అనేక వంత పదాలను ఉపయోగిస్తూ పాడే పాటలు ప్రతి ఒక్కరిని పరవశింపజేస్తాయి. వారి మనసుని ఊర్రూత లూగిస్తాయి.





తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ%ొా%తెలంగాణ గడ్డ పై బతుకమ్మ పండుగను వందల సంవత్సరాలుగా జరుపుకుంటున్నారు. ఈ సాంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి భూస్వాముల, నవాబుల పెత్తందారీ తనంలో నలిగిపోయిన తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా అన్యాయంగా ఉండేవి. అకృత్యాలకు నలిగిపోయిన వారిని, తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న వారిని తలచుకొని తోటి మహిళలు ఎంతగానో విచారించేవారు... వారికి ప్రతీకగా పూలను పేర్చి బతుకవమ్మా లేదా బతుకు అమ్మా అంటూ దీవిస్తూ పాటలు పాడేవారు...బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బతుకమ్మ పండుగ ప్రకృతిని అరాధించే పెద్ద పండుగ. పూలు బాగా వికసించే కాలంలో, జలవనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో బతుకమ్మ పండుగ వచ్చి, భూమితో, నీటితో, మానవ అనుబంధాన్ని సంబరంగా ముందుకు తీసుకెళ్తుంది. ఈ సంబరాలు జరుపుకునే వారం అంతటా స్త్రీలు "బొడ్డెమ్మ" బతుకమ్మతో పాటూ చేసి నిమజ్జనం చేస్తారు.

బతుకమ్మ పండుగ జానపదులు తమసంతతి దక్కాలని అమ్మదేవతలకు మొక్కుకునేఆనవాయితీ పురాతనమైనది. పుట్టిన పిల్లలను చల్లగా చూడమని అమ్మదేవతలముందు కట్టిన ముడుపులు, మొక్కులు చెల్లించుకుంటారు. ఈ పూలపండుగబతుకమ్మ ఎంగిలిపూలతో మొదలుపెట్టి సద్దులబతుకమ్మతో ముగిసిపోతుంది. బొడ్డెమ్మపండుగ నాడు 'బొడ్డెమ్మ బొడ్డెమ్మా వలలో, బిడ్డాలెందారే.. వలలో' అనిపాడే పాట సంతానం గురించే కదా. నాటి రోజుల్లో ప్రసవ సమయాల్లో శిశు మరణాలు బాగా వుండేవి. నీటిరేవులే ఆనాటి తల్లులకు ప్రసవించే ప్రదేశాలు . అందుకే నీళ్ళల్లో ప్రసవించే సమయంలో తల్లులు తమసంతానం బతికినందుకు ప్రతీకగా నీటివారనపెరిగే తంగేడు, గునుగు పూలముద్దలను నిమజ్జనం చేసివుంటారు. ఆ తల్లుల ఆచారమే బతుకమ్మపండుగగా మారి వుంటుంది. పిల్లల్ని బతికించమనే వేడుకునే దేవతల్లో మన బతుకమ్మ ఒక దేవత. ఆ దేవత వరాన బతికితే బతుకమ్మ, బతుకయ్యలని పేర్లు పెట్టుకుంటారు. సమ్మక్క మేడారంలో బతుకయ్య పేరున్న వాళ్ళు ఇపుడు కూడా వున్నారు. ఇదితెలంగాణా ప్రాంతానికే చెందడం మనగొప్పసంస్కృతికి సాక్ష్యం. ఎవ్వరికన్న అధికంగా ఎక్కువమంది పిల్లలుంటే ఆ తల్లిని గౌరవించేవాళ్ళు. అమ్మతనం మీద భక్తి ఆ భక్తే అమ్మదేవతలను కల్పించింది పూజించింది. మాన వజాతి పిల్లలవల్లనే కదా ఇన్ని వేలయేండ్లుగా మనగలిగింది. అందుకే తల్లికంత గౌరవం. అమ్మదేవతల పూజల్లో ఒక ఆరాధనా రూపమే మన బతుకమ్మ. తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగలో మొదటిరోజు బతుకమ్మను ఎంగిలిపువ్వ బతుకమ్మ అని, చివరి రోజుబతుకమ్మను సద్దుల బతుకమ్మ అని అంటారు...ఈ రోజుల్లో ఆడపడుచులు అందరూ అత్తవారింటి నుంచి కన్నవారింటికి చేరుకుని ఈ పూల పండుగ జరుపుకోవటానికి తయారవుతారు. ఈ తొమ్మిది రోజులలో వీరు రోజూ బతుకమ్మలు చేసి, ప్రతీ సాయంత్రం వాని చుట్టూ తిరుగుతూ ఆడుతారు. ఆ తరువాత దగ్గరలో ఉన్ననీటి ప్రదేశాల్లో నిమజ్జనం చేస్తారు. ప్రకృతిలో లభించే ప్రతీ పూవును ఏరి ఏరి బతుకమ్మలను తయారు చేయడం, వాటిని వాడ వాడలా...గృహాలు, వీధులు, ఆలయాల సముదాయల్లో నిల్పి దాని చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ, ఆటలు ఆడడం ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. గుమ్మడి పూలలోని పసుపు వర్ణపు దుద్దును గౌరీ దేవిగా భావిం చి అందులో పసుపు గౌరమ్మను నిల్పి సుందరంగా ముస్తాబు చేసిన బతుకమ్మ చుట్టూ వయో బేధం లేకుండా మహిళలు, ఆడ పిల్లలు బతుకమ్మ ఆడుతారు.

### అత్యంత మనోహరంగా

అయితే చివరి రోజు పండుగ అత్యంత మనోహరంగా ఉంటుంది. ఆ రోజు మగవారంతా పచ్చిక బయళ్ళలోనికి పోయి తంగేడు, గునుగు మొదలగు పూలను భారీగా ఏరుకుని వస్తారు. ఆ తరువాత ఇంట్లో అందరూ కూర్చుని ఆ పూలతో బతుకమ్మను తయారు చేస్తారు. ఇందులో గునుగు పూలు, తంగెడు పూలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఈ పూలను జాగ్రత్తగా ఒక రాగి పళ్ళెం (దానినే తాంబలం అంటారు) లో వలయాకారంగా, రంగులు మార్చుకుంటూ పేరుస్తారు. ముందుగా తంగెడు ఆకులు, పూలు పళ్లెంలో లేదా తాంబోలంలో పేర్చుతారు, ఆపై తంగెడు పూలతో కట్టలుగా కట్టిన కట్టలను పేర్చుతారు. మధ్య మధ్యలో ఇతర రకాల పూలను ఉపయోగిస్తారు. ఈ అమరిక ఎంత పెద్దదిగా ఉంటే అంత అందంగా ఉంటుంది. తెల్లని గునుక పూలను రంగులతో అద్ది పెడతారు. పేర్చడం అయ్యాక పైన పసుపుతో చేసిన గౌరి మాతను పెడతారు. ఇలా పేర్చిన బతుకమ్మను గృహంలోని పూజా స్థానంలో అమర్చి కొవ్వొత్తులతో, అగర బత్తులతో అలంకరించి పూజిస్తారు. సాయంకాలం అందరూ తమ తమ బతకమ్మలతో ఒక చోట చేరి వాటిని మధ్యలో పెట్టి వాటి చుట్టూ తిరుగుతూ పాటలతో గౌరి దేవిని కీర్తిస్తూ ఆడవారు పాడుతారు. ఆడవారు వారికి ఉన్న అన్ని రకాల ఆభరణాలను దరించి కొత్త బట్టలు కట్టుకుంటారు. పట్టు చీరలు, ఆడపిల్ల లంగా వోణీలు అద్భుతంగా ఉంటారు. తదుపరి బతుకమ్మను వాకిలిలో పెడతారు. చుట్టుపక్కల ఉన్న వారు కూడా వారి బతుకమ్మలను ఇదే విధంగా అమర్చి వాటి చుట్టూ పెద్ద వలయాకారంలో చేరుతారు. ఐక్యత, సోదరభావం, ప్రేమను కలిపి రంగరిస్తూ పాటలు పాడుతారు. ఒకరు ముందుగా పాట మొదలుపెడితే మిగిలినవారు వారితో గొంతు కలుపుతూ పాడుతారు. ఈ జానపద గీతాలు చుట్టు పక్కలా ప్రతిధ్వనిస్తూ ప్రత్యేకమైన తెలంగాణా సంస్కృతిని ఆవిష్కరిస్తాయి. చీకటి పడుతుంది అనగా, స్త్రీలందరూ ఈ బతుకమ్మలను తలపై పెట్టుకుని ఊరిలో ఉన్న పెద్ద చెరువు, సరస్సు , తటాకంవైపు గానీ ఊరేగింపుగా బయలుదేరుతారు. ఈ ఊరేగింపు అందంగా అలంకిరించుకున్న స్త్రీలు, బతుకమ్మలతో అత్యంత సుందరంగా, శోభ య మా నంగా ఉంటుంది. ఈ ఊరేగింపు కొనసాగినంత సేపూ, జానపద గీతాలతో వీధులు మారుమోగుతాయి. జలాశయం చేరుకున్న తరువాత, మెల్లగా బతుకమ్మలను పాటలు పాడుతూ, ఆడుతూ నీటిలో జారవిడుస్తారు. ఇలా చాలా సేపు ఆడాక మగవారు వాటిని చెరువులో నిమజ్జనం చేస్తారు. ఆపై ఆ పళ్లెంలో తెచ్చిన నీటితో ఆడవారు వాయినమమ్మా వాయినం అంటూ వాయినాలు ఇచ్చి పుచ్చుకుంటారు. ఆపై ఇంటి నుండి తీసుకువచ్చిన పెరుగన్నం, సత్తుపిండి (ముఖ్యంగా మొక్కజొన్నలు, లేదా వేరుశనగ లేదా పెసర విత్తనాలను దోరగ వేయించి వాటిని పిండి చేసి వాటితో చక్కెర పిండి లేదా బెల్లం, నెయ్యి తగినంత కలిపి తయారు చేస్తారు సత్తు పిండిని) ఇచ్చి పుచ్చుకొని తింటారు. ఆ తరువాత "మలీద" అనే పిండి వంటకాన్ని బంధు మిత్రులకు పంచిపెడతారు. ఆ తరువాత ఖాళీ తాంబలంతో ఆనందంగా పాడుతూ, బతుకమ్మను స్తుతి చేస్తూ ఇంటికి చేరుతారు. ఈ తొమ్మిది రోజులూ, ఈ అందమైన పాటలన్నీ అర్ధరాత్రి వరకూ వీధులలో మారు మ్రోగుతూనే ఉంటాయి.

**ఈడ్పుగంటి హరిహర్ నందన్**

## తొమ్మిది రోజుల బతుకమ్మ నైవేద్యాలు



ఎంగిలి పూల బతుకమ్మ: మహా అమవాస్యరోజు బతుకమ్మ మొదటిరోజు వేడుక మొదలవుతుంది. తెలంగాణలో దీన్ని పెత్రామస అని కూడా అంటారు. నువ్వులు, బియ్యంపిండి, నూకలు కలిపి నైవేద్యం తయారు చేస్తారు.
అటుకుల బతుకమ్మ: ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నాడు చేస్తారు. సప్పిడి పప్పు, బెల్లం, అటుకులతో నైవేద్యం తయారు చేసి అమ్మవారికి సమర్పిస్తారు.
ముద్దపప్పు బతుకమ్మ: ముద్దపప్పు, పాలు, బెల్లంతో నైవేద్యం తయారు చేసి సమర్పిస్తారు.
నానే బియ్యం బతుకమ్మ: నానేసిన బియ్యం, పాలు, బెల్లం కలిపి నైవేద్యం చేస్తారు.
అట్ల బతుకమ్మ: అట్లు లేదా దోశ నైవేద్యంగా సమర్పిస్తారు..
అలిగిన బతుకమ్మ: ఈరోజు ఆశ్వయుజ పంచమి. నైవేద్యమేమి సమర్పించరు.
వేపకాయల బతుకమ్మ: బియ్యంపిండిని బాగా వేయించి వేపపండ్లుగా తయారు చేసి నైవేద్యంగా సమర్పిస్తారు.
వెన్నముద్దల బతుకమ్మ: నువ్వులు, వెన్న లేదా నెయ్యి బెల్లం కలిపి నైవేద్యం తయారు చేస్తారు.
సద్దుల బతుకమ్మ: ఆశ్వయుజ అష్టమి నాడు ఆదేరోజు దుర్గాష్టమిని జరుపుకుంటారు. ఐదురకాల నైవేద్యాలు తయారు చేస్తారు. పెరుగన్నం, చింతపండు పులిహోర, నిమ్మకాయ పులిహోర , కొబ్బరన్నం, నువ్వులన్నం.
సమర్పించే నైవేద్యాలలోసజ్జలు, మినుములు, శనగలు, మొక్కజొన్నలు, జొన్నలు, పెసర్లు, వేరుశెనగసపప్పు, నువ్వులు, గోధుమలు, బియ్యం, జీడిపప్పు,బెల్లం, పాలు ఉపయోగిస్తారు. 9రోజుల పాటు ప్రతిరోజూ ఓ రకమైన నైవేద్యం సమర్పిస్తారు. మొదటి ఎనిమిది రోజులు ఈ నైవేద్యం తయారీలో యువకులు, యువతులు పాల్గొంటారు. చివరిరోజు సద్దుల బతుకమ్మ అంటారు. ఈరోజు మాత్రం నైవేద్యాన్ని మహిళలు తయారు చేస్తారు.

## బతుకమ్మ పండుగ కథ



తెలంగాణ ప్రాంతాన్ని రాష్ట్రకూట రాజులు పరిపాలించేవారు. వారి వద్ద వేములవాడ చాళుక్యలు సామంతులుగా ఉండేవారు. చోళులకు, రాష్ట్రకూటులకు యుద్ధం జరిగినప్పుడు ఈ చాళుక్యలు రాష్ట్రకూటులకు మద్దతుగా నిలిచారు. క్రీస్తు శకం 973లో ఈ చాళుక్యరాజైన తైలపాడు రాష్ట్రకూటులకు చివరి రాజుగా వ్యవహరించిన కర్కుడిని హతంచేసి కళ్యాణి చాళుక్య రాజ్యాన్ని నెలకొల్పాడు. ప్రస్తుత తెలంగాణ ప్రాంతాన్ని తైలపాడు రాజే పరిపాలించేవాడు. క్రీస్తు శకం 997లో తైలపాడు మరణించడంతో అతని కుమారుడైన సత్యాశ్రాయుడు రాజపీఠాన్ని అధిష్టించాడు. అప్పటి వేములవాడలో ప్రసిద్ధి చెందిన రాజరాజేశ్వర ఆలయం ఉండేది. ఆపదల్లో ఉండేవారికి రాజరాజేశ్వరి అండగా ఉంటుందని అప్పటి ప్రజలు నమ్మేవారు. ప్రజలే కాదు చోళరాజు పరాంతక సుందరచోళా కూడా రాష్ట్రకూటుల నుంచి ఆపద తలెత్తినప్పుడు రాజరాజేశ్వరికి భక్తుడిగా మారిపోయాడు. రాజరాజేశ్వరే తనను కాపాడిందని నమ్మిన పరాంతక సుందర చోళ తన కుమారుడికి రాజరాజ అని నామకరణం చేశాడు. ఆ రాజరాజ చోళానే క్రీస్తు శకం 985 నుంచి 1014 వరకు రాజ్యాన్ని పరిపాలించాడని చరిత్ర చెబుతోంది. అతని కుమారుడైన రాజేంద్రచోళ సత్యాశ్రాయపై జరిపిన యుద్ధానికి సేనాధిపతిగా వ్యవహరించి విజయం సాధించాడు. ఆ విజయానికి గుర్తుగా రాజేశ్వరి ఆలయాన్ని కూల్చేసి అందులోని భారీ శివలింగాన్ని తన తండ్రికి బహుమతిగా ఇచ్చాడు. తన కొడుకు ఇచ్చిన శివలింగం కోసం క్రీస్తు శకం 1006లో ఏకంగా ఓ ఆలయ నిర్మాణాన్ని చేపట్టాడు రాజరాజ చోళ. క్రీస్తు శకం 1010లో నిర్మాణం పూర్తయ్యాక భారీ శివలింగాన్ని బ్రిహదేశ్వరాలయంలో ప్రతిష్టించాడు. తమ రాజ్యంపై దాడి చేసి దోచుకున్న సొమ్ముతోనే బ్రిహదేశ్వరాలయ నిర్మాణాన్ని చేపట్టినట్టు కూడా తమిళ శిలాశాసనాల్లో చోళ రాజులు చెప్పారు.
ఇప్పటికీ వేములవాడలోని భీమేశ్వరాలయ శివలింగానికి, బ్రిహదేశ్వరాలయంలోని శివలింగానికి మధ్య సారూప్యతను చూడచ్చు. వేములవాడ నుంచి శివలింగాన్ని పార్వతి నుంచి వేరుచేసి తంజావూరుకు తరలించినందుకు తెలంగాణ ప్రజల మనసు కలచివేసింది. బృహదమ్మ(పార్వతి) నుంచి శివలింగాన్ని వేరుచేసినందుకు గాను, తమ దుఃఖాన్ని చోళులకు తెలియజేస్తూ మెరూ పర్వతంలా పూలను పేర్చి బతుకమ్మను నిర్వహించడం మొదలుపెట్టారు తెలంగాణవాసులు. అలా ప్రతి ఏడాది బతుకమ్మను జరపడం ఆనవాయితీగా మార్చుకున్నారు. దాదాపు 1000 సంవత్సరాల నుంచి బతుకమ్మను తెలంగాణవాసులు జరుపుకుంటున్నారు. బతుకమ్మ పేరు కూడా బృహదమ్మ నుంచి వచ్చినదే. బతుకమ్మ సందర్భంగా గౌరమ్మను పసుపు రంగు పూలతో పేర్చి తొమ్మిది రోజుల పాటు ఆటపాటలాడి పూలను నీటిలో వదులుతారు. శివుడు లేని పార్వతి గురించి పాటలాగా పాడుతూ బతుకమ్మను జరుపుకుంటున్నారు తెలంగాణ వాసులు. జనపదుల ఆచారాలు చాలా ప్రాచీనమైనవి. అవి వేలయేండ్ల పూర్వపువి. ఒక్కో జాతికి, ప్రాంతానికి పరిమితమైనవి. బతుకమ్మ మనకు, మన తెలంగాణాకే పరిమితమైంది. ప్రపంచంలో మరెక్కడా లేని పూలపూజ మన సంస్కృతి. బతుకమ్మ జానపదుల పండుగ. బతుకమ్మ ఆటలో గుస్సాడి నృత్యం, చప్పట్లలో జానపదుల పాట, ఆటల కలయిక మనమూలాలను ఎరుకపరిచే మంచి సాంప్రదాయం. బతుకమ్మ అచ్చతెలుగు మాట.

# సూర్యకుమార్ యాదవ్ ఒమన్ జట్టుకు ప్రశంసలు



ఒమన్ క్రికెట్ జట్టుపై టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్రశంసలు కురిపించాడు. మ్యాచ్ ఆద్యంతం అద్భుత పోరాటపటిమ కనబరిచారని కొనియాడాడు. ఇందుకు ప్రధాన కారణం వారి కోచ్ సులక్షణ్ కులకర్ణి అంటూ సూర్య ప్రశంసించాడు. ఆసియా కప్-2025 టీ20 టోర్నీలో భారత్, పాకిస్తాన్, యూఏఈతో పాటు ఒమన్ గ్రూప్-ఎ నుంచి పోటీపడింది. పాక్, యూఏఈ చేతిలో ఓడిన ఒమన్.. శుక్రవారం నాటి మ్యాచ్లో టీమిండియా చేతిలో మరో పరాజయాన్ని చవిచూసింది. అయితే, పటిష్ట భారత జట్టుతో ఒమన్ బౌలింగ్ పరంగా, బ్యాటింగ్ పరంగా రాణించి గట్టిపోటీనివ్వడం విశేషం. నమ్మశక్యం కాని రీతిలో.ఈ నేపథ్యంలో మ్యాచ్ అనంతరం భారత జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. "ఒమన్ అద్భుతంగా ఆడింది. వారి ఆట నన్ను ఆకట్టుకుంది. నమ్మశక్యం కాని రీతిలో ఆడారు.

వారి కోచ్ సులూ సర్ వల్లే ఇది సాధ్యమైంది.ఆయన వారిలో పట్టుదలకు కారణం. ప్రత్యర్థి ముందు తేలికగా తలవంచకూడదనే ధైర్యాన్ని నూరిపోశారు. ఒమన్ జట్టు బ్యాటింగ్ చేస్తుంటూ చూడముచ్చటగా అనిపించింది" అని కితాబు ఇచ్చాడు.

**కాస్త కష్టంగానే ఉంటుంది :** ఇక యూఏఈ, పాక్ జట్లతో మ్యాచ్లతో బెంచ్కే పరిమితమైన పేసర్లు అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా ఒమన్తో నామమాత్రపు మ్యాచ్లో ఆడిన విషయం తెలిసిందే. అర్ష్‌దీప్ నాలుగు ఓవర్ల కోటాలో 37 పరుగులు ఇచ్చి ఒక వికెట్ తీయగా.. హర్షిత్ మూడు ఓవర్ల బౌలింగ్లో 25 రన్స్ ఇచ్చి ఒక వికెట్ తన ఖాతాలో వేసుకున్నాడు.ఒమన్ వంటి జట్టుకు కూడా వీరు పరుగులు ధారాళంగా సమర్పించుకోవడంతో విమర్శలు వచ్చాయి. అయితే, సూర్య మాత్రం వారిద్దరికి అండగా నిలిచాడు.అకస్మాత్తుగా బెంచ్ నుంచి వచ్చి ఆడటం కాస్త కష్టంగానే ఉంటుంది" అని అర్ష్‌దీప్, హర్షిత్లను వెనకేసుకువచ్చాడు. ఇక తదుపరి పాకిస్తాన్తో మ్యాచ్కు తాము పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నట్లు సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు.

# సచిన్ యాదవ్ వ్యక్తిగత బెస్ట్, పతకానికి తృటిలో దూరం




న్యూఢిల్లీ: భారత కొత్త జావెలియన్ త్రో సంచలనం సచిన్ యాదవ్ ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్షిప్లో ఆకట్టుకున్నాడు. పాల్గొన్న తొలి ప్రపంచ ఈవెంట్లోనే తన ప్రదర్శనతో దిగ్గజాలు నీరజ్ చోప్రా, జూలియన్ వెబర్లను అధిగమించడం మంచి అనుభూతినిషినప్పటికీ కాంస్యం చేజారడం తీవ్ర నిరుత్సాహపరిచిందని అన్నాడు. గురువారం జరిగిన పోటీల్లో ఉత్తరప్రదేశ్కు చెందిన 25 ఏళ్ల సచిన్ ఈటెను 86.27 మీటర్ల దూరం విసిరి నాలుగో స్థానంలో నిలిచాడు. కాంస్య విజేత కుర్టిస్ థామ్సన్ (అమెరికాబీ 86.67 మీటర్లు)కు కేవలం 40 సెంటిమీటర్ల దూరంతో పతకం అవకాశాన్ని కోల్పోయాడు. అయితే 6 అడుగుల 5 అంగుళాల ఎత్తున్న సచిన్... రెండు ఒలింపిక్ పతకాల విజేత నీరజ్ చోప్రా (84.03 మీటర్లు), ఒలింపిక్ చాంపియన్ అర్షద్ నదీమ్ (పాకిస్తాన్‌బీ 82.75 మీటర్లు), టోక్యో డైమండ్ లీగ్ చాంప్ వెబర్ (జర్మనీబీ 86.11 మీటర్లు)లాంటి హేమాహేమీలను అధిగమించడం విశేషం. ఈ సందర్భంగా పలు అంశాలపై సచిన్ వెలుబుచ్చిన అభిప్రాయాలు అతని మాటల్లోనే...

**ఘనంగానే ఆరంభించా :** ప్రారంభ త్రో బాగా మురిపించింది. వాతావరణ పరిస్థితులు కూడా అనుకూలించాయి. నా శరీర స్పందన, ఆటతీరు కూడా ఉత్సాహపరిచింది. తొలి త్రో వెళ్లిన దూరం, నేల తాకిన చోటు చూశాక పతకం గెలుస్తాననే ధీమా వచ్చింది. మిగతా ప్రయత్నాల్లో ఒక్కసారి అయిన 87 మీటర్ల దూరం ఈటెను విసురుతాననే నమ్మకం కలిగింది. ప్రపంచంలోనే అత్యుత్తమ అథ్లెట్లతో పోటీపడుతున్న నాకు సహజంగానే తదుపరి ప్రదర్శన మించి ఉంటుందనే భావించాను. నా శాయశక్తులా ప్రయత్నించినప్పటికీ మిగతా ఐదు ప్రయత్నాల్లో ఆరంభ త్రోను మెరుగుపర్చుకోకపోవడం వల్లే ప్రపంచ చాంపియన్షిప్ పతకం కోల్పోయాను.

నీరజ్ 2 పతకాలు ఖాయమన్నాడు సీనియర్ సహచరుడు, స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రాతో ఎప్పటికప్పుడు సంప్రదిస్తూనే ఉన్నాను. ఫైనల్ ఈవెంట్ జరుగుతున్న సమయంలోనూ మేమిద్దరం ముచ్చటించుకున్నాం. నా తొలి త్రో చూసిన వెంటనే చోప్రా నాతో ఈ ఈవెంట్లో దేశానికి రెండు పతకాలు ఖాయమయ్యాయన్నాడు. అతను వెన్నెముక సమస్యతో బాధపడుతున్నప్పటికీ మంచి ప్రదర్శన ఇస్తాడనే అనుకున్నాను. కానీ నీరజ్... ప్రదర్శనలో నా కంటే వెనుకబడిపోవడం చాలా బాధనిపించింది. టోక్యో ఒలింపిక్స్ నుంచి పోడియంలో ఉంటున్న అతను చివరకు ఇక్కడ పతకానికి దూరమవడం నా బాధను రెట్టింపు చేసింది. ఆటలు, అథ్లెట్లు ఎరుగరు : నా ప్రదర్శనతో మా గ్రామంలో (భాగ్పట్ జిల్లాలోని ఖేరా) ఎక్కడలేని హడావుడి మొదలైంది. కొందరు జర్నలిస్టులు మా తల్లిదండ్రులతో మాట్లాడారంట. ఆటలు, అథ్లెట్లు, పతకాలంటే వాళ్లకి అస్సలు తెలినే తెలియదు. వాళ్లకు తెలిసిందల్లా తమ కుమారుడికి మంచి ఉద్యోగం, చక్కని జీవితం లభిస్తే చాలనుకునే అమాయకులు. ముఖ్యంగా నన్ను ఓ ప్రభుత్వ ఉద్యోగిగా చూడాలనుకున్నారు. 2023లో ఉత్తరప్రదేశ్ పోలీస్ శాఖలో ఉద్యోగం దొరకడంతోనే వారి ఆనందానికి హద్దుల్లేవు. అలాంటిది ఇప్పుడు జర్నలిస్టులు, ఫొటోగ్రాఫర్లు వచ్చి తమని ప్రముఖంగా ఫొటోలు తీసారని నా తల్లి గొప్పగా చెప్పింది.

నా గాయంతో అప్పులపాలయ్యాం నిజం చెప్పాలంటే నాకు అసలు నాణ్యమైన కోచ్ లేడు. మరో జావెలిన్ త్రోయర్ సందీప్ యాదవ్ నా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాడు. అతనే గతేడాది నాకు పారాలింపిక్ స్వర్ణ విజేతలు సుమిత్, నవ్దీప్ల కోచ్ నవల్ సింగ్కు పరిచయం చేశాడు. ఇక కెరీర్ తొలినాళ్లలో ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. 2021లో నా భుజానికి అయిన గాయంతో మా నాన్న చాలా ఖర్చు చేశాడు. తెలిసిన వాళ్లు, తెలియని వాళ్ల దగ్గర అప్పులు చేసి నన్ను బాగు చేశాడు. మళ్లీ ఈ ఏడాది ఉత్తరాఖండ్ జాతీయ క్రీడల్లో స్వర్ణం గెలిచినప్పుడు కూడా చీలమండ గాయంతో ఇబ్బందిపడ్డాను. అయితే అప్పటికీ ఇప్పటికీ ఎంతో మారింది. ఇప్పుడు నేను 'టార్గెట్ ఒలింపిక్ పోడియం పథకం (టాప్స్)లో ఉన్నాను. వ్యక్తిగత స్పాన్సర్షిప్ కూడా లభించింది. కాబట్టి ఇప్పుడు ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురవలేదు. పునరావాస శిబిరంలోనే గాయానికి చికిత్స తీసుకుని వెంటనే మెరుగయ్యాను.

**సచిన్కు చీఫ్ కోచ్ కితాబు :** క్రీడాశాఖ ప్రోత్సాహకాలతో సచిన్ యాదవ్కు నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో దిగ్గజ రష్యన్ కోచ్ సెర్గెయ్ మకరొవ్ శిక్షణ జతయ్యింది. సచిన్ టాలెంట్ను గుర్తించిన ఆయన వెంటనే చిన్నచిన్న తప్పు ఒప్పులను సరిచేశారు. మెలకువలు నేర్పించారు. ట్రెయినింగ్ సెషన్స్లో 90 మీటర్ల దూరం కూడా ఈటెను విసిరాడని, అతను భారత జావెలిన్ త్రోలో నీరజ్కు ధీటుగా పతకాలు సాధిస్తాడని చీఫ్ కోచ్ మకరొవ్ కితాబిచ్చారు.

**ఇలా ముగిస్తానని అనుకోలేదు:** నీరజ్ న్యూఢిల్లీ: ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్షిప్లో ఎనిమిదో స్థానంలో నిలిచి నిరాశ పరిచిన భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా... విరామం అనంతరం బలంగా తిరిగి వస్తానని ధీమా వ్యక్తం చేశాడు. టోక్యో వేదికగా జరిగిన ఫైనల్లో జావెలిన్ను 84.03 మీటర్ల దూరం విసిరిన డిఫెండింగ్ చాంపియన్ నీరజ్ చోప్రా... ఐదో త్రో అనంతరం ఎలిమినేట్ అయ్యాడు. ఇదే పోటీలో భారత్కు చెందిన మరో త్రోయర్ సచిన్ యాదవ్ జావెలిన్ను 86.27 మీటర్ల దూరం విసిరి నాలుగో స్థానంలో నిలిచాడు. సచిన్కు ఇదే వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన కావడం విశేషం. 'సీజన్ను ఇలా ముగిస్తానని అనుకోలేదు. దేశం తరఫున అత్యుత్తమ ప్రదర్శన చేయాలనే ఉద్దేశంతోనే టోక్యో ప్రపంచ చాంపియన్షిప్లో అడుగుపెట్టా. కానీ అది సాధ్యపడలేదు. అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. మరింత బలంగా తిరిగివస్తా. సచిన్ యాదవ్ వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడం ఆనందంగా ఉంది. అతడు త్రుటిలో పతకం కోల్పోయాడు' అని నీరజ్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించాడు. ఈ సందర్భంగా పతక విజేతలకు నీరజ్ అభినందనలు తెలిపాడు. 27 ఏళ్ల నీరజ్ చోప్రా 2020 టోక్యో ఒలింపిక్స్లో స్వర్ణ పతకం... 2024 పారిస్ ఒలింపిక్స్లో రజత పతకం... 2022 ప్రపంచ చాంపియన్ షిప్లో రజతం... 2023 ప్రపంచ చాంపియన్షిప్లో పసిడి పతకం సాధించాడు.

# కొత్త రాజ్యాంగానికి సుప్రీం కోర్టు ఆమోదం



న్యూఢిల్లీ: సుప్రీం కోర్టు ఆమోదించిన కొత్త రాజ్యాంగం ప్రకారం, భారతదేశంలోని అగ్రశ్రేణి ఫుట్బాల్ లీగ్ను ఇకపై ప్రైవేట్ ఆటగాళ్ల యాజమాన్యంలో ఉంచలేరు లేదా నిర్వహించలేరు, ఇది క్రీడ యొక్క అత్యున్నత సంస్థ ఉత్పత్తి యొక్క ఏకైక యాజమాన్యాన్ని తీసుకోవాలని ఆదేశించింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ అనుబంధ సంస్థ అయిన ఫుట్బాల్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ లిమిటెడ్ 2014లో ప్రారంభమైనప్పటి నుండి దేశంలోని అగ్రశ్రేణి దేశీయ ఫుట్బాల్ ఈవెంట్ - ఇండియన్ సూపర్ లీగ్ -ను నిర్వహిస్తోంది. అయితే, శుక్రవారం సుప్రీం కోర్టు ఆమోదించిన ఆల్ ఇండియా ఫుట్బాల్ ఫెడరేషన్ యొక్క కొత్త రాజ్యాంగం, టాప్ డివిజన్ లీగ్ను సొంతం చేసుకోవడానికి మరియు నిర్వహించడానికి బాధ్యత వహించే ఏకైక సంస్థగా ను నియమించింది.అలాగే, ఆమోదించబడిన రాజ్యాంగంలోని ఒక నిబంధన ప్రకారం, టాప్ లీగ్ ఇప్పుడు ప్రమోషన్ మరియు బహిష్కరణ వ్యవస్థను అమలు చేస్తుంది, ఇది ప్రపంచ ఫుట్బాల్ పాలనకు అనుగుణంగా ఉంటుంది.కొత్త రాజ్యాంగం ప్రకారం, "సీనియర్మోస్ట్ టాప్ డివిజన్ లీగ్" అంటే యాజమాన్యంలోని, నిర్వహించబడుతున్న మరియు గుర్తించబడిన లీగ్ పోటీ, ఇది ప్రమోషన్ మరియు బహిష్కరణ సూత్రాలను అమలు చేస్తుంది." ప్రముఖ ఆటగాడి నిర్వచనం విషయానికొస్తే, కొత్త రాజ్యాంగంలో దీనిని మార్చారు."జస్టిస్ ఎల్ ఎన్ రావు సూచించిన ప్రమాణాలను పురుషులకు 5 (అంతర్జాతీయ) మ్యాచ్లకు మరియు మహిళలకు 2 మ్యాచ్లకు తగ్గించడం సహేతుకమైనదని మేము అభిప్రాయపడుతున్నాము" అని ఆర్డర్ పేర్కొంది.సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి నాగేశ్వరరావు రూపొందించిన ముసాయిదా రాజ్యాంగాన్ని శుక్రవారం కొన్ని మార్పులతో ఆమోదించింది మరియు సాధారణ సభ సమావేశంలో నాలుగు వారాల్లోపు దానిని ఆమోదించాలని ఫుట్బాల్ సంస్థను ఆదేశించింది.అధ్యక్షుడు కళ్యాణ్ చౌబే నేతృత్వంలోని యొక్క ప్రస్తుత కార్యనిర్వాహక కమిటీ సభ్యుల ఎన్నికను జస్టిస్లు నరసింహ మరియు జోయ్మల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం గుర్తించింది మరియు ఒక సంవత్సరం పదవీకాలం మాత్రమే మిగిలి ఉన్నందున కొత్త పోల్ నిర్వహించడంలో అర్థం లేదని పేర్కొంది.ఏప్రిల్ 30న, జస్టిస్ రూపొందించిన యొక్క ముసాయిదా రాజ్యాంగాన్ని ఖరారు చేసే అంశంపై అత్యున్నత న్యాయస్థానం తన తీర్పును రిజర్వ్ చేసింది. రావు. ఎనిమిది సంవత్సరాలు స్పోర్ట్స్ బాడీలో ఆఫీస్ బేరర్గా ఉన్న తర్వాత నాలుగు సంవత్సరాల కూలింగ్ ఆఫ్ పీరియడ్ పాటించాలని చెప్పినప్పటికీ, 70 సంవత్సరాలు నిండిన తర్వాత ఒక వ్యక్తి స్పోర్ట్స్ బాడీలో సభ్యుడిగా కొనసాగలేడని ముసాయిదా పేర్కొంది. ముసాయిదా రాజ్యాంగం ప్రకారం, యొక్క కార్యని ర్వాహక కమిటీలో వయస్సు మరియు పదవీకాల పరిమితుల కింద 14 మంది సభ్యులు ఉంటారు.ఒక అధ్యక్షుడు, ఇద్దరు ఉపాధ్యక్షులు (ఒక పురుషుడు మరియు ఒక మహిళ), ఒక కోశాధికారి మరియు 10 మంది ఇతర సభ్యులు ఉంటారని అది జోడించింది.మరో 10 మంది సభ్యులలో, ఐదుగురు ప్రముఖ క్రీడాకారులు ఉంటారు, వారిలో ఇద్దరు మహిళలు ఉంటారు. యొక్క ప్రస్తుత రాజ్యాంగంలో లేని అవిశ్వాస తీర్మానం ద్వారా అధ్యక్షుడితో సహా ఆఫీస్ బేరర్లను తొలగించడానికి ముసాయిదా రాజ్యాంగంలో నిబంధనలు కూడా ఉన్నాయి.మూడవ పక్ష జోక్యం గురించి, ఇలా వ్యాఖ్యానించింది, "సుప్రీం కోర్టుతో సహా ఏదైనా ఫోరమ్ ద్వారా స్పోర్ట్స్ ఫెడరేషన్ను నిరంతరం పర్యవేక్షించడం సముచితం కాదని మేము స్పష్టంగా భావిస్తున్నాము.అత్యున్నత న్యాయస్థానం నుండి ఆమోదం పొందిన తర్వాత, కొత్త రాజ్యాంగాన్ని ఆమోదించడానికి ముందు సమయం ఉంది. అక్టోబర్ 30 గడువు, తద్వారా ఆట యొక్క ప్రపంచ పాలక సంస్థ నుండి నిషేధాన్ని తప్పించుకోవచ్చు.2025-26 సీజన్ కోసం అగ్రశ్రేణి లీగ్ కోసం కొత్త వాణిజ్య భాగస్వామిని కనుగొనడానికి మరియు లీగ్ను ప్రారంభించడానికి ఓపెన్ టెండర్లను నిర్వహించే ప్రక్రియను కూడా ఆమోదించింది. పరిపాలనను ప్రత్యేక జనరల్ బాడీ సమావేశానికి పిలవాలని మరియు ఈ తీర్పులోని మార్పులతో ముసాయిదా రాజ్యాంగాన్ని ఆమోదించాలని మేము ఆదేశి స్తున్నాము. ఇది వీలైనంత త్వరగా, ప్రాధాన్యంగా 4 వారాలలోపు చేయాలి."ఆర్టికల్ 84 పరంగా ఆమోదించబడిన రాజ్యాంగం, భారత ఫుట్బాల్కు కొత్త ప్రారంభాన్ని సూచిస్తుందని మరియు క్రీడను ఉన్నత స్థాయికి తీసుకె ళుతుందని మేము దృఢంగా అభిప్రాయ పడుతున్నాము" అని కోర్టు ఉత్తర్వులో పేర్కొంది.ఈ విషయంలో రాజ్యాంగం ఒక ముఖ్యమైన నిర్మాణాత్మక పునాది అని మేము విశ్వసిస్తు న్నాము మరియు భారత ఫుట్బాల్ ఉత్కంఠభరితంగా, పోటీగా మరియు విలువ ఆధారితంగా ఉండేలా మరియు జాతీయ మరియు అంతర్జాతీయ దృశ్యంలో .

# అంతిమ్ మలిక్ భారత కుస్తీ కొత్త స్టార్




హిసార్లోని బగ్వానా గ్రామంలో వ్యవసాయం కుటుంబంలో పుట్టిన అంతిమ్కు చిన్నప్పుడే రెజ్లింగ్పై మక్కువ ఏర్పడింది. ఆమెకు ఉన్న నేపథ్యం ప్రకారం ఏ కబడ్డీ ప్లేయరో కావాలి. కానీ అనూహ్యంగా కుస్తీ నేర్చుకుంది. అంతిమ్ అక్క సరిత జాతీయ కబడ్డీ క్రీడాకారిణి. ఒకరోజు పదేళ్ల అంతిమ్ను హిసార్లోని మహవీర్ స్టేడియానికి తీసుకెళ్లింది. అక్కడ కుస్తీ ఆట అంతిమ్ను ఆకర్షించింది. తండ్రి రామ్ నివాస్ మాత్రం ఆమె రెజ్లింగ్ నేర్చుకోవడానికి ఇష్టపడలేదు. కోచ్ రోషణి దేవి పట్టుబట్టడంతో శిక్షణకు పంపాడు. అంతిమ్.. రోజూ 20 కి.మీ ప్రయాణించి సాధన కోసం హిసార్ వెళ్లేది. ప్రయాణానికి సమయం వృథా అవుతుండడంతో.. అక్కలతో కలిసి హిసార్లో ఉంటూ సాధన చేసేది. అక్కలే మార్గనిర్దేశకులుగా ఉంటూ ఆమెను ముందుకు తీసుకెళ్లారు. ఒక్కొక్కరూ ఒక్కో బాధ్యతను తీసుకుని అంతిమ్ను నడిపించారు. ఆర్థికంగా కష్టాలు ఎదురైనా అంతిమ్ ఆగలేదు. ప్రాక్టీస్ మానలేదు. కోచ్ భగత్ సింగ్ శిక్షణలో రాటుదేలి ఆటపై పట్టు సంపాదించింది. ఆమె పట్టుదలకు పతకాలు వరుస కట్టాయి.2018లో జాతీయ అండర్-15 టోర్నమెంట్లో 49 కేజీల విభాగంలో విజేతగా నిలిచింది. అదే ఏడాది అంతర్జాతీయ స్థాయిలోనూ మెరిసింది. జపాన్లో జరిగిన ఆసియా అండర్-15 ఛాంపియన్షిప్లో కాంస్యంతో అదరగొట్టింది. 17 ఏళ్ల వయసులో జూనియర్ ఆసియా ఛాంపియన్ అయిన ఈ హరియాణా రెజ్లర్.. ఈ క్రమంలో తనకన్నా ఎంతో సీనియర్లను ఓడించింది. 2022 కామన్వెల్త్ క్రీడల ట్రయల్స్లో స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ను ఓడించినంత పని చేసింది. అదే ఏడాది అంతిమ్ షాయిర్ ర్యాంకింగ్ సిరీస్ టోర్నీలో విజేతగా నిలిచి అంతర్జాతీయ స్థాయిలో సీనియర్ విభాగంలో తొలి స్వర్ణాన్ని అందుకుంది. అండర్-20 ప్రపంచ టోర్నీలో స్వర్ణం నెగ్గిన భారత తొలి మహిళా రెజ్లర్గా చరిత్ర సృష్టించింది. అక్కడ నుంచి అంతిమ్ జోరు మరింత పెరిగింది. 2023లో అండర్-20 ప్రపంచ టైటిల్ను నిలబెట్టుకుంది. అదే ఏడాది బెల్గ్రేడ్ ప్రపంచ ఛాంపియన్షిప్లో 53 కేజీల్లో కాంస్యంతో సత్తా చాటిన ఆమె.. ఈ క్రమంలో డిఫెండింగ్ ఛాంపియన్ పెరేష్ను ఓడించి సంచలనం రేపింది. వినేశ్కు గాయమై తప్పుకోవడం ఆ సంవత్సరమే జరిగిన ఆసియా క్రీడల్లో కాంస్యం కైవసం చేసుకుంది. పోటీలో ప్రత్యర్థి తన కాలు పట్టేసినా.. గొప్ప డిఫెన్స్తో తప్పించుకోవడం.. మెడను దొరకబుచ్చుకుని ప్రత్యర్థిని మ్యాట్పై వెనక్కి తిప్పేయడం అంతిమ్ శైలి. "ప్రత్యర్థి స్థాయి ఏంటనేది అంతిమ్ పట్టించుకోదు. తన ఆటపైనే దృష్టి పెడుతుంది. సాంకేతిక బలానికి తోడు మానసిక దృఢత్వం ఆమెను ఛాంపియన్ రెజ్లర్ను చేశాయి" అని కోచ్ భగత్ సింగ్ చెప్పాడు. 2024 పారిస్ ఒలింపిక్స్ ఎన్నో ఆశలతో వెళ్లిన అంతిమ్..తొలి రౌండ్లోనే ఇంటిముఖం పట్టింది. దీనికి తోడు ఒలింపిక్ క్రీడా గ్రామంలోకి ప్రవేశించడానికి తన గుర్తింపు కార్డు ఉపయోగించి సోదరి నిషా భద్రత సిబ్బందికి పట్టుబడడం అంతిమ్ను మరింత బాధపెట్టింది. వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకున్న ఈ అమ్మాయి.. తన దూకుడు ప్రదర్శిస్తూ జాగ్రెబ్లో మెరిసింది. కాంస్య పోరులో ఎమ్మా జోనా (స్వీడన్)ను ఓడించి కంచు మోగించింది. ప్రపంచ ఛాంపియన్షిప్లో భారత్ తరఫున ఫ్రీస్టైల్లో 20 మంది పోటీకి వెళ్తే అంతిమ్ మాత్రమే పతకం గెలవడం విశేషం. ప్రస్తుతం 53 కేజీల్లో తిరుగులేని అంతిమ్.. ఒలింపిక్సే లక్ష్యంగా సాగుతోంది. ఇదే దూకుడు ముమ్మందు ప్రదర్శిస్తే విశ్వ క్రీడల్లోనూ ఆమె నుంచి పతకం ఆశించొచ్చు.

# టైటాన్స్ ఘన విజయం



జైపూర్: ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ సీజన్లో తెలుగు టైటాన్స్ తిరిగి గెలుపుబాట పట్టింది. గత మూడు మ్యాచ్లో ఓడిన టైటాన్స్ శుక్రవారం జరిగిన పోరులో 43-29 పాయింట్ల తేడాతో తమిళ్ తలైవాస్పై విజయం సాధించింది. టైటాన్స్ కెప్టెన్ విజయ్ మలిక్ 10 పాయింట్లతో విజృంభించాడు. భరత్ 8 పాయింట్లతో అతడికి సహకరించాడు. తమిళ్ తలైవాస్ తరఫున కెప్టెన్ అర్జున్ దేశ్వాల్ 7 పాయింట్లతో పోరాడినా జట్టును గెలిపించలేకపోయాడు. తాజా సీజన్లో 9 మ్యాచ్లు ఆడిన తెలుగు టైటాన్స్ 4 విజయాలు, 5 పరాజయాలతో 8 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో నాలుగో స్థానానికి చేరింది. మరో మ్యాచ్లో హర్యానా స్టీలర్స్ 34-30 పాయింట్ల తేడాతో పుణేరి పల్టన్ చేతిలో ఓడింది. టేబుల్ టాపర్ పుణేరి పల్టన్కు వరుసగా మూడు విజయాల తర్వాత ఇదే తొలి ఓటమి. హర్యానా స్టీలర్స్ తరఫున వినయ్ 13 పాయింట్లు సాధించగా... పుణేరి పల్టన్ తరఫున పంకజ్ 14 పాయింట్లతో పోరాడాడు. నేడు జరిగే మ్యాచ్లో పట్నా పైరెట్స్తో దబంగ్ ఢిల్లీ, హరియాణా స్టీలర్స్తో తమిళ్ తలైవాస్ తలపడతాయి.

# నోవా లైల్స్ వరుసగా నాలుగో 200మీ స్వర్ణం




టోక్యో: జమైకా దిగ్గజ అథ్లెట్ ఉసేన్ బోల్ట్కు మాత్రమే సాధ్యమైన ఘనతను అమెరికా స్టార్ అథ్లెట్ నోవా లైల్స్ సాధించాడు. ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్షిప్లో వరుసగా నాలుగోసారి పురుషుల 200 మీటర్ల విభాగంలో లైల్స్ విజేతగా నిలిచాడు. 42 ఏళ్ల ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ చరిత్రలో ఉసేన్ బోల్ట్ (2009, 2011, 2013, 2015లలో) తర్వాత 200 మీటర్ల విభాగంలో వరుసగా నాలుగు స్వర్ణ పతకాలు నెగ్గిన రెండో అథ్లెట్గా లైల్స్ గుర్తింపు పొందాడు.శుక్రవారం జరిగిన 200 మీటర్ల ఫైనల్ రేసును లైల్స్ 19.52 సెకన్లలో ముగించి అగ్రస్థానాన్ని సంపాదించి పసిడి పతకం గెలిచాడు. 2019, 2022, 2023 ప్రపంచ చాంపియన్షిప్లలోనూ ఈ విభాగంలో లైల్స్ విజేతగా నిలిచాడు.

**మెలిస్సా 'స్ప్రింట్ డబుల్' :** మరోవైపు మహిళల 200 మీటర్ల విభాగంలో అమెరికాకే చెందిన మెలిస్సా జెఫర్సన్ వుడెన్ స్వర్ణ పతకాన్ని దక్కించుకుంది. 200 మీటర్ల ఫైనల్ రేసును మెలిస్సా 21.68 సెకన్లలో పూర్తి చేసి విజేతగా అవతరించింది. 100 మీటర్ల విభాగంలోనూ మెలిస్సాకే బంగారు పతకం లభించింది. 2013లో షెల్లీ ఆన్ ఫ్రేజర్ ప్రైస్ తర్వాత ఒకే ప్రపంచ చాంపియన్షిప్లో 100, 200 మీటర్ల విభాగాల్లో పసిడి పతకాలు నెగ్గిన రెండో అథ్లెట్గా మెలిస్సా గుర్తింపు పొందింది.

suryachitramagazine@gmail.com



# నవంబర్14 శివ రీరిలీజ్

1989లో విడుదలైన శివ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ లో నిర్మాతలు అక్కినేని వెంకట్ %డ% సురేంద్ర యార్లగడ్డ నిర్మించారు. ఇండియన్ సినిమాను 'బిఫోర్ శివ' 'ఆఫ్టర్ శివ' గా రీడిఫైన్ చేసిన శివ గ్రేటెస్ట్ ఇండియన్ సినిమాల్లో ఒకటిగా నిలిచింది. నాగార్జున మాట్లాడుతూ.. నాన్నగారు ఎప్పుడూ సినిమాకి తరాలకు మించి జీవించే శక్తి ఉందని నమ్మారు. శివ అలాంటి ఒక చిత్రం. నవంబర్ 14న 'శివ' పూర్తిగా కొత్త అవాతర్‌లో 4K డాల్బీ అట్మాస్‌తో మళ్ళీ బిగ్ స్క్రీన్ పైకి తీసుకురావడం కథలను ఎప్పటికీ సజీవంగా ఉంచాలనే నాన్న గారి కలకు నివాళి. రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన కల్ట్ క్లాసిక్ 'శివ' మళ్లీ బిగ్ స్క్రీన్ అదరగొట్టడానికి సిద్ధమైంది. ఈసారి అద్భుతమైన 4కె విజువల్స్ తో పాటు, ఇప్పటి వరకు ఏ రీ-రిలీజ్ సినిమాకు లేని విధంగా, డాల్బీ ఆట్మాస్ సౌండ్‌తో ప్రేక్షకులను అలరించబోతోంది. మోనో మిక్స్‌లో ఉన్న శివ సౌండ్‌ను అత్యాధునిక ఎఐ టెక్నాలజీతో రీ-మాస్టర్ చేసి, అడ్వాన్స్ డాల్బీ ఆట్మాస్‌లోకి మార్చారు. 'శివ' ప్రత్యేకత అప్పుడు తన టైమ్స్ లోని సాంప్రదాయాలను ధైర్యంగా చెరిపేసిన విధానం మాత్రమే కాదు, అప్పట్లోనే చేసిన అత్యాధునిక సౌండ్ డిజైన్ లోనూ ఉంది. ఇప్పుడు రీ-రిలీజ్‌లో తీసుకొచ్చిన టెక్నాలజీ అప్‌గ్రేడ్స్‌తో ఈ సినిమా మరో కొత్త అనుభవాన్ని అందించబోతోంది. దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ..ఈ సారి ప్రేక్షకులు ఇంతకుముందు ఎప్పుడూ వినని విధంగా, పూర్తిగా కొత్త అనుభూతిని పొందుతారు. ఆ అనుభవాన్ని చూడటానికి ఎదురుచూస్తున్నాను. శివ 4కె డాల్బీ ఆట్మాస్ నవంబర్ 14 నుండి థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.




# శర్వా36 లో కీలక రేసింగ్ సన్నివేశాలు షూటింగ్



చార్మింగ్ స్టార్ శర్వా తన 36వ మూవీ శర్వా36లో స్కిల్డ్ మోటార్ సైకిల్ రేసర్‌గా కనిపించబోతున్నారు. అభిలాష్ కంకర దర్శకత్వంలో ప్రతిష్టాత్మక యు.వి. క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది. శర్వా, టీమ్‌పై రేస్‌కు సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ సన్నివేశాలు సినిమాలో హైలైట్‌గా వుండబోతు న్నాయి. మేకర్స్ శర్వానంద్ పర్సనల్ స్టిల్స్‌ని విడుదల చేశారు. స్టైలిష్ మేకోవర్‌లో శర్వా లుక్స్ అదిరి పోయాయి. శర్వా ఫ్యాషన్ ట్రెండీ క్లాసీ లుక్‌లో ఆకట్టుకున్నారు. యూనిక్ క్యారెక్టర్స్‌తో ఆకట్టుకునే శర్వా, ఈ చిత్రంలో ఓ ఛాలెంజింగ్ క్యారెక్టర్ చేస్తున్నారు. మునుపెన్నడూ లేనివిధంగా ఆడ్రినలిన్ రష్‌ని ఇచ్చే స్టంట్స్‌తో అదరగొట్టబోతున్నారు. ఈ చిత్రంలో మాళవిక నాయర్ కథానాయికగా నటించగా, బ్రహ్మాజీ, అతుల్ కులకర్ణి కీలక పాత్రలు పోషించారు. వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్న ఈ హై-ఎనర్జీ మూవీ మోటోక్రాస్ రేసింగ్ బ్యాక్ డ్రాప్‌లో ఉండబోతోంది. ఈ చిత్రానికి జె యువ రాజ్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తూ, ఎక్సయిటింగ్ విజువల్స్‌ని అందిస్తున్నారు. గిబ్రాన్ ఈ చిత్రానికి డైనమిక్ సౌండ్‌ట్రాక్‌ను కంపోజ్ చేస్తున్నారు. అనిల్ కుమార్ పి ఎడిటర్‌గా, ఎన్ సందీప్ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరి స్తున్నారు. రాజీవన్ ప్రొడక్షన్ డిజైనర్, ఎ పన్నీర్ సెల్వం ఆర్ట్ డైరెక్టర్.

# 'ఇట్లు మీ ఎదవ' టైటిల్ గ్లింప్స్

త్రినాధ్ కఠారి హీరోగా ఆయన స్వీయ దర్శకత్వంలో సంజీవని ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మాత బళ్లారి శంకర్ ఓ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ని నిర్మిస్తున్నారు. మన తెలుగు అమ్మాయి సాహితీ అవాంచ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ చిత్రానికి 'ఇట్లు మీ ఎదవ'అనే ఆసక్తికరమైన టైటిల్ పెట్టారు. వెయ్యేళ్ళు ధర్మంగా వర్థిల్లు అనేది ట్యాగ్ లైన్. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బుచ్చిబాబు సానా ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ ని లాంచ్ చేసి యూనిట్ కి ఆల్



ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా డైరెక్టర్ బుచ్చిబాబు సానా మాట్లాడుతూ.. 'ఇట్లు మీ ఎదవ' గ్లింప్స్ చూశాను, చాలా బావుంది. చాలా ఫన్నీగా వుంది. ప్రతి అబ్బాయికి ఈ టైటిల్ చిన్నప్పటి నుంచి కెరీర్ లో సెటిల్ అయిన తర్వాత కూడా అలాగే వుంటుంది, అలాంటి టైటిల్ పెట్టారు అంటూ నవ్వుకున్నారు. ఇది మంచి యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్, చూడటానికి చాలా బావుంది. 'ఇట్లు మీ ఎదవ' టీం అందరికీ ఈ సినిమా మంచి పేరు తీసుకురావలని కోరుకుంటున్నాను అంటూ ఆల్ ది వెరీ బెస్ట్ చెప్పారు. ఈ చిత్రంలో తనికెళ్ల భరణి, గోపరాజు రమణ, దేవీ ప్రసాద్, మధుమణి, సురభి ప్రభావతి, తాగుబోతు రమేష్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకులు ఆర్.పి. పట్నాయక్ మ్యూజిక్ అందించడం విశేషం. ఇటీవల నాలుగు ఇంటర్నేషనల్ అవార్డ్స్ సాధించిన జగదీష్ చీకటి డీవోపీగా పని చేస్తున్న ఈ చిత్రానికి ఉద్ధవ్ ఎస్.బి. ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ పూర్తయింది. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'డ్యూడ్' నుంచి సెకండ్ గేర్

వరుస బ్లాక్‌బస్టర్ విజయాలతో దూసుకుపోతున్న యంగ్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ పాన్ ఇండియా మూవీ డ్యూడ్‌తో అలరించడానికి రెడీ అవుతున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్ గా పరిచయం అవుతున్నారు. 'ప్రేమలు'అద్భుతమైన విజయం తర్వాత ప్రదీప్ సరసన మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. రీసెంట్ గా రిలీజైన ఫస్ట్ సింగిల్ బూమ్ బూమ్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ఇప్పుడు మేకర్స్ సెకండ్ గేర్ బాగుండు పో సాంగ్ ని రిలీజ్ చేశారు. ప్రదీప్ రంగనాథన్ తను ప్రేమించిన అమ్మాయి ఛాయిస్ ని రెస్పెక్ట్ చేస్తూ తన లవ్ ఫీలింగ్స్ ని ప్రజెంట్ చేసే ఈ సాంగ్ ని సాయి అభ్యాంకర్ హార్ట్ టచ్చింగ్ మెలోడీగా కంపోజ్ చేశారు. సంజిత్, సాయి అభ్యాంకర్ వోకల్స్ అద్భుతంగా వున్నాయి. సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి రాసిన సాహిత్యం మనసుని హత్తుకునేలా వుంది. వినగానే కనెక్ట్ అయ్యే ఈ సాంగ్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ చిత్రానికి నికేత్ బొమ్మి సినిమాటోగ్రాఫర్, లతా నాయుడు ప్రొడక్షన్ డిజైనర్. భరత్ విక్రమన్ ఎడిటర్. ఈ దీపావళికి డ్యూడ్ కలర్‌ఫుల్, మ్యూజిక్‌తో కూడిన రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌ను అందించడానికి సిద్ధంగా ఉంది. ఈ చిత్రం అక్టోబర్ 17న తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషలలో విడుదల కానుంది.



# 'ఓజీ' నుండి ఊహించని సర్‌ప్రైజ్

ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులందరికీ ఒక పెద్ద సర్ప్రైజ్ వచ్చేసింది. 'ఓజీ' సినిమాలో పవన్ కళ్యాణ్ స్వయంగా పాడిన 'వాషి యో వాషి' అనే ప్రత్యేక గీతాన్ని తాజాగా చిత్ర బృందం ఆవిష్కరించింది. ఈ సర్ప్రైజ్‌తో పవన్ కళ్యాణ్ అభిమానుల్లో ఉత్సాహం రెట్టింపు అయింది. ఇప్పటికే 'వాషి యో వాషి' అంటూ సామాజిక మాధ్యమాలు మారుమోగిపోతున్నాయి. విడుదలైన క్షణాల్లోనే శ్రోతల మన్ననలు పొందుతూ.. ఈ గీతం సంచలనాలు సృష్టిస్తోంది. అభిమానులు దీనిని 'మెగా విందు' అని అభివర్ణిస్తున్నారు. అలాగే, ఈ మరపురాని సర్ప్రైజ్ అందించిన 'ఓజీ' చిత్ర బృందాన్ని అభినందిస్తున్నారు. సంగీత మాంత్రికుడు తమన్ స్వరకర్తగా వ్యవహరిస్తున్న 'ఓజీ' చిత్రం నుండి ఇప్పటివరకు విడుదలైన గీతాలన్నీ విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా విడుదలైన 'వాషి యో వాషి' గీతం వాటిని మించేలా, మరింత శక్తివంతంగా ఉంది. 'ఓజీ'లో పవన్ కళ్యాణ్ వింటేజ్ స్టైలిష్ ఆరాకు సరిగ్గా సరిపోయేలా ఈ గీతముంది. థమన్ అద్భుతమైన స్వరకల్పన, పవన్ కళ్యాణ్ అద్భుతమైన గాత్రం కలిసి 'వాషి యో వాషి'ని మరుపురాని గీతంగా మలిచాయి. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ అభిమానులను ఇది విందు భోజ నంలా ఉంది. ఈ పాటకు అద్భుతమైన స్పందన లభిస్తోంది. దీనిని ప్రేక్షకులు, జీవితంలో ఒకసారి మాత్రమే వచ్చే గొప్ప విందుగా అభివర్ణిస్తున్నారు. ప్రతి బీట్ అభిమానుల హార్ట్ బీట్ ని పెంచేలా ఉంది. సాహిత్యం కూడా ఆకట్టుకుంటోంది. ఇప్పటికే 'ఓజీ' చిత్రంపై భారీ అంచనాలు నెలకొనగా, 'వాషి యో వాషి' గీతం ఆ అంచనాలను మరింత పెంచుతుంది. 'వాషి యో వాషి' రాకతో సినిమా పట్ల అభిమానుల ఆసక్తి, ఉత్సాహం రెట్టింపు అయ్యాయి. నిజమైన బాక్సాఫీస్ 'ఓజీ' పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌ను వెండితెరపై చూసేందుకు అభిమానులు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. గతంలో ఎన్నడూ లేనంత ఉత్సాహంగా వారు ఉన్నారు. 2025లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రంగా 'ఓజీ' పేరు ఇప్పటికే మారుమోగిపోతోంది. సినీ వర్గాలతో పాటు, ట్రేడ్ పండితుల్లో సైతం.. ఈ చిత్రం గురించి తెగ చర్చ జరుగుతోంది. దర్శకుడు సుజీత్ ఈ చిత్రాన్ని ఒక సినిమాటిక్ తుఫానుగా రూపొందిస్తున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పవన్ కళ్యాణ్ ఓజాస్ గంభీరగా గర్జించనున్న 'ఓజీ' చిత్రంలో ఇమ్రాన్ హష్మీ, ప్రియాంక అరుళ్ మోహన్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి వంటి అద్భుతమైన తారాగణం ఉంది. ఈ చిత్రం సెప్టెంబర్ 25, 2025న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. తనని 'ఓజీ' అని ఎందుకు పిలుస్తారో.. 'వాషి యో వాషి' గీతంతో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరోసారి నిరూపించారు. మరి కొద్ది రోజుల్లో బాక్సాఫీస్ దగ్గర 'ఓజీ' రూపంలో పవర్ స్టార్ తుఫాను చూడబోతున్నాం.








# ఏఎన్ఆర్ బయోపిక్

తెలుగు సినిమా చరిత్రలో చిర స్థాయిలో నిలిచిపోయే పేరు అక్కినేని నాగేశ్వరరావు. తెలుగు చలన చిత్ర పరిశ్రమ అప్పటి మద్రాస్ ఇప్పటి చెన్నై నుంచి హైదరాబాద్ వచ్చేందుకు ఏఎన్నార్ చేసిన కృషి అందరికీ తెలిసిందే. ఆయన చేసిన పౌరాణిక, సాంఘిక, సోషియో ఫాంటసీ, మైథాలజీ ఇలా అన్నిటిలో ఆయన అదరగొట్టారు. తెలుగులో డాన్స్ కి క్రేజ్ తెచ్చిన స్టార్ ఆయన. ఐతే ఆయన నట వారసత్వాన్ని నాగార్జున తీసుకున్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా నాగార్జున కూడా అటు అన్నపూర్ణ స్టూడియోస్ ని చూసుకుంటూ హీరోగా సక్సెస్ ఫుల్ కెరీర్ ని కొనసాగిస్తున్నారు. ఏఎన్నార్ 101వ పుట్టినరోజు.. నేడు ఏఎన్నార్ 101వ పుట్టినరోజు.. 100వ జన్మదినం రోజు ఏఎన్నార్ విగ్రహాన్ని అన్నపూర్ణ స్టూడియోలో ఆవిష్కరించారు అక్కినేని ఫ్యామిలీ. ఇక నేడు అక్కినేని జయంతి నాడు మరోసారి ఆయన బయోపిక్ పై చర్చ జరుగుతుంది. ఐతే రీసెంట్ గా నాగార్జున కూడా ఏఎన్నార్ బయోపిక్ మీద డిస్కస్ చేశారు. అంతకుముందు నాగార్జున నాన్న గారి బయోపిక్ మీద అంత ఆసక్తి చూపించలేదు. ఆయన కెరీర్ మొదలు పెట్టినప్పటి నుంచి వెనక్కి తిరిగి చూసుకున్నది లేదు. నటుడిగానే కాదు పర్సనల్ లైఫ్ లో కూడా ఆయన పరిపూర్ణత ఆస్వాదించారు. చివరి వరకు నటిస్తూనే ఉన్నారు. ఐతే ఏఎన్నార్ బయోపిక్ పై నాగార్జున మాట మారినట్టు తెలుస్తుంది. ఇదివరకు నాన్న బయోపిక్ కి ఛాన్స్ లేదన్న నాగార్జున ఇప్పుడు ఆయన కథ ఎలా చెప్పాలన్నట్టు మాట్లాడుతున్నారు. బయోపిక్ లో ఎవరు నటిస్తారు.. సో త్వరలోనే ఏఎన్నార్ బయోపిక్ ఎనౌన్స్ మెంట్ ఉండే ఛాన్స్ ఉంటుంది. ఐతే ఈ బయోపిక్ లో ఎవరు నటిస్తారు అన్నది ఒక పెద్ద ప్రశ్న. ఏఎన్నార్ ఫ్యామిలీలోనే ఎవరు చేస్తారన్నది చూడాలి. తండ్రి మీద ప్రేమతో నాగార్జున ఏఎన్నార్ బయోపిక్ లో నటిస్తారన్నది ఫస్ట్ ఆప్షన్. నాగార్జున ఇలా తన సోషల్ మూవీస్ తో పాటు డివోషనల్ మూవీస్ కూడా చేశాడు. అన్నమయ్య, రామదాసు, శిరిడి సాయిగా అలరించారు. ఏఎన్నార్ గా ఆయన మేకోవర్ అదిరిపోతుంది. ఒకవేళ నాగార్జున చేయకపోతే ఆ ఛాన్స్ సుమంత్ కి దక్కే ఛాన్స్ ఉంటుంది. ఎందుకంటే సుమంత్ కొన్ని యాంగిల్స్ లో ఏఎన్నార్ ని తలపిస్తాడు. రీసెంట్ గా సుమంత్ సినిమా అనగనగా ఓటీటీ రిలీజై సూపర్ హిట్ అయ్యింది. అందులో కొన్ని షేడ్స్ లో సుమంత్ ని చూస్తే ఏఎన్నార్ గుర్తుకొస్తారు. సో ఏఎన్నార్ బయోపిక్ కన్ ఫర్మ్ అవ్వడమే కాదు అందులో ఎవరు చేస్తారన్నది కూడా సస్పెన్స్ అని చెప్పొచ్చు.

# గ్లామర్‌తో కట్టిపడేస్తున్న దిశా

దిశా పటానీ.. నటనతోనే కాదు గ్లామర్ తో కూడా కట్టిపడేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. పూరీ జగన్నాథ్ హీరోగా మెగా ప్రిన్స్ హీరో వరుణ్ తేజ్ హీరోగా వచ్చిన లోఫర్ సినిమాతో తెలుగు ప్రేక్షకులను తొలిసారి పలకరించింది. మొదటి సినిమాతోనే తన అమాయకత్వంతో అందరి దృష్టిని ఆకట్టుకుంది ఈ చిన్నది. ఇందులో తన నటనతో అబ్బురపరిచిన ఈమె.. ఆ తర్వాత హిందీలో పలు ప్రాజెక్టులలో అవకాశాలు అందుకొని అక్కడ సత్తా చాటుతూ దూసుకుపోతోంది. ఇదిలా ఉండగా ఈ మధ్యకాలంలో 'స్త్రీ 2' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి ఊహించని కలెక్షన్స్ ను సొంతం చేసుకుంది. అంతేకాదు ఈ సినిమా కలెక్షన్స్ తో అటు బాలీవుడ్ పరిశ్రమ కూడా ఊపిరి పీల్చుకుంది అనడంలో సందేహం లేదు. లేడీ ఓరియెంటెడ్ మూవీగా వచ్చి సంచలనం సృష్టించి.. తన ఖాతాలో ఒక బ్లాక్ బాస్టర్ విజయాన్ని వేసుకున్న దిశాపటానీ ఇప్పుడు 'స్త్రీ 3' అనే మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. అలా ఒకవైపు తన సినిమా షూటింగ్లో బిజీగా ఉంటూనే.. మరొకవైపు ఇలా అభిమానులను ఆకట్టుకుంటూ మరింత వైరల్ గా మారింది అని చెప్పవచ్చు. తాజాగా అభిమానులను ఆకట్టుకోవడానికి వైట్ కలర్ ఫ్రాక్ ధరించి అందాలతో ఉక్కిరిబిక్కిరి చేసింది. ముఖ్యంగా ఎద అందాలను చూపిస్తూ.. కొంటె చూపులతో కుర్రకారును మాయ చేస్తోంది. అంతేకాదు ఈ ఫోటోలకు ఆమె ఇచ్చిన ఫోజులు కూడా అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి అనడంలో సందేహం లేదు. అంతలా తన గ్లామర్ తో కట్టిపడేస్తోంది దిశా పటానీ. కొంతమంది నెట్ ఫాలోవర్స్ లవ్ ఎమోజీలను షేర్ చేస్తే.. మరి కొంత మంది ఫైర్ ఎమోజీలను షేర్ చేస్తున్నారు. ఇంకొంతమంది రేడియంట్ గ్లాస్ స్కిన్ అంటూ ఆమె మేని ఛాయను పొగుడుతూ కామెంట్లు పెడుతున్నారు. ఇలా ఎవరికి వారు దిశా పటాని గ్లామర్ పై కామెంట్లు చేయడం ఇప్పుడు వైరల్ గా మారింది. 1992 జూన్ 13న ఉత్తరప్రదేశ్లోని బరేలిలో జన్మించింది. ఈమె తండ్రి జగదీష్ సింగ్.. ఈయన ఒక పోలీసు అధికారి. ఈమె తల్లి హెల్త్ ఇన్స్పెక్టర్.. అక్క కుష్బూ పటానీ. భారత సైన్యంలో మేజర్ గా పని చేస్తున్నారు. అలాగే ఫిట్నెస్ కోచింగ్, ఎంటర్ప్రెన్యూర్ కూడా. అంతేకాదు ఈమెకు సూర్యాన్ష్ పటానీ అనే తమ్ముడు కూడా ఉన్నారు. లక్నోలోని అమిటి విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం పూర్తి చేసింది. అంతేకాదు పాండ్స్ ఫెమినా మిస్ ఇండియా ఇండోర్ 2013లో మొదటి రన్నరప్ గా కూడా నిలిచింది. ఈమె ప్రత్యేకతల విషయానికి వస్తే.. గూగుల్ లో 2016లో అత్యధికంగా సెర్చ్ చేసిన ప్రముఖుల జాబితాలో ఈమె ఐదవ స్థానాన్ని దక్కించుకున్నారు. 2019లో ఫోర్బ్స్ ఇండియా సెలబ్రిటీ 100 జాబితాలో చోటు సంపాదించుకున్న ఈమె ఏడాదికి 58 మిలియన్ డాలర్లు సంపాదిస్తున్న నటిగా 43వ స్థానంలో నిలిచింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·